ANDHRA BHOOMI
SECUNDERABAD
ANDHRA PRADESH
Phones: Editorial — 24003
Office — 22244

13-6-65

దినం * *

LARGEST CIRCULATED TELUGU DAILY PUBLISHED FROM THE CAPITAL

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111177

ఆంధ్రభూమి చందారేటు

	పేటింట్ ద్వారా రు.	పోస్టు ద్వారా రు.	విడిగా రు.
సంవత్సరానికి	30-60	30-00	38-00
అర్ధ సంవత్సరానికి	15-30	16-00	20-00
మూడు నెలలకు	7-65	8-50	10-50
ఒక నెలకు	2-55	—	—

వివాహాది అవసరాలకు
జెనారస్, ధర్మవరం
చీరలు
మా వద్ద దొరుకును
స్వదేశీ క్లాత్ స్టోర్స్
గాలిగూడా, హైదరాబాద్ (ఫోన్: 42964)

సంపుటి 5 : సంచిక 250 ★ సికిందరాబాద్ 13-6-1965 ఆదివారం ★ 8 పేజీలు : 10 పైసలు

వియత్నామ్ సమస్య శాంతియుత పరిష్కారానికి భారత-కెనడా కృషి: ఉభయ ప్రధానుల అంగీకారం

ఇండియా ఆర్థిక, రక్షణావసరాలపై కూడా శాస్త్రి పియర్సన్ చర్చలు

అటావా, జూన్ 12 (పి టి ఐ)

వియత్నామ్‌లో పోరాటానికి స్వస్తి చెప్పించి, చర్చలు జరిపించడానికి అనుకూల వాతావరణం కల్పించే లక్ష్యంతో ఇండియా, కెనడాలు అనధికారికంగా దౌత్య స్థాయిలో కృషి సాగించడానికి ఇరు దేశాల మధ్య స్థూలంగా అంగీకారం కుదిరినట్టు తెలుస్తున్నది.

భారత ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి, కెనడా ప్రధాని శ్రీ లెస్టర్ పియర్సన్ మధ్య నిన్న జరిగిన చర్చలలో పై విధంగా అంగీకారం కుదిరింది.

శ్రీ శాస్త్రి నిన్న రెండు పర్యాయాలు శ్రీ పియర్సన్‌తో సమావేశమైనారు. భారత ప్రధాని గౌరవార్థం శ్రీ పియర్సన్ గత రాత్రి ఏర్పాటు చేసిన విందు సమావేశంలో కూడా ప్రధానులు ఇరువురు చర్చలు జరిపారు.

శ్రీ శాస్త్రితో తన చర్చలఫలితంగా వియత్నామ్ సమస్యతో సంబంధం కలిగిన వివిధ పక్షాల వారాలను తాము ఇరువురూ అవగాహన చేసుకోవడం జరిగిందని విందు సమావేశానికి పూర్వం శ్రీ పియర్సన్ ఒకఇంటర్వ్యూలో అన్నారు.

సమస్యకు శాంతియుత పరిష్కార మార్గం కనుగొనే నిమిత్తం అన్ని పక్షాలను ఒక వద్దన చేర్చడానికి ఇండియా, కెనడా కర్తవ్యమని కూడా తాము ఇరువురూ అంగీకరించినట్టు శ్రీ పియర్సన్ చెప్పారు.

ప్రధానులు ఇరువురు నిన్న రెండు పర్యాయాలు సమావేశమైనారు రెండు సమావేశాలు మొత్తం 200నిముషాలసేపు జరిగాయి చివరి అర్ధగంటలో పలువురు రాలు లేకుండా ప్రధానులు ఇరువురు ఏకాంతంగా చర్చలు జరిపారు.

శ్రీ శాస్త్రి - పియర్సన్ చర్చలలో వియత్నామ్ సమస్య మాత్రమే కాక, అణ్వస్త్రాల వ్యాప్తిని అరికట్టడం నిరాయుధీకరణ, ఐక్యరాజ్య సమితి ఎదుర్కొంటున్న సమస్యలు, పాకిస్తాన్‌లతో ఇండియా వివాదాలు ఇండియాలో ఆర్థికాభివృద్ధి కార్యక్రమాలు, రక్షణ పాటవం, పెంపుదల కామన్వెల్త్ ప్రధానుల సమావేశం మొదలైన విషయాలుకూడా ప్రస్తావనకు వచ్చాయి.

ఉభయదేశాల ప్రధానులు నిన్న మధ్యాహ్నంకూడా తమచర్చలను కొనసాగించారు.అణ్వస్త్రరహిత రాజ్యాలపై అణ్వస్త్రాలులేకుండా ఉన్న రాజ్యాలు దాడి చేసినప్పుడు రక్షణకై చేయవలసిన కటుదిట్టాలనుగురించికూడా వారు చర్చించినట్టు తెలుస్తున్నది.

కెనడా ఇకమీద శాంతియుత ప్రయోజనాలకోసం ఉపయోగించే దేశాలకు మాత్రమే యురేనియం అమ్మగలదని తమ ప్రభుత్వ నిర్ణయాన్ని గురించి ప్రధాని పియర్సన్ శ్రీ శాస్త్రికి తెలియజేశారు. యురేనియంను భారీ పరిమాణంలో సరఫరాచేసే దేశాలలో కెనడా ఒకటి. బ్రిటన్, అమెరికాలకు కూడా కెనడా సరిక్రొత్త నిర్ణయం వర్తిస్తుంది.

ప్రధాని శాస్త్రి తాను ఇటీవల పోలియట్ యూనియన్ నాయకులతో జరిపిన చర్చలగురించి కెనడా ప్రధానికి వివరించినట్టు తెలుస్తున్నది.

వియత్నామ్‌పై శాంతియుతచర్చలు ఎట్లా ప్రారంభించాలన్న విషయంపై ఉభయులు ప్రధానంగా చర్చించినట్టు తెలుస్తున్నది.

సుమారు మూడేళ్ళనుండి ఐక్యరాజ్యసమితికొన్ని దేశాలు విరాళాలు చెల్లించకుండా బకాయిలు పెట్టిందువల్ల సమితి ఎదుర్కొంటున్న ఆర్థికసంక్షోభం గురించి వారు చర్చించారు. సమితికి బకాయాలు పెట్టిన దేశాలలో కొమింటాంగ్, సోవియట్ యూనియన్, బ్రిటన్, ఫ్రాన్సు ఉన్నాయి

కామన్వెల్త్ మందిరానికి ప్రారంభోత్సవం

భారత ప్రధాని నిన్న ఇక్కడ కామన్వెల్తు మందిరమనేపేర పార్లమెంటులో నిర్మించిన గదికి ప్రారంభోత్సవంచేపారు.

స్పీకరు ఈ సందర్భంలో ప్రసంగిస్తూ సుప్రసిద్ధ పార్లమెంటేరియన్ చేత కామన్వెల్తు మందిరం ప్రారంభోత్సవం చేయించాలని సంకల్పించామని, శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి ప్రతిభావంతులైన పార్లమెంటేరియను కాబట్టి ఆయనచేత ప్రారంభోత్సవం జరుగడం ఎంతైనా సముచితంగా ఉందనిఅన్నారు.

సెనేట్ మెజారిటీపార్టీ నాయకుడు కొనాలీ శ్రీ శాస్త్రికి కృతజ్ఞతలు తెలిపారు.

అబ్దుల్లాతో మాట్లాడిన మరోవ్యక్తి అరెస్టు

ఉదకమండలం, జూన్ 12 (యు. ఎన్. ఐ.)

షేక్ అబ్దుల్లా, మిర్జా అఫ్జల్ బేగ్‌లతో సంభాషణలు జరిపినందుకు నిన్న మలిక్ అబ్దుల్ అజీజ్ 30 సంవత్సరాల కాశ్మీర్ యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు.

పోలీసులు ప్రశ్నలడుగగా అజీజ్ తాను ప్రస్తుతం ఉదకమండలంలో నివాసం చేస్తున్న ఒక యూరోపియన్ స్త్రీ పరిచారకుడనని చెప్పాడు

ఆ యూరోపియన్ స్త్రీ లోగడ కాశ్మీర్ పోస్టుమాస్టర్ జనరల్‌గా పనిచేసిన వ్యక్తి భార్య అని తెలుస్తున్నది

అజీజ్‌ను 15 రోజులపాటు పోలీసు నిర్బంధానికి సంపూర్ణ ఉదకమండలం సబ్ మేజిస్ట్రేట్ ఉత్తర్వు చేశారు.



నాగార్జునసాగర్ వద్ద కృష్ణానది జలాలను సొరంగంలోకి మళ్ళింపు రాష్ట్రపతి, వర్క్స్ శాఖమంత్రి శ్రీ వి సి. నుబ్బారెడ్డి ఈనెల 11వ తేదీ ప్రారంభోత్సవం జరిపారు. పైచిత్రం: డామ్ దృశ్యం; దిగువ చిత్రం. సొరంగం గుండా నీరు ప్రవహిస్తున్న దృశ్యం.

ఇండియాయుద్ధోన్మాద వైఖరి అవలంబిస్తున్నదని అయూబ్ ఆరోపణ

రావల్పిండి, జూన్ 12 (రాయిటర్)

భారత ప్రజలు తమ దేశనాయకులు ప్రమాదకరమైన విధానాలు అవలంబించకుండా చూస్తారన్న ఆశాభావాన్ని అయూబ్ ఖాన్ నేడు ప్రకటించారు.

పాకిస్తాన్ కొత్త జాతీయ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాన్ని ప్రారంభిస్తున్న అయూబ్ తమ ప్రభుత్వం తలపెట్టిన భారీ అభివృద్ధి ప్రణాళిక తమ దేశపు అస్తిత్వంపై ఆధారపడి ఉన్నదని అన్నారు.

జాతిప్రతకడం ముందు, మిగతా విషయాలన్నీ తర్వాతఅనిఆయన అన్నారు.

పాకిస్తాన్ చీటికిమాటికీ కయ్యానికి కాలుదువ్వే దేశమని చిత్రించడానికి భారతదేశం యత్నించినదని, అయితే పాకిస్తాన్ ఎల్లప్పుడూ శాంతివిధానాన్నే అవలంబిస్తూ వచ్చినదనన్న విషయం యావత్ప్రపంచానికి తెలుసునని అయూబ్ అన్నారు.

ఇండియా, పాకిస్తాన్‌లమధ్య యుద్ధం ప్రారంభమైతే దాగల ప్రాణాంతకమైన పరిణామాలను భారత నాయకులు ఏ మాత్రం గ్రహించినట్టు లేదని ఆయన అన్నారు.

"మనమంచే ఇష్టపడే భారతప్రజలు శతాబ్దాలుగా తమను వేధిస్తున్న దారిద్ర్యం, బాధలు, కష్టాలను వదులుకోడానికి శాంతి అవసరమని గుర్తించి తమ దేశపు పాలకులు యుద్ధ విధానాన్ని చేపట్టకుండా నిరోధించగలరని నేను హృదయ పూర్వకంగా ఆశాంక్షిస్తున్నాను.

"మన భద్రతతో చెలగాటమాడటాన్ని మనం సహించలేము. మన మనుగడ మనకు అత్యంత ప్రధానం"అనిఆయూబ్ అన్నారు.

పాకిస్తాన్ చైనా, రష్యాలతో మామూలు సంబంధాలు ఏర్పరచుకున్నదని అఫ్ఘానిస్తాన్, బర్మా, సిలోన్, నేపాల్ దేశాలతో స్నేహబంధాలు ఏర్పరచుకున్నదని ఆయన అన్నారు.

టర్కీ, ఇరాన్‌లతో పాకిస్తాన్ సంబంధాలు గాఢతరమైనవి ఇండోనీషియాతో కూడా అంతే.

"అరబ్ రిపబ్లిక్‌తో కూడా సహకారాన్ని పెంచుకోడానికి పాకిస్తాన్ యత్నిస్తున్నది

"విచారకరమైన విషయమేమిటంటే ఇండియానుండే మనపై ప్రమాదపు ఛాయలు పడుతున్నా"యని ఆయన అన్నారు.

పదేపదే మనం హేతుబద్ధంగా వ్యవహరించాలని కోరినప్పటికీ శాంతియుతంగా వివాదాలన్నీ పరిష్కరించుకోడానికి సంసిద్ధంగా ఉన్నామని చెప్పినప్పటికి ఇండియా సుముఖంగా లేదని ఆయన అన్నారు.

మున్సిపల్ ఎన్నికలలో మృతురాలి పోటీ

సూరత్, జూన్ 12 పిటిఐ

సూరత్ మునిసిపల్ ఎన్నికలలో నాగరిక సమితికి చెందినఒక మహిళా అభ్యర్థి మరణించిన ఒక కాంగ్రెస్ అభ్యర్థికి వ్యతిరేకంగా పోటీ చేస్తున్నారు. ఎన్నికలు రేపటి నుండి జరుగుతున్నాయి. జూన్ 6నకాంగ్రెసుపార్టీ అభ్యర్థి మరణించారు. ఇలాంటిపరిస్థితిలో ఏం చెయాలో చట్టరీత్యా స్పష్టీకరణ లేకపోవడంవల్ల ఎన్నికల అధికారులుతికమకపడుతున్నారు.

ఉప ఎన్నిక జరుపాలా లేక నాగరిక సమితి అభ్యర్థి ఎన్నికైనట్టు ప్రకటించాలా అదీచెప్పజాలని స్థితిలో పడ్డారు.

అమెరికా వ్యోమగాములకు ప్రొమోషన్లు

హూస్టన్, టెక్సాస్, జూన్ 12 (రాయిటర్)

అమెరికా ప్రెసిడెంట్ నేడు జెమిని వ్యోమగాములు జేమ్స్ మెక్‌డివిట్, ఎడ్వర్డ్ వైట్‌లను విమానదళంలో మేజర్ హోదా నుండి లెఫ్టినెంట్ కర్నల్ హోదాకు ప్రొమోషన్ ఇచ్చారు.

వ్యోమగాములను అభినందించడానికి ఏర్పాటు చేయబడిన ఒక సభలో ప్రసంగిస్తూ ప్రపంచశాంతి సాధించడానికి జరుగుతున్నపోటీలో ప్రథమస్థానం కోసం అమెరికా కృషి చేస్తున్నదని ఆయన అన్నారు.

దక్షిణ వియత్నామ్‌లో ప్రభుత్వాధికారాలు సైన్యం స్వాధీనం

సాంగ్‌బీ రేడియో కేంద్రం గెరిల్లాల వైవసం

సైగాన్, జూన్ 12 (రాయిటర్)

దక్షిణ వియత్నామ్‌లో సివిలియన్ ప్రభుత్వం నుండి అధికారాలను సైనికాధిపతులు నేడు స్వీకరించి దేశ పరిపాలన నిర్వహణ గురించి నడ్రతింపులు జరుపుతున్నారు.

ప్రస్తుతం తీవ్రస్థాయి నందుకుంటున్న వియత్‌కాంగ్ గెరిల్లా దాడులను త్రిప్పికొట్టడానికి గట్టి కృషి అవసరమన్న ప్రభుత్వం, సైనికాధిపతుల అభిప్రాయం దృష్ట్యా ఈ చర్య గైకొనడం జరిగింది.

ఇది ఇలా ఉండగా, సైగాన్‌కు ఈశాన్యంగా70మైళ్ళదూరంలోఉన్నసాంగ్‌బీ సమీపంలోని ప్రభుత్వ చౌకీని, రేడియో కేంద్రాన్ని గెరిల్లాదళాలు నేడు స్వాధీనపరచుకున్నాయి. గెరిల్లాలు ఈరేడియో కేంద్రం నుండి ప్రసారాలు ప్రారంభించారు.

సాంగ్‌బీను ఆక్రమించుకోడానికి గెరిల్లా దళాలు గతనెల 11వ తేదీ తీవ్రంగా జరిపిన దాడులను విమానాలు త్రిప్పికొట్టాయి

గతరాత్రి జరిగిన దాడులలో ఇరు పక్షాలకు తీవ్రనష్టాలు సంభవించాయి.

సైన్యాధిపతుల తాము గైకొనవలసిన చర్యలగురించి ఒకవైపు చర్చలు సాగిస్తుండగా! ప్రధాని డాక్టర్ ఫాన్ హువుయెకాన్, రాజ్యాధినేత ఫాన్ ఖాన్‌సువై నిరాధిపతుల సూచనమేరకు తమ తమ పదవులను నిర్వహిస్తున్నారు.

ప్రధాని, రాజ్యాధినేత జాతీయ కాపల సభలోని 20మంది సభ్యులు నేటి ఉదయంజారీచేసినసంయుక్త ప్రకటనలో, దేశ పరిపాలనా వ్యవహారాలపై పూర్తి అజమాయిషీని స్వీకరించవలసిందిగా సైనికాధిపతులను కోరినట్టు తెలియ చేసారు.

అంతకుముందు సైనికాధిపతులు సమావేశమై డాక్టర్ ఫాన్ హువుయెకాన్ మంత్రివర్గం అధికారంలో కొనసాగరాదని మెజారిటీ వోటుతో నిర్ణయించినట్టు తెలుస్తున్నది.

డాక్టర్ ఫాన్ హువుయెకాన్ ప్రభుత్వం బర్తరఫ్‌పట్ల ఇక్కడ అమెరికా రాయబారి కార్యాలయాధికారులు విచారం ప్రకటిస్తూ డాక్టర్ ఖాన్ అధికారంలో ఉన్న నాలుగు మాసాలలో తన బాధ్యతలను ప్రశంసనీయంగా నిర్వహించారని అన్నారు.

అమెరికా విమానం కూల్చివేత

హాంగ్ కాంగ్, జూన్ 12

వియత్‌కాంగ్ గెరిల్లాలు నేడు ఇక్కడకు సమీపంలో అమెరికా వైమానిక దళానికి చెందిన ఎఫ్-100 సూపర్ సేబర్ జెట్ విమానాన్ని కూల్చివేసారు.

ఇది ఇలాఉండగా, అమెరికన్ విమానాలు ఉత్తర వియత్నామ్ భూభాగంలో సైనిక స్థావరాలపై దాడులు జరిపి, స్థావరాలను పూర్తిగా ధ్వంసం చేసాయని అమెరికన్ సైనికవర్గాలవారు సైగాన్‌లో ప్రకటించారు

హనాయ్‌కి నైరుతిదిశలో 210 కిలోమీటర్ల దూరంలో లావోస్ సరిహద్దులకు సమీపంగా ఉన్న స్థావరాలపై జరిగిన దాడులలో 20 విమానాలు పాల్గొన్నాయి.

వియత్నామ్ సైనికులు తమ పక్షంచేరినట్టు హనాయ్ ప్రకటన

వియత్‌కాంగ్ దళాల విజయ పరంపరల దృష్ట్యా, దక్షిణ వియత్నామ్ సైనికులు వేల సంఖ్యలో వచ్చి తమ పక్షంలో చేరినట్టు హనాయ్ రేడియో నేడు ప్రకటించింది

వియత్నామ్ ఒక్క మధ్య ప్రాంతంలోనే ఈ సంవత్సరం మొదటి మూడు మాసాలలో 3,622 మంది దక్షిణ వియత్నామ్ సైనికులు వియత్‌కాంగ్ పక్షంలో చేరినట్టు రేడియో పేర్కొనింది. మరి 8 వేల మంది సైనికులు సైన్యంనుండి స్వగృహాలకు పారిపోయారని. మూడు వేల మంది సైనికులు తిరగబడి పోరాటం సాగించడానికి

తెనడా పత్రికలో కచ్‌పై ఇండియా అడ్వరయిస్‌మెంట్

పాకిస్తాన్ హైకమిషనర్ అభ్యంతరం

ఒటావా, జూన్ 12 (రాయిటర్)

కచ్ రాన్ ప్రాంతంలో పాకిస్తాన్ వచ్చి దురాక్రమణ జరిపినదని ఆరోపించిన భారత హైకమిషన్ ఇచ్చిన అడ్వర్టయిజ్‌మెంటును ఒటావా సిటిజన్ ప్రచురించిన విషయాన్ని కెనడా విదేశాంగ మంత్రి పాల్ మార్టిన్ దృష్టికి తాను తెచ్చినట్టు పాకిస్తాన్ హైకమిషనర్ సులాన్ మహమ్మద్‌ఖాన్ నిన్న ఇక్కడ తెలిపారు.

"దీనికి నేను పూర్తిగా అభ్యంతరం తెలపుతున్నాను. ఈ విషయాన్ని మా ప్రభుత్వానికి తప్పక తెలుపుతాను అని అన్నారు అన్నారు.

ప్రధాని శ్రీ శాస్త్రి కెనడా పర్యటన ప్రారంభమైన రెండవ రోజున ఒటావా సిటిజన్‌లో ఒక పేజీకి పేజీ ఈ అడ్వర్టయిజ్‌మెంట్ వచ్చిన చారు.

కెనడాలో శ్రీ శాస్త్రి పర్యటన సుహృద్భావ పూర్వకమైనదని చెప్పుకున్నారని ఆటువంటప్పుడు ఈ సమయంలోనే భారత హైకమిషన్ ఆ పని ఎందుకు చేయాలని కెనడా వార్తా సంస్థ ప్రతినిధితో ప్రసంగిస్తూ ఆయన అన్నారు.

దేశవాయకుడు పర్యటన జరుగుతున్న సందర్భంలో మరోదేశ ప్రధాని విజయ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి "అని ప్రొపాగండా జరిగిందని తలే"దని ఆయన అన్నారు.

అధ్యక్షవంతు "మాకు ఒకరోజు సమర్థనపై ఇన్వెస్టిగేషన్ పనిపిల్లి మాస్కో, జూన్ 12 (ఎ)

దక్షిణ వియత్నామ్‌లోని రాజకీయ పరిస్థితి ఆస్ట్రేలియా ప్రధాని ఆర్థర్ హాల్ట్ సమర్థించినందుకు ఆస్ట్రేలియా అనుసరించిన పత్రిక "ఇన్వెస్టిగేషన్" ఆరోపించింది.

"అంతర్జాతీయ చిటికెలో తెలిసిపోయింది. ఆస్ట్రేలియా, మనకి కంగారూట్యాక్ట్ పరాలాభాగ్ గైనర్ ఉత్పన్నమయ్యే ప్రజాభిప్రాయాలకు బాధ్యతనిచి వహించవలసి వస్తుందని" ఇన్వెస్టిగేషన్ పత్రిక ఒక వ్యాసంలో పేర్కొన్నది.

"డొమినికాలో సమితిప్రతినిధి అధికారాలు పెంచితే వనరులు సమకూర్చడం సాధ్యమే"

ఐక్యరాజ్యసమితి, జూన్ 12 ఎ. యస్. పి

డొమినిక్ రిపబ్లిక్‌లో సమితి ప్రతినిధి అధికారాలు పెంచినపక్షంలో ఆయనకు ఆర్థిక, సైనిక వనరులు సమకూర్చడము జరుగుతుందని సమితి సెక్రెటరీ జనరల్ ఉథాంట్ నిన్న భద్రతామండలి సమావేశంలో ప్రకటించారు.

డొమినికన్ రిపబ్లిక్‌లో సమితి సిబ్బందిని పెంచాలన్న సమస్యపై భద్రతామండలిలో జరిగిన చర్చలో పాల్గొంటూ ఉథాంట్ పైవిధంగా అన్నారు.

సమితి ఇచ్చిన ప్రస్తుత ఆదేశం ప్రకారం కాల్పుల విరమణ ఒప్పందం అతిక్రమణ సంఘటనలు తప్ప ఇతర సంఘటనలను విచారించడానికి సమితి ప్రతినిధి అంటోని మోయోర్కోకు అధికారాలు లేవని ఆయన చెప్పారు.

ఎస్ కూర్చిమా ప్రెసిడెంటుగా ప్రమాణ స్వీకారం

అక్రా, జూన్ 12 (రాయిటర్)

డాక్టర్ క్వామె ఎన్‌క్రూమాను నిన్నటి రోజున ఘనా రిపబ్లిక్ ప్రెసిడెంటుగా ప్రమాణ స్వీకారం చేశారు.

నూతనంగా విస్తృత పరచబడిన 198 మంది సభ్యులుగల పార్లమెంటు డాక్టర్ ఎన్ క్రూమాను తిరిగి ఐదు సంవత్సరాలవరకు అధ్యక్షుడుగా ఎన్నుకొన్నది.

త్రివేణీ ఆధ్వర్యంలో
టి. ఆర్. మహాలింగంచే
గొప్ప ఫ్లూట్ కచేరీ
1965 జూన్ 14న సాయంత్రం సరిగా 7 గంటలకు
రవీంద్ర భారతిలో
రేట్లు: రు. 25, 10, 5, 3, 2
టిక్కెట్లు రవీంద్రభారతివద్ద 13 నుంచి పగలు 11 మొదలు 6-30 మధ్య లభించును.
ఇంకా ఇతరచోట్లు: పద్మమైదాన్ క్లబ్, క్వాలిటీ గ్రూపు హోటల్స్, హోటల్ అప్సర, ఓరియంట్ హోటల్, బృందావన్ హోటల్, న్యూమైసూర్ కేఫ్, నొవాత్ ఇండియన్ కల్చరల్ అసోసియేషన్, 8580 హైదరాబాద్ బస్తీ సికిందరాబాద్, గణేశ్ విలాస్
(A.A.)

శీఘ్రగతిలో అభివృద్ధి సాధనకు దిగుమతుల తగ్గింపుముఖ్యావసరం

పారిశ్రామికవేత్తలకు అశోకమెహతా విజ్ఞప్తి

బొంబాయి జూన్ 12 (యు ఎస్ ఐ)

శీఘ్రగతిలో దేశ ఆర్థికాభివృద్ధికి దిగుమతులను సాధ్యమైంత వరకు తగ్గడం విన్నాపశ్యన్నాయమార్గం లేక ప్రణాళికాసంఘం ఉపాధ్యక్షుడు శ్రీ అశోక్ మెహతా నేడిక్కడ చెప్పారు.

పారిశ్రామికవేత్తలుకూడా తమ అభిష్ట కార్యక్రమాలలో దిగుమతులను అత్యంత వ్యయభరితమైన అంశంగా పరిణించకతప్పదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

శ్రీ మెహతా, విదేశవస్తువుల దిగుమతులకు జాతీయసంఘ సమావేశాన్ని ప్రారంభించిన సందర్భంలో పైవిధంగా అన్నారు. విదేశ మారకాన్ని ఆదా చేయడానికి సంబంధించి ప్రభుత్వం చేసిన ప్రదర్శనకు ఆయన పారంభోత్సవం జరిపారు.

ఈ సమావేశానికి మహారాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వి పి నాయక్ కూడా హాజరైనారు.

విదేశ మారకాన్ని ఆదా చేయడానికి ఇప్పుడు కొంతయత్నం జరుగుతున్నదని శ్రీ మెహతా హర్షం వెలిబుచ్చారు. కాని కొందరు పారిశ్రామికవేత్తలు దిగుమతులద్వారా దేశం చిక్కులు పాలవుతోందన్న ధోరణిలో ఉన్నారని ఆయన విచారం ప్రకటించారు.

మరో ఐదు సంవత్సరాలకు విదేశ మారకం పరిస్థితి క్లిష్టంగానే ఉండగలదని తెలుపుతూ, దేశం ఎదుర్కొంటున్న సమస్యలను పారిశ్రామికవేత్తలు అవగాహన చేసుకోవాలని అన్నారు.

ఎగుమతుల అభివృద్ధి అత్యంత ముఖ్యమనీ, ఈ విషయంలో యావన్మంది ప్రత్యేకశ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు.

శ్రీ నాయక్ ప్రసంగిస్తూ, ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం కల్పించడంలో ప్రస్తుత ఆర్థికవ్యవస్థ ప్రయోజనకరంగా లేదనీ తను ఉత్పత్తిచేసిన సరుకుకు ఎంతధర ఉండాలో నిర్ణయించడానికి అధికారంలేనివ్యక్తి ప్రపంచంలో ఒక్క వ్యవసాయదారు మాత్రమేనని అన్నారు.

ఉపరాష్ట్రపతి ఢిల్లీచేరిక

న్యూఢిల్లీ జూన్ 12 పిటిఐ

మధ్య ప్రాచ్య దేశాలలోనూ, గ్రీసులోనూ మొత్తం పదిరోజులపాటు పర్యటన జరిపి ఉపరాష్ట్రపతి డాక్టర్ జాకీర్ హుసేన్ నేటి మధ్యాహ్నం ఇక్కడ తిరిగి వచ్చారు.

హోంమంత్రి శ్రీ నందా, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ శ్రీమతి వైలెట్ అల్వా, పార్లమెంటు సభ్యులు, ఉన్నతాధికారులు ఆయనకు విమానాశ్రయం వద్ద స్వాగతం చెప్పారు.

పథేస్ నుండి గతరాత్రి ఆయన జామ్‌నగర్ వచ్చారు. అక్కడనుండి నేటి మధ్యాహ్నం ఇక్కడకువచ్చారు.

పంచాంగం

ఆదివారం-జూన్ 13

శ్రీ క్రోధి నామ సంవత్సర శ్వేత ఋతువు జ్యేష్ఠ శుక్ల చతుర్దశి ఉదయం గం॥ 5-48 నిలవరకు తదుపరి పౌర్ణిమ అనూరాధ ఉదయం గం॥ 6-12 నిలవరకు తదుపరి జ్యేష్ఠ వర్జ్యం ఉదయం గం॥ 12-28 నిల॥ నుండి గం॥ 2-08 లు వరకు

ఉదయము ఐశ్వర్యమిత్రుల నుండి సహాయాపేక్షతో, క్రీడారంగమునకు, బహిరంగసభలకు శుభము.

మధ్యాహ్నసాయం సమయములు, ఆర్థిక వ్యాపార సంబంధవిషయములకు, సంగీత, నాట్య, చలనచిత్ర రంగసంబంధ విషయములకు అనుకూలముగారు.

వ్యాపారరంగం:- బంగారము, వెండి పట్టులు, చేర్లు ధర యథాతథముగా నుండును. నూనెలు, నూనెగింజల ధరలు తగ్గును. వ్రత్తి, జనవరి ధర హెచ్చుగును.

ఆంధ్రభూమి

ఆదివారం, 13 జూన్ '65

జాతికి కావలసిన కొత్త స్ఫూర్తి

మాటలకూ చేతలకూ ఎక్కడా సంబంధంలేని రాజకీయాలను అమలు పరించడంలో కాంగ్రెస్ పార్టీ పరిపూర్ణతను ఏనాడో సాధించింది. ఈ విషయంలో ప్రపంచదేశాలలోని ఏపాలకవర్గం కూడా మన అధికారపార్టీకి పాటిరాదు. ప్రవచనాలకూ ప్రవర్తనకూ ఉత్తర దక్షిణ ధృవాలమధ్య ఉన్నంత దూరాన్ని ఉంచి విన్యాసాలు చేపంచేయడాన్ని ఒక మెటుకిళ్ళగా కాంగ్రెస్ పార్టీ శ్రీ వాజపేయి ఈ విధంగా విమర్శిస్తున్నది. విధంగా రణపరో పెట్టె పంక్తానికి వళానా లేకపోయినా వేళంలో శాసి మన్నానని ఆయ గ్రెస్ పెద్దలు ప్రతిధ్వని సమ్మ ఆదర్శాలు అమెరికా గ్రు. వాళ్ళదొక పద్ధతి అ యింది. వాస్తవి చెప్పారు. దురాక్రమణాముఖ ఎక్కడ్కి సుపుత్రి శాంతి దిగి ఉద్దేశం తత్కర్తృ యాన్ పోయి జలకు లొంగుబాటుచూపినా రూపవలసిన ఘటించడం జరుగుతుంద రవుమూ వే చైనా దురాక్రమణ కంటే పరిస్థితి అప్పుడు వక్ర కార్య ఉన్నదులు పోవడే భాష పాకిస్థానియోగించి హోచ్ట్ ఘటి కుడ్డు చెపుతారు. అగ్రనాయకులు కూడా యీ ప్రక్రియ ను వినియోగిస్తూ టారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ నాడార్ యీమధ్య ఒరిస్సా పర్యటనలో చాలా గంభీరమైన విషయాలు ప్రవచిస్తున్నారు. నిజానికి ఆయన శాస్త్రవాది సిద్ధాంతాలతోనూ సూత్రాలతోనూ ప్రమేయం పెట్టుకోకుండా రాజకీయ వాస్తవికతలనూ, పరిస్థితులనూ లెక్కలోకి తీసుకుని కృషిచేస్తూ వచ్చారు. అదే ఆయన ప్రత్యేకత కావడంవల్ల బలంచేకూర్చుకుని ఉన్నతికి వచ్చారు. కాంగ్రెస్ ప్రెసిడెంటు అయాక యిటీవల ఆయన సిద్ధాంత రంగంలోకి ప్రవేశించి పాలసీ సూత్రీకరణలు చేయడం ఆయనలో వచ్చిన కొత్త మార్పు.

ఒక లోతుగా దిగి తర్కశాస్త్రాలలోకి ప్రవేశించక పోవడం కొంత నయం.

ఒరిస్సాలో ఒక చోట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాటాడుతూ ఆయన ఒక హెచ్చరిక చేశారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలతో ఏకీభావం లేనిపక్షులు పార్టీని విడిచి వైదొలగిపోవలసిందని హితవు చెప్పారు. పార్టీలో వేఉంటూ పార్టీ లక్ష్యాలకూ, విధానాలకూ ఎసరుపెట్టడాన్ని సహించబోమని గంభీరంగా చెప్పారు. ప్రజాస్వామ్య సోషలిజమే లక్ష్యమనీ, అధికారపాలసీ వాళ్ళ కేవిధంగానూ అడ్డురాదు. బహిరంగ ఉపన్యాసాలలోనూ ప్రకటనలలోనూ ఆ విధానాన్ని వాడితే చాలు.

లక్ష్యాలూ, అభ్యుదయ నివాదాలూ ఆవేవి కేవలం ప్రజలను ఉద్బోధించడానికే మాత్రమే వినియోగించాలి. ఆచరణలో ఎవరికీ తోచినట్లు వారు ప్రవర్తించవచ్చును. ఏర్పాటు యింత చక్కగా ఉన్నాక యిబ్బందికేముంది? కాంగ్రెస్‌ను ఓడించిపెట్టవలసినంత అవసరం ఎవరికున్నదీ? ధనబలం, కులతత్వబలం ఉన్నన్నాళ్ళు ఎన్నికలలో వోట్లకు ఢోకాలేదు. లక్ష్యాలనూ, పరిస్థితులనూ లెక్కలోకి తీసుకుని కృషిచేస్తూ వచ్చారు. అదే ఆయన ప్రత్యేకత కావడంవల్ల బలంచేకూర్చుకుని ఉన్నతికి వచ్చారు. కాంగ్రెస్ ప్రెసిడెంటు అయాక యిటీవల ఆయన సిద్ధాంత రంగంలోకి ప్రవేశించి పాలసీ సూత్రీకరణలు చేయడం ఆయనలో వచ్చిన కొత్త మార్పు.

ఒక లోతుగా దిగి తర్కశాస్త్రాలలోకి ప్రవేశించక పోవడం కొంత నయం.

ఒరిస్సాలో ఒక చోట కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో మాటాడుతూ ఆయన ఒక హెచ్చరిక చేశారు. కాంగ్రెస్ పార్టీ లక్ష్యాలతో ఏకీభావం లేనిపక్షులు పార్టీని విడిచి వైదొలగిపోవలసిందని హితవు చెప్పారు. పార్టీలో వేఉంటూ పార్టీ లక్ష్యాలకూ, విధానాలకూ ఎసరుపెట్టడాన్ని సహించబోమని గంభీరంగా చెప్పారు. ప్రజాస్వామ్య సోషలిజమే లక్ష్యమనీ, అధికారపాలసీ వాళ్ళ కేవిధంగానూ అడ్డురాదు. బహిరంగ ఉపన్యాసాలలోనూ ప్రకటనలలోనూ ఆ విధానాన్ని వాడితే చాలు.

**లక్ష్యాలూ, అభ్యుదయ నివాదాలూ ఆవేవి కేవలం ప్రజలను ఉద్బోధించడానికే మాత్రమే వినియోగించాలి. ఆచరణలో ఎవరికి తోచినట్లు వారు ప్రవర్తించవచ్చును. ఏర్పాటు యింత చక్కగా ఉన్నాక యిబ్బందికేముంది? కాంగ్రెస్‌ను ఓడించిపెట్టవలసినంత అవసరం ఎవరికున్నదీ? ధనబలం, కులతత్వబలం ఉన్నన్నాళ్ళు ఎన్నికలలో వోట్లకు ఢోకాలేదు. లక్ష్యాలనూ, పరిస్థితులనూ లెక్కలోకి తీసుకుని కృషిచేస్తూ వచ్చారు. అదే ఆయన ప్రత్యేకత కావడంవల్ల బలంచేకూర్చుకుని ఉన్నతికి వచ్చారు.

ఆంధ్రభూమి వివిధ విజ్ఞానవేదిక

ఆదివారం 13-6-1965

కథాగాన ప్రకాశిక

(క్రిందటివారం తరువాయి)

(4)

నామము, ప్రభావము

సరస్వతి పృథ్వీతత్వమైన మూలాధారమునుండి ఊర్ధ్వ లోకములకు వ్యాపించి వివిధ రూపములు ధరించినది. శబ్దమునకు సరణశక్తి త్రివిధముగనున్నది కనుకనే పరా రూపమునుండి వైఖరీ వరకును కలుగు పరిణామ వేగమును మనసుకూడ అనుసరింపలేదు. ఇట్లు వ్యాపించుటవల్లనే సరస్వతి యను నామము సార్థకమైనది.

సృజ్-సరణే, ఇది గతియను అర్థమునందు వర్తించును. వ్యాకరణ శాస్త్రముచే "స్వ" అనునది "సర్"గామారును. పిమ్మట "అ సున్" ప్రత్యయము వలన "సరస్"గా అగును. అంతట "ఇదిత్రిలిగది"యను సర్వనామ స్త్రీలింగమునందు వత్ అనునదిచేరి "సరస్వతి" అనుశబ్దము ఏర్పడును. సరస్వతి యనగా గతి యనునది కలిగినది అనియర్థము. గతి (సరణము) సరస్వతి యొక్కరూపము. సరస్వతి నామమే ముఖ్య రూపముగా పరిణమించినది. నామము మహిమ కలదియైనది. నామమునందు పదార్థమున్నది కాని పదార్థము నందు నామమునకున్నట్లు మహిలేదు. నామమనగా

"కథాగాన కళాప్రపూర్ణ"
"పండిత హరిదాసహంస"

పాతూరి
మధుసూదనరావు

పదార్థ సూక్ష్మ స్థూల స్వరూప గుణములను స్ఫురింపచేయునది మాత్రమేగాక ఆ పదార్థమును ఆకర్షించుటయందును సమర్థమైనది. నామ స్మరణముచేలభ్యమగు శేజస్సు కలదగును. ఏ మనుష్యుడైనా ఇతరులు ఉచ్చరించునప్పుడు ఉత్తేజితుడగు శబ్దము మన శ్రోత్రాలకు ధ్వనించుటయే మనము వినుటయగుచున్నది. మిక్కిలి మెల్లగ మనసును పిల్చినప్పుడు ఆ శబ్దము ధ్వనింపకుండుటయే మనము వినలేకపోవుట. చెవిటివాని చెవియందు శ్రవణేంద్రియ యంత్రము చెడిపోవుటచే అచట శబ్దము ప్రతిధ్వనింపదు. ఆకాశం యొక్క ఆవరణమునను సరించి ప్రతిధ్వని యుండును. పదార్థమునందు శక్తి యున్నదా? నామమునందు శక్తియను విషయమున "ఓయీ పోమ్యా; ఇటురారమ్ము!" అని యుచ్చరించినపుడు అది విని సోమ్యుడను వ్యక్తి పరుగెత్తికొని వచ్చుచున్నాడు. శబ్దము వ్యక్తిని చలింపచేసినది. "మహారాజు నిన్ను గౌరవించుటకు ఆహ్వానించెను" అన్నప్పుడు ఆ శబ్దము అతనిమనస్సును ఉత్తేజితముగా నొనర్చినది. "నీకు బంధువు దూర దేశమున నున్నవాడు మరణించెనట" ఇట్టి అనిశ్చయ వాక్యముకూడ దుఃఖ హేతువగుచున్నది. ఇట్లుపరోక్షా పరోక్ష విషయాను బోధకములైన శబ్దములే సుఖదుఃఖములకు కారణములై మహా మహా న్నిరములుగానున్నవి. కనుకనే నామము కంటె మనుష్యుడధికుడై యుండునుగాని మనుష్యునకు నామమధికమై యుండుట లేదని స్పష్టమగుచున్నది. ఇట్లే సర్వజీవులును నామమునకధీనములు. అభ్యాస వశమున పశువులును నామముచే పిలుచుచో నియోగించుచో వచ్చుచు క్రియాయుక్తములగుచున్నవి.

నామములు దృశ్యములకోగాక అదృశ్యములకును నిర్దిష్టములై యున్నవి. మానవులు భూలోకమున ప్రధ్వితత్వము ప్రధానముగ దృశ్యులగుచుండుటయు, మనోరూపులై నదేవతలు తేజోలోకములకుండుటచే శాస్త్రమునే తెలియుచున్నాము. అట్లే వాయులోకములగు సత్య వైకుంఠ కైలాసలోకములందు బ్రహ్మ విష్ణు శంకరులు అధీశ్వరులుగా అచట జీవులు వాయురూపమునను నుండుటయును శాస్త్రము చెప్పుచున్నది. ఆయాలోకములయందలివారికి సంతోషి పరిశేయు విధానములకూడ శాస్త్రోక్తము.

"నామోపాస్వ" ఋగాదిస్వామము నందు బ్రహ్మ ఉపాసించుము (ఛాందోగ్యోపనిషత్ 7-1-4)

"వాగ్వావనామ్నో జ్యాయసీ" వాచముపాస్వ॥ నామమునకన్న వాక్కు శ్రేష్ఠమైనది. వాక్కును ఉపాసింపుము! (ఛాందో॥ 7-2-1)

ఇట్లనుటచే శ్రావ్యవర్ణ నాత్మక శబ్దముచే మనుష్యులను, వర్ణ నాత్మక నామ ఇవియుచే దేవతలను, పరావాగ్రూపముచే బ్రహ్మ విష్ణు మహేశ్వర ముఖ్యులను సంప్రీతులగుదురనట శాస్త్ర సమ్మతము.

"సతతం కీర్తయ తోమాం యేజనాః
పర్యుపాసతే
తేషామహం సముద్ధర్తా మృత్యు
సంసార సాగరాత్"
(గీతా 9-14)

నిరంతరముగ నన్ను గూర్చి యేజనులు గుణవర్ణనము చేయుచు ఉపాసింతురో వారిని మృత్యువను సంసారసముద్రమునుండి నేను ఉద్ధరింతును.

"అజ్ఞానాదథవా జ్ఞానాదు తమర్థోక
నామయత్
సంకీర్తితమఘం పుంసో దహేద్వేధో
యథా అనలం"
(భాగవత)

తెలిసిగాని అర్థము తెలియకయేగాని ఉత్తమమైన శుభప్రదమైన నామము మిక్కిలి కీర్తింపబడెనేని ఆ నామము ఆ పురుషుని పాపమును అగ్ని యెండున పుడుకలను దహించునట్లుదహించును. పాప రహితుని చేయునని భావము".

ఇట్లనుటచే ఎవరు పరమాత్మను సగుణముగా భావించి నామము నిత్యము జపము చేయుదురో వారియందు అన్యదోష పరిహారము జరుగుటయు అనగా లౌకిక విషయ సాంగత్యము దూరమగుటయు, మనసు పరాగ్రత చెందుటవలన మహిమ ప్రాపించుటయు సంభవించునని తెలియుచున్నది.

కర్మయనునది ఫలముతో కూడియుండును. అదిసుఖముకాని దుఃఖముకాని యగుగాక. నామస్మరణమనునది వాచికకర్మ. తదర్థ భావన మానసిక క్రియ. మరి దీనికి ఫలమనునది యుండితీరవలెనుకదా! అదిధర్మము. సూక్ష్మము స్థూలమునకు కారణము. భూమీజలతేజో వాయువులకన్న ఆకాశము. అంతకన్న తన్మాత్రాహంకారము మహదవ్యక్తములు సూక్ష్మములు, సూక్ష్మాత్మ్యత్వరము పరమాత్మ. అచ్చట నుండి క్రమముగా పురలస్థూల ప్రపంచమగుట ఒకానొక ధర్మమునను రించియే కదా. స్థూలరూపమైన మనుష్యుడు నామప్రియుడై వరదానయగుచుండగా. నామ స్మరణమున వరదాన ధర్మము పరమేశ్వరునియందే లేకుండును?

"నామస్మరణా దన్యోపాయం నహి పశ్యామో భవతరణే"

సరస్వతి క్షేత్రములయందు చూచుటయను గతి కలిగినది. అటే శ్రోత్రములయందు శ్రవణము సరస్వతి యొక్క రూపము. వాక్కునందు కలుగు సర్వ ప్రవృత్తులు సరస్వతి శక్తములే. ఎచట సరస్వతి లోపించునో అచట దుఃఖము. విఘ్నము మరణము అను అనిష్ట వృత్తులేర్పడును. శబ్దశక్తి అన్నింటి యందును అనగా దుఃఖాదుల యందును ఉన్నది! శబ్దశక్తి యెన్నడు దేని చేతను బాధింపబడదు. శబ్దశక్తి ప్రపంచ స్థితికే ఆధారము!

"ఆధారభూతా జగతస్తమేకా
విశ్వాత్మికా ధారయసీహ విశ్వం"
(మార్కండేయ పురాణం)

తల్లీ! నీ వొక్కతవే సర్వజగత్తునకు ఆధారము! నీవు విశ్వమే రూపముగా నుండి విశ్వమును ధరించుచున్నావు.

"Ether at rest is darkness. ether in motions is light".

సరస్వతి యొక్క విశ్రాంతియే చీకటి! సరస్వతి యొక్క ప్రవృత్తియే వెలుగు! అది ప్రసరణ శక్తిని గూర్చి ప్రకృతి శాస్త్ర చేత్త వాక్యము.

శబ్ద సరస్వతి పదవాక్య రూపము ధరించి కావ్యాత్మయైనది! రసాలంకార పరిశోభితయైనది! పిపీలికాది బ్రహ్మ పర్యంతము భిన్నరూపములతో శ్రవణీయయైదర్శనీయయై ప్రవచనీయయై ఆనందామృతరసప్రదాత్రియై సర్వదా భూతియై భువన విధాత్రియై కళకళలాడుచున్నది!

అక్షరము లనేకములు యోగించి ఏది యుచ్చరించుటచే పదార్థ స్ఫురణ కలిగి అన్యార్థ స్ఫురణ లేక యుండునో అది పదము! అది సామాన్యకము. ప్రయోజకము అని రెండువిధములు! ఇట్లు అనేక పదములు కలిసి ఉచ్చరించునపుడు కర్త, కర్మ, క్రియ ఆకాంక్ష యోగ్యత, ఆసత్తి యెచట కలుగునో అది వాక్యమన బడును! అది సప్రమాణముగ లేకున్నచో అందు ప్రేరణ శక్తియు నుండదు! ఆ వాక్యమునందునైతే శ్రావ్యత్వ హేతువు! శ్రోతకు తద్వాక్య శ్రవణమున అభిరుచి యుండును! ఏ వాక్యము వినిన తరువాతమఱి యొక వాక్యము వినుటకు శ్రోతకు మక్కువ యుండదో అవాక్యము 'మహావాక్యము' అనబడును. ఇవి అనేకములు ఉన్నప్పటికిని అందు ప్రశస్తములయందు శ్రుతములగుచున్నవి. అందు మహావాక్య ప్రయోజనములు మొదటి మూడు వాక్యములు.

1 సర్వం ఖల్విదం బ్రహ్మ
2 ప్రజ్ఞానం బ్రహ్మ
3 తత్త్వమసి
4 అహం బ్రహ్మాస్మి

నాలుగవ వాక్యమున శ్రోత బ్రహ్మ నిష్ఠానందానుభవుడగుటకన్న చేయు పని మఱియొకటి లేదు. మొదటిమూడు వాక్యములు తదర్థబోధకములు. సాహిత్యము లౌకికము) అంతయు మొదటి వాక్యమునకు వ్యాఖ్యాన రూపము.

శ్రేయము ఈ పదార్థము ఈ స్వభావము కలది యని వర్ణించుటకు ఆధారము ప్రమాణము. అట్టిది ఆమ్నాయము. ఆమ్నాయమునకుశిరోభాగము ఉపనిషత్తు. ఉపనిషద్విజ్ఞానము. కావ్యమున శ్రోతృప్రియముగా చొప్పించుట విధేయ పని. ఆ కావ్యము చిరస్థాయి కలది. కనుకనే

"బుద్ధిమత్వం చ కావ్యాంగ విద్యా
స్వభ్యాసకర్మ చ
వేకళోపశమచ్ఛక్తి స్త్రయ మేకత్ర
దుర్లభం"

— — — — —

మంత్రానుష్ఠాన సిద్ధస్యనేదిష్టా కవి రాజతా

(రాజశేఖరకావ్య మీ)

తాత్పర్యయజ్ఞానము కలిగియుండుటయు, కావ్యాంగ విద్యాయొక్క అభ్యాసము, ఉపనిషత్తులయందు చెప్పబడిన తాత్పర్యమును భావించుటవలన కలుగు శక్తి ఉమూడును కలిసి కవియందు ఒకేచోట యుండుట దుర్లభము. వేదమునందు చెప్పబడిన మంత్రములను యథారీతి అనుష్ఠించువానికి కవుల మందు శ్రేష్ఠత్వము కలుగుట మిక్కిలిదాపున నుండును. సారస్వతోపాసకుడుగాక. తత్వవేత్తకానియతడు కవినామ మాత్రుడేగాని అతని కావ్యమున కవిత్వము భాసించదు. ఎచటనో విద్యావేత్తయగువాడు పది పుస్తకములు చదవి బట్టీ పెట్టవచ్చును. మూడుదినాల వేత్తవిద్యాధినందవచ్చును! కాని అతనియందు ప్రతిభయనునది కలుగదు. ప్రతిభయనునది కొన్నిరోట్లమానవుల జీవితములను, కొన్ని కోట సంవత్సరముల చరిత్రలను సమన్వయించుకుని ఒక్క మాటలో శ్రోతృప్రియముగను నిస్సంశయముగను నవనవోన్మేషముగ లోధి పగలళకియే ప్రతిభ. అది కలిగినవాడు ప్రతిభాశాలి. పదివేల మందికి ఉపాధ్యాయుడు కావచ్చునుగాని. పదివేలమందిలో ఒక ప్రతిభాశాలి యుండుట దుర్లభము!

"ప్రాక్తనాద్యతన సంస్కార పరి
పాక ప్రౌఢా
ప్రతిభా కాచిదేవ కవిశక్తి!"
(వక్రోక్తి జీవితము)

ఎన్నడో జరిగిపోయిన కాలమునందును! ఇపుడు జరుగుచున్న కాలమునందును జరుగుచు అనేకవిధ కర్మలకు కారణమైన సూక్ష్మ సంస్కారములు యొక్క సారమును గుర్తించుటయందు పటుత్వము కలిగినది ప్రతిభ. అది కవిశక్తి. అది అనేకమందిలో ఒకచోటనే యుండును. ప్రతిభావంతు హృదయమునందు ప్రపంచ వస్తువ్యక్తరహస్యములన్నియు ప్రతిభాసించును. ప్రతిభా పూర్ణుడు చతుర్ముఖుడు. ఆయనయందు శబ్దశక్తి వేదరూపమున ప్రతిభాసించినది. శబ్దశక్తియే బ్రహ్మకు ఉపాధియైనది. కనుకనే అతడు లోకశబ్దవాచ్యుడును. సరస్వతి పతియును అయ్యెను. వేదరూపమగు శబ్దము బ్రహ్మ ముఖమునుండియే ప్రసరించి బ్రహ్మముఖ నివాసినిగా పురాణ కవి వర్ణితయగు సరస్వతి నామము ధరించినది. ఇది ధ్వన్యాత్మకమైన కథనది.—

రూపత్రయము

సరస్వతి, ప్రాకృతికము, వార్ణికము గీతికము అను మూడు రూపములతో విశ్వమంతయు వ్యాపించియున్నది. సూర్యచంద్రాది గ్రహములయందును తారల గమనమును శేతోరూపమునుండి శీతోష్ణ మయూఖములద్వారా భూమిని దడిచుచున్నది. అపుడు సరస్వతి ప్రాణశక్తి భూమియందు కూడా నే అపాంతరాళ నుండి ప్రాణములో యోగించి శబ్దకాణపరారూపమై పశ్యంతియై మధ్యమయై ఊర్ధ్వభాగమగు అంతరిక్షమునందు మేఘధ్వని రూపముగాను, సముద్రతరంగములయందు ఝుంకార రూపముగను పర్వత గుహాలయందు ప్రతిధ్వని రూపముగను వృక్షాదులయందు మర్మరరూపముగను, పశుపక్ష్యాదులయందు సుఖదుఃఖ హేతు ద్యోతక స్వనములరూపముగను ఇట్లు కీచక రంధ్రాదులయందు, నదులయందు, క్రిమికీటాదులయందు, వ్యక్తావ్యక్త రూపములతో బహువిధములుగా నుండు శబ్దశక్తియే ప్రాకృతిక శబ్దశక్తియనబడును.

వార్ణికశక్తి యనునది వేదము, శిక్షావ్యాకరణ ఛందోనిరుక్త జ్యోతిష కల్పములనబడు షడంగములు, మన యాజ్ఞవల్క్య గౌతమాది ప్రణీత స్మృతులు, సంహితలు పురాణములు, ఉపపురాణములు కావ్యములు, మొదలగు సర్వ వ్యవహారము యందును వెలిరీ రూపముగా నున్నది. గీతికాశక్తి సామవేదోత్పన్నమై దేవ మనుష్యగంధర్వ కిన్నరకింపురుష సిద్ధసాధ్య ప్రియమై పశుపక్షి ముఖ్య ప్రాణులవిషయమున ఆకర్షణ హేతువై ఉపధీ తరుంతాగుల్మాదులయెడ అభివృద్ధికరమై శరీర ధాతువులందు ప్రాణశక్తి ద్యోతకమై భూదస్సులను ఆశయించి అభిన్నముగా నున్నది.

వీణామృదంగాది కనులయందు గీతికాశబ్ద శక్తి కృత్రిమ రూపమున, బహుజనప్రాశ్యమైనది.

నామవేద స్వరూపము

వేదాది యందును వేదాంతమును ప్రతిపాదించునదియు ప్రణవమునందు సర్వఫల ప్రధానశక్తి యున్నట్లు బ్రహ్మయందు, బ్రహ్మ బోధవలన ఋషులు గమనించిరి. ఉపాసించి బ్రహ్మత్వమును పొందిరి. ప్రణవము సర్వదేవస్థానీయము. అది పరమాత్మకు ప్రతీకరూపము. అది ఏకాక్షర నామము. సర్వధర్మాశ్రయము. ఒక నామమునే ఒకవ్యక్తి సంతోషించునట్లు ప్రణవస్మరణము కార్య కారణాత్మక విరాట్స్వరూపమే సంతోషించును. కనుకనే

ఓమితి బ్రహ్మ ఓమితీదగ్ం సర్వం (తైత్తిరీయోపనిషత్) ఓం అనునది బ్రహ్మ ఓం అనునది ఈసర్వప్రపంచము.

"యశ్చంద సామృషభో విశ్వరూపః" (తైత్తిరీయోపనిషత్) ఏది వేదములయందు శ్రేష్ఠమైనదో అటి ప్రణవమే విశ్వస్వరూపము.

"తజ్జపస్తదర్థ భావనం" (యోగసూత్రము 1-28)

ప్రణవమును జపించుటయు ప్రణవము యొక్క అర్థమును భావించుటయు యోగఫలము నొసగును

"ఓమిత్యేకాక్షరం బ్రహ్మవ్యాహరన్
మామనుస్మరన్
యః ప్రయాతి త్యజన్ దేహం స యాతి
పరమాం గతిం
(గీతా)

'ఓం' అను ఒకే అక్షర రూపము కలిగిన బ్రహ్మమును ఉచ్చరించుచు నన్ను స్మరించుచు దేహమును విడిచి చనిన

(మిగతా 4వ పేజీలో)

శాపగ్రస్తుడు రఘుపతి

సంవత్సరంలో పన్నెండోవంతు పని చేసినందుకు ప్రత్యేకంగా వచ్చిన పది కాగితాన్ని మడచి జేబులో వేసుకొని మరి బయటికి వచ్చాడు రఘుపతి గుడ్డపిలిక-డర్ఫీ-కర్ చీఫ్ తీసి ముఖంలో చెమట తుడుచుకున్నాడు ఇవాళ జీతం వచ్చింది రాత్రికి డబ్బుతో తన దగ్గరఉంచుకోగలడు కాని రేపీపాటికి టీనీకు తాగాలన్నా సుబ్బన్న దగ్గర అకౌంటు పెట్టాల్సిందే

అంటే రఘుపతి పిచ్చివాడనా, రూపాయి కాగితాన్నిచుట్టి సిగరెట్టుగా కాల్చేసాడేమోననీ ఊహించుకుంటే-ఇహ సాహసాలు ఆఊహించుకునే వాడు పిచ్చివాడన్న మాటే లేకపోతే (పదివేలు) నయాపైసలతో అంతపెద్ద యింటికి (ఇలు చిన్నదే-కాని జనసంఖ్య ఎక్కువ) ఎలా నడపగలడు పావం?

మూడు సంవత్సరాలు దాటినా యమదూతల్ని బెదిరించి తరిమివేసే తల్లిదండ్రులూ డజనులో మూడింటికంటు బిడ్డలూ- తన జీతమనే నౌకపైన కూర్చోబెట్టి నెలరోజులు అనే సముద్రాన్ని దాటించటప్పటికీ-అబ్బబ్బ!

కథానిక

తన పాణం తోకకు వస్తుంది అప్పటికి ఇందిర పాపం చాలా ఓపికతో ఉంటుంది భర్త యొక్క కష్టసుఖాలలో భాగం పంచుకొంటుంది

ఆలోచిస్తూ ఆలోచిస్తూ నడుస్తున్న రఘుపతి తన్ను వెనకటుతూ వస్తున్న కారును గమనించలేదు వారన్ ఇర్విన్ అరిరిపడి తొలగుకున్నాడు. దుడుకు అతనికి కన్పించిన పోస్టాఫీసు-"పైజులాండ్లు కొనండి" అనే బోరు అతణ్ని అయస్కాంతంలా ఆకర్షించింది తెగించి నడుముబిగించి- అందులో అడుగుపెటాడు ఇక అతడు ఆలోచిస్తూ యాంత్రికుడు మార్కుకోలేడు

తమయింటిలోని అందరి పేరిటా తలొకపైజులాండు-అన్నీ కలిసి ఎనిమిది కొనేశాడు-ఐదు రూపాయలిచ్చి. పోస్టాఫీసు నుంచి బయటపడాడు రఘుపతి ప్రతిరోజూ తనజీవితం రోజున అప్పుడూ తన ఇంటిముందుకూర్చొని నిలవడం, అనేకులు ఉత్తేజితులై తిట్టగి వెళ్ళటం-మామూలుగా జరుగుతున్నది. అయితే ఈరోజు ఉదయం ఆఫీసుకు బయలు దేరుతూ, "మావాకు క్యాంపు వెళ్ళారు: ఇంకా వాలైజులు రాలేదు" అని ఆగంతకుడితో నొక్కి చెప్పినది ఇందిరతో చెప్పివెళ్ళాడు అందువల్ల తను ఇవాళ అప్పు వాళ్ళ ముందు కైదీలా నిలబడవ నివలవ రం ఉండదు తాత్కాలికంగా వాళ్ళ బాధనుండి తప్పి చుకున్నాడు రఘుపతి

వాకిట్లో నిల్చొని భర్తకోసం రీక్షిస్తుంది ఇందిర వెళుతూ పేపరుడి ఇంత ఆలస్యం? ఆఫీసులో ఎక్కువపనా? అటూ పరామర్శించింది

"అబ్బే లేదు" అటూ పైలునుంచి బహుమతిపత్రాలను తీశాడు.

"తపదు మనఅదృష్టం కలసివస్తే ఎవరిపేరుకైనా తప్పకుండా ఒకటిపడుతుంది" అటూ నేవాటిని ఇందిరచేతులో పెట్టాడు. తీసుకెళ్ళి ఆమూరలో ఉంచు అన్నాడు

ఇందిరకు దెయ్యపుకళ ఎక్కువ. ఆ పత్రాలను ముందు పూజా గదిలోనికి తీసికెళ్ళింది వెంకటేశ్వరుని పటం ముందుపెట్టి అయిదుసిమిషాలు ప్రార్థన చేసి ఆతర్వాతనా వాటిని తీసికెళ్ళి ఆమూరలో దాచలేదు

దుస్తులు మార్చుకుంటున్న రఘుపతి ఇందిర అమాయకత్వాన్ని మూడనమ్మకాల్ని తలచుకొని చిన్నగా నవ్వాడు "ఇందూ అయినా ప్రతిదానికి దేవుడ్ని వెనకనుకు వస్తావేమిటి?" గమ్మత్తుకు అడిగాడు.

"అవునండీ దేవుడే లేకపోతే మనకు పరీక్షిస్తుంది" అనింది పిలలు జబ్బు పడినా పరీక్షలువచ్చినా దేవుడికిమొక్కుకోవడం అనిరికమండేషన్ను అర్థయించడం ఇందిరకు మొదట్నుంచీ అలవాటు!

ఆరాత్రి రఘుపతిఇల్లు కళకళలాడిపోయింది. అందరూ అలుపులేని సంతోషంలో మునిగిపోయి తేలిపోయారు కాడా తికమక పడారు. ఆరోజే పదివేల రూపాయాల పైజులకట్ట తమకు వచ్చినంత సంబరాన్ని పెలిబుచ్చారు

.... తనపేరులో కొన్ని పత్రాలకే గనక పైజు పడితే, తన చేతికి అతుక్కుపోయిన ఈ "సాలిగూడు" వాచిని విదిలించి ఒక ఖరీదైనదాన్ని కొనేయడం మొదటిపని అనుకున్నాడు రఘుపతి. ఆఫీసులో అప్పుడు తన్ను పిరాయుడు ఎగతాళి చేయలేదు .. తనుధీమాగా తలవంచి వీరుడుగా తన సీటులో కూర్చొనేవ్యు .అతని హృదయం ఈ ఆలోచనతో ఆనంద ప్రపుల్లితమై పిల్లలం దరబ్బరు బెలూన్‌లాగా ఉపాలోకంలో తేలిపోయింది

ఇంక ఇందిర సరేసరి! తనకుగాని పైజులపడితే. చిరకాలంగా తాను వాంఛిస్తున్న ఆ పైలాన్ చీరను కొని పెట్టమని అడగాలి. అది అడగటంకాదు ఆజ్ఞాపించడమే. ఇహ అప్పుడు రఘుపతి తప్పకుండా కొనిపెటవలసిందే. ఇందిర గుండె సంతృప్తితోనిండిపోర్లిపోయింది.

మూరెళ్లు దాటినంతమాత్రాన రఘుపతి, నాన్నకూ, అమ్మకూ కోరికలు ఉండనే ఉండవనీ. ఆలోచనలుకావనీ అనుకోగలమా? తమ ఇరువురి పేరులో తప్పకుండా ఒకరికి పైజు పడుతుందని వారు "ఎక్స్‌పెక్ట్" చేశారు. అబ్బ! పడుకొండలవానిదర్శనంఎవ్వాళ్లకెన్నాళ్ళకు కలగబోతున్నది. అని ఉచ్చిళ్ళారు "పైజురావాలి. తిరుపతికి వెళ్ళాలి. ఆతరాతనే మన పరళోక యాత్ర"అని ఇక్కడ బ్రతికి ఉన్నటు.

పదమూడేండ్ల గోపి ఎనిమిది చదువుతున్నాడు. తన కాన్‌మేట్స్ అంతా సైకిలుపై నడుస్తుంటారు. తనొక్కడే ఇంతదూరం నడచి వెళ్ళేవాడు. యిక పైన తనకు అదృష్టం ఉండదు తన పేరుకు పైజు పడంగానేమూడొందలు చేసే ఒక మాంచి సైకిల్ కొని ఇమ్మని నాన్నను అడిగేసేయాలి అనుకున్నాడు తను ఊహించుకున్న సైకిలు పైన కూర్చుని గాలికి రాత్రికి తమ ఊరంతా పదిసార్లు చుట్టాడు. స్కూలుదగ్గరికి రెండుసార్లు వెళ్ళివచ్చాడు. సైకిలు పైనుంచేదోవలో కనిపించిన తమక్లాసు టీచరుకు మర్యాదగా సెల్యూట్ పెట్టాడు.

సురేష్‌కు పదకొండేళ్లు. ఆరు చదువుతున్నాడు. అన్ని పాఠాలు బాగా బుర్రకెక్కుతాయి....అదేమో ఆహిందీ మాత్రం ఒకపట్టాన తన ఒంటికి పరిపడటంలేదు. క్లాసులో మిగతా పిలలయితే తమ తమ రేడియోల్లో వచ్చే పాఠాలు విని ఇంచక్కా హిందీ నేర్చేసుకుంటారు. క్లాసులో మేస్టారు ప్రశ్న వేసేవేయకముందే జవాబు చెప్పేస్తారు....తనకూ ఇక మంచికాలం రాబోతున్నది. తనకు పైజువస్తే ఒక రేడియో తెమ్మని నాన్నను అడగొచ్చు.... తియ్యని ఆలోచనల్లో పడినాడు సురేష్.

ఏడేళ్ళ వయసికి పెద్దపెద్ద ఆలోచనలు రాకపోయినా చిన్నచిన్నవి రావడానికి వీలుంది. మూడో తరగతి చదువుకొంటున్నది. తమ మేస్టారుకు పిల్లలందరూ ఏవేవో తీసుకొచ్చిఇస్తారు. కొందరు బెల్లం ముద్దలు తెస్తే, కొందరు చింతపండు, కొందరు మునగకాయలుతెస్తే కొందరు కందిపప్పు"— వంటివి తెచ్చి ఇస్తుంటారు. అందరు ప్రతిఫలంగా అతను అందర్నీ చల్లని చూపులు చూస్తాడు తన్ను తప్పిస్తే. కాని ఎంత బాగాచదివినా తప్పులు పడతాడు పిల్లలమధ్య హేళన చేస్తాడు, తను ఏమీతెచ్చివ్వడుగనుక!.... తనకు పైజులాగానే ఒక సంచి నిండుకు ఏదైనా తీసుకెళ్ళి తమ మేస్టారు అనే దేవుడిముందు గుమ్మరించి ప్రసన్నం చేసుకోవాలి....అనుకుంది నళిని.

ఇహపోతే మిగిలింది విజయ. నాలుగేళ్ళు కావస్తున్నా ఇంకా చంటిబిడ్డలాగా పడవటమేకాని చలాకీగాఉండదు అందరూ తమ తమ ఆలోచనలతో తీరికలేక చస్తుంటే ఇంటిలో ఎక్కడోఒక మూలకూర్చొని కడుపునిండుగా పండ్లు కుంటున్న విజిని ఓదార్చటానికిగాని, ఎత్తుకోవటానికిగాని ఎవరికీ బుద్ధిపుట్టలేదు. ఇంకా చెప్పాలంటే వెళ్ళి పిపుమీద వాలుగు దెబ్బలు అంటిస్తామని పించింది.

చివరికి ఇందిర వెళ్ళి విజిని ఎత్తుకొంది. ఏమైనా కన్నకడుపుగదా!

ఆరాత్రికి ఆ ఇంటిలో కలలుగనని వారు పాపాత్ములు.

రోజురోజు రఘుపతి ఇంటిలోని కోలాహలం క్రమక్రమంగా తగ్గిపోతూ వచ్చింది. చివరికి, కొంతకాలం జరిగేటప్పటికి పైజుల కాండ్లను గూర్చి పూర్తిగా మరిచేపోయారు.

అప్పుడు వచ్చింది ఎవరికీ తెలియకుండా 'ఆరోజు.'

పిపుమీద రాకెట్టు బాదినంతపనైతే "అమ్మబాబోయ్" అంటూ పైలుపంచి తను పైలుకు లాగాడు రఘుపతి. అప్పటికి తన దేవత ప్రత్యక్షమైనట్టు రామారావును మనస్సులో అభ్యర్థించుకున్నాడు. అతడు నవ్వుతుంటే తనకు ఒళ్ళు మండిపోయింది.

"ఏమిటోయ్ నీ కోలాహలం? మధ్యపాప పాడుచేసావు" అని విసుకున్నాడు

"ఓరి దద్దమ్మా, ఈ పేపరులోకి కాస్త చూడరా" అన్నాడు రావు కిందికి కొట్టితే పైకి ఎగిరే రబ్బరు బంతిలా ఉడికి వస్తున్న ఉత్సాహంతో.

అయిష్టంగానే పేపరులోకి చూశాడు రఘుపతి. బహుమతిపొందిన పత్రాల నెంబర్లు అందులో ఉన్నాయ్. చటుక్కున పైలు మూసేసి టేబులోంచి డైరీ తీశాడు ఒక్కొక్కటి చదివి పేపరులో వెదుకలాడ సాగాడు

అతడిముఖం ఉన్నట్టుండి గుమ్మడి పువ్వులా వికసించటం చూచిన రావు రావు "ఏమిందిరా?" అన్నాడు

నవ్వుతూనే "విజిపేరుతో కొన్ని పత్రానికి పదివేల బహుమతి పడిందిరా" అన్నాడు. అమాంతం ఆకాశంలోకి ఎగిరిపోయి భూమ్యాకర్షణ శక్తి ఉండటంవల్ల కిందపడ్డాడు రావు. ఆ పైజు తనకే పడినట్టు ఆనైజం తనకే ముట్టినట్టు సంతృప్తిపొందాడు

ఇటువంటిఅవకాశం ఇక దొరకదని గాలోలు మరొక్కసారి తన పాత కవి సంతా తీర్చుకుంటూ రఘుపతి వీపుమీద బలంకొద్దీ చేయిచుకున్నాడు.

"నీ అదృష్టం వందిందిరా మీ విజయ అదృష్టజాతకురాలురా" అని పొగిడాడు.

"అవునురా. నా విజి అదృష్టవంతురాలని నాకెప్పుడో తెలుసు" అంటూ కొలినాస్ నవ్వులపాలకి ఫొటోలోపలించలోతున్నవాడిలా పండ్లికిలించాడు.

"ఏమిరా, రఘూ, మాకు ఒకరోజు ఏదో చిన్న దిన్నరవ్వా టిపార్టీయన్నా ఏర్పాటుచేస్తావా?" రావు వసివిల్లివాడిలా కొసిలాడు.

"ఓస్ దానికేముంది రా. ప్రైకం ముడుతూనే ఒక పెద్ద విందే ఏర్పాటు చేసేస్తాను" అని రఘుపతి అనువయిందాడు.

ఆఫీసులో అందరికీ రఘుపతికి పైజు పడిన సంగతి చిటికెలో తెలిసిపోయింది. అందరూ అతనికి కంగ్రాట్యులేషన్స్ తెల్పుకున్నారు.

"ఇన్ని పైజు కాండ్లు కొన్నవాడివి కొన్ని అయినా ఒరిస్సా లాటరీటిక్కెట్లు కొనకపోయావా? కొని ఉంటే నీ అదృష్టంపండి ఈ పాటికి లక్షాధికారి అయిండేవాడివి" శ్రుతిమించి పొగిడాడు సైపిస్టు అప్పలాలు.

మేనేజరు సంగమేశం కూడా రఘుపతికి కంగ్రాట్యులేషన్స్ చెప్పాడు

ఆరోజు మధ్యాహ్నానంచి సెలవు. ఇప్పించటంతోపాటు రెండొందలు చేబదులుగా ఇచ్చాడు సంగమేశం. సంతోషంతో ఉక్కిరిబిక్కిరిఅయిపోతూ, రఘుపతి సరాసరి బజారుకు బయలుదేరాడు. ఒక క్లాత్‌స్టోరుకువెళ్ళి ఇందిరకు ఒక పైలాన్ చీర కొని పాక్ చేయించాడు ఇంకా పిల్లలకు గుడ్డలూ, స్వీట్సు అవీ తీసి పొట్లం కట్టించాడు. ఆ యెండలో అక్కడ్నించి ఇంటికి నడచిపోవాలంటే రఘుపతికి కష్టమని పించింది.

ఒక టాక్సీ మాట్లాడుకున్నాడు టాక్సీ అతని ఇంటివైపుపోగింది. దానికంటే వేగంగా ఇలుచేరుకోవాలని ఉవ్విళ్ళూరాడు రఘుపతి. ఆతనికి పరిపరివిధాల ఆలోచనలు వస్తున్నవి. వెళుతూనే అసలు విషయాన్ని తక్షణమే ఇందిరతో చెప్పకూడదు. కొంతసేపు ఆవిడతో తమాషా చేయాలి అనుకున్నాడు.

టాక్సీ ఇంటిముందు ఆగింది. రఘుపతి సైకిల్ చంకనపెట్టుకొని ఇంటిలోకి ప్రవేశించాడు.

వేళకాని వేళలో భర్త ఊడిపడటం చూచి ఏమైందో అని ఇందిర మొదట గాబరాపడినా, ఆయన చేతుల్లోని సైకిల్ చూచి శాంత సమాధానపడుకుంది.

"ఏమండి విషయం?" ప్రశ్నించింది ఇందిర.

"అబ్బే ఏంలేదు ఇందూ తలనొప్పిగా ఉంటే ఆఫీసుకు సెలవుపెట్టి వచ్చాను. అంతే" అన్నాడు.

ఇందు నమ్మలేదు.

"ఏమండోయ్, మీరు నాతో అబద్ధం ఆడుతున్నారు. తలనొప్పి ఏమిటి? చేతిలో పొట్లాలు ఏమిటి? అసలు విషయం చెప్పరేం" బ్రతిమాలుకుంది.

రఘుపతి ఒక చిరునవ్వు నవ్వాడు. సైకిల్ ఇందిర చేతిలో పెట్టాడు. "అంతా అతర్యాతచెబుతాగాని నువ్వు ముందు వెళ్ళి ఆ పత్రాలను తీసుకు రమ్మని" అన్నాడు. ఎరుట ఎంగిలి కాదుకుంటూ నిల్చున్న విజి అతనికి అదృష్ట దేవతగా కన్పించింది రెండు

(మిగతా 4వ పేజీలో)

విశ్రాంతరాళ విహారంలో నలుగురికి నాలుగు పనులు

ఇతర గ్రహాలకు వెళ్ళి రావడానికి కొత్తరకమైన రోదసీనౌకలు కావాలి అని రోదసీలో కొన్ని నెలలపాటు, కొన్ని సంవత్సరాలపాటు కూడా వుండవలసి వస్తుంది. అదీగాక పలువురు కూర్చుని ప్

కథాగాన ప్రకాశిక

(శివ పేజీ తరువాయి)

కాదు సంమమైన గతిని పొందును.

"ప్రకర్షేణ స్తూయతే అనే దే తి శబ్దాత్తితీతివాప్రణవః"

పరమాత్మ తీఅతరము చేత స్తుతింపబడుచున్నది. అనిగాని దీని ద్వారా స్తుతింతురు అని గానిచెప్పబడుటచే ప్రణవము అనబడు-ఇట్లుంభోజ వృత్తిలో చెప్పబడినది.

ఇట్లు మటదీ ప్రపంచమంతయు గర్భితముగానున్న పార్థిక సమిష్టిరూపమే ప్రణవము అనబడును.

ప్రణవశబ్దమైన పరమాత్మను పొందుటకు అనేకవిధములగా కర్మను ఉపాసనము జ్ఞానము, ఆమ్నాయము మొదలగువులకు బోధించుచున్నది. మానవునకు శారీరిక మానసిక వాచకశక్తి పరిమితముగా నుండుట సామాన్యము; కనుక మానవునిచే తెలియబడని విషయములను హక్కులను దేశకాలరూపముల విభిన్నత హేతువుగా అనేకములు నున్నవి. ఇటమలో ప్రణవులేరూపము మున్నవో ఎన్నియున్నవో ఏ స్వభావము కలిగినవో అన్నింటిని మానవు తెలియు లేము; అట్లే పాశ్చాత్యులకు భారతీయా చార సంప్రదాయ గృహోపకరణాదులు తెలియవు మనకును ఉత్తర ధృవమున నేదియేయున్నదో తెలియదు. ఎప్పుడు ఏ పదార్థమును తెలియునో అతడు ఆ పదార్థము యొక్క నామరూపగుణ విశేషములను చెప్పగలడు.

ఆమ్నాయముగాలను ఆమ్నాయ సనిశేషముగ చెప్పబడియుండుటనే అది శబ్ద శక్తి యొక్క సంపూర్ణస్వరూపము; కావునే వేదాధ్యయనము సక్రమముగ చేయుటయు తరచుయని "అధ్యయనం తపః" అని తితిరీయోపనిషత్సాక్ష్యమువలన తెలియగలము.

ఏ కాలమునందును నూతన విషయము బోధించుచు అనాది శ్యాశ్వతమైనదే వేదము "వాదేశము వందవతరించినది, మూఢుము లీసూతనము అనుకొన్న వస్తువు అనుభవించినవే" అనివల్కుచు వేగేశ్వరుడు ప్రపంచమున తిరుగు భాగ్యము భారతీయులకు దక్కినది. ఈ భాగ్యమును ఎవ్వరును చేజారవిడుచుట కలలోకూడ కోరరు. వేదమును నిది పంపారి మహాజలధి మథన మంథరము! తేజోగోళము కు విష్ణుపథము! విజ్ఞానగంగా ప్రవంతి! విష్ణుపాదము! పుణ్యకర్మకు భూమి! విశ్వమూర్తికి ప్రాణశక్తి! శబ్దరత్నములఖని! భారతదేశ మర్యాదకు పట్టుకొమ్మ! వర మాత్మకు సౌధము!

పదార్థస్వత్వమును త్రికాలా బాధ్యమగు లోధించుటయే శబ్దమునందు దర్శనము అక్షరమగు తర్కము యోగముకాదు. వేదము ప్రమాణముగా ప్రవర్తించు ప్రతివాక్యము ప్రమాణ వదమందుకొనును. కనుకనే పారమార్థిక విషయమును గూర్చి చెప్పునపుడు

"అచార్యోంతేవాసిన మనుశాస్తే" (తైత్తిరీయోపనిషత్) సద్గురువు తన శిష్యుని వేదము పల్కుమార్గము నను సరించి శాసించును; అని పల్కినది. ప్రమాణానుసరణము లేని స్వేచ్ఛావాదము ప్రపంచ శాంతికే భంగము కూర్చును!

యజుర్వేదము

యజుస్సులు మొదట పరమేశ్వర నిశ్వాసములైనవి. పిమ్మట మహాత్తరమైన శబ్దరాశిని అధ్యయనము చేయుట అపార్థమగుటచే అవి నాలుగు భాగములుగా వ్యాసమహర్షిచే విభజింపబడెను; కనుకనే పరాశరాత్మజునకు వేదవ్యాసుడను పేరువచ్చెను! విస్తృతభాగములకు ఋక్కు, యజుస్సుసామ అథర్వణము అనునామములు వేదోక్తముగనే యిం రూపములను ధరించి భుజించిరి! అవి విశ్వకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను! అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

తైత్తిరీయ వాజసనేయ శాఖలు కొంతవరకు ఒకటిగనే నున్నప్పటికీ కొంచెము భేదమున్నను సైద్ధాంతికమే! ఇవి నుండి మంత్రములను తుల్యమే! యుండును! బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు మంత్రములకు అర్థవివరణములు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

వాజసనేయ శుక్ల యజుర్వేద సంహితలో 1990 మంత్రములున్నవి. అన్ని అక్షరమంత్రములు. ఈ రెండింటిలో నున్న నాలుగురెట్లు మంత్రములు బ్రాహ్మణములందుకలవు. శుక్ల యజుర్వేదములో యజ్ఞక్రియలు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

ఋగ్వేదము

ఋగ్వేదమ మంత్రములు—ఛందోబద్ధమైనవి. అక్షరాపదవ్యవస్థయిండును ఇట్టి ఛందస్సులు సూక్తములను పేరున వరమేశ్వర సుతిపరముగా నుండును. ఇవి మండలములు అనుపేరున విభజింపబడిన 10 భాగములలో 1028 సూక్తములున్నవి. బ్రహ్మాండసృష్టి రహస్యములనేక సూక్తములలోనున్నవి. ఋగ్వేదమున 53 విధముల ఛందస్సులును, 295 ఋషుల నామములను 95 దేవతల యొక్క నామములను, శ్రుతులములగును! ఇందును సామాజిక, వైజ్ఞానిక ధార్మిక యాజ్ఞిక విశేషము లీవేదమున కలవు! ఋగ్వేదమునందలి నాసదీయ సూక్తము, పురుషసూక్తము అనునవి ముఖ్యముగా సకలదేవ పూజలయందు పఠింపబడును సర్వపండిత ప్రశంసితములైనవి మంత్రములు. బ్రాహ్మణములు ఆరణ్యకములనునవి యజుర్వేదమునందువలె ఋగ్వేదమునందును ఉన్నవి. బ్రాహ్మణ మనగా మంత్రము, ఉపనిషత్తులు భాగము! ఇది యజ్ఞమునందు మంత్రములను పరోగించు విధమునుస్పష్టము చేయును! ఇతిహాసకములకు నకథలు అనేకములున్నవి

ఋగ్వేదమునందు ఐతరేయ బ్రాహ్మణము అనియు కౌషీతకీ (శాంఖాయన) బ్రాహ్మణమనియునున్నవి! ఐతరేయ బ్రాహ్మణమున 40 అధ్యాయములును, 8 సంచికలును ఉన్నవి! కౌషీతకీ బ్రాహ్మణమున 30 అధ్యాయములు.

అరణ్యకములయందు అరణ్యములనివసించుచు తపస్సుచేయు ఋషిపుంగవులు బ్రహ్మవిద్యను అభ్యసించి పరమాత్మను గూర్చి చేసిన విచారములును ఉపాస్యోదయ సమాలోచనములు అనేకమున్నవి! వీటినిగూర్చి ఐతరేయారణ్యకము కౌషీతకీ క్యారణ్యకము తెలుపును! ఆశ్వలాయన సాంఖ్యాయన సూత్రములు 10 మండలములలో నున్నటు చెప్పబడును. ఐతరేయారణ్యకమునకు ఇది చెప్పబడినది! సాంఖ్యాయనము 8 అధ్యాయములు గలవి చెప్పబడినవి!

ఉపనిషత్తులు అనునవి అధ్యయనము చేయుటకు భేదములు పదహారుమంది శాఖల్యుడు (విదగ్ధుడను మూడవ పేరుగల) ఋషియును, ఇతనికి వాల్మీకి బ్రాహ్మణ్యవ్యుడను ఋషియు ప్రవర్తించినవి!

సూత్రములు అశ్వలాయన ఋషి రచించినవి 12 అధ్యాయములు

శాంఖ్యాయనుడు రచించినవి 48 అధ్యాయములు ఈ యిరువురు గృహ్య సూత్రములను పాలించి!

పాలితశాఖలు కౌషీతకీ సూత్రములు 6 కాండలు 6 పటలములు 108 కండికలు కలిగియున్నవి.

అథర్వవేదము ఉపవేదము కంటే ప్రతి తిత్తిరులు పిపాసనిర్మాణములు పాలపాలితరచనలు పదర్థోత్పత్తి నిశేషములు, వ్యాపారములు, వంపదలు కూర్మ పురాణవాక్యము ఆమ్నాయ ముగుకు పరత్వముచే అంగీకరించెను! ప్రతి వేదమునందును యజ్ఞములు, కరవములు, కర్మ ఫలములు మొదలగునవి క్రియా పరములుగాను, మరియు ఉపాస్యోపాసకశేదములు దేవతానుగ్రహ ప్రాప్తికొరకై అనుసరించదగిన నియమములు, సగుణ పరమేశ్వర దర్శన సాధనములు మొదలైనవి ఉపనిషత్తులు మరియు ప్రపంచమునకు కారణమేమి? ఉన్నము లెట్లు వచ్చెను? సత్యమైనదేమి? జ్ఞాతయెవ్వరు? గమ్యమేమి? ఈ మొదలైన జ్ఞానబోధన పరమగు మూడు రూపములున్నవి.

పైన చెప్పబడిన విషయములన్నియు మంత్ర రూపము, బ్రాహ్మణ రూపము, ఆరణ్యక రూపము అను మూడు రూపములు కలిగి వేదము బోధించుచున్నది.

యజుర్వేదము పాణినియమముగల చందస్సుగాని, ప్రగీతిసాంకల్యయస్సు ఈ రెండుమాగాక స్వరసంస్కారము కలిగి వచోరూపమైనది. శుక్ల యజుస్సు కృష్ణ యజుస్సు అని రెండువిధములు.

శుక్ల యజుస్సులో, కాణ్వ మాధ్యందిన, జాబాల బుధేయ మొదలైనవి 15 శాఖలున్నవి! శాఖాన్నామములు అధ్యయనము చేసిన ఋషి యొక్కగాని అధ్యయనము చేయబడు శ్రుతి యందలి విషయము యొక్కగాని నామము మూలముగా ఏర్పడినవి! వీటిని వాజసనేయ శాఖలని కూడ అందురు! వేదము లయందు ఋషులు నామములనవి! ఆవానిముల తరువాత ధరించినవారు కొందరు ఋషులైరి! కనుక ఋషుల యొక్క నామములను పట్టి వేదశాల నిరయము చేయు మార్గము సరియైనది కాదు! ప్రళయ ముగుసు ముందు న్న ప్రపంచమునుకూడ వేదము వర్ణించినది! "శబ్దార్థ ఆకాశ సంభూతః ఆకాశాద్వాయుః" ఈ మొదలైన సృష్టి విషయము చెప్పుటకు మానవసృష్టి అప్పటికి జరగలేదు! ఏఋషి వాటిని చెప్పగలడు! అయా ఋషులనామములతో కూడ ఋషులకు ఉపమ, లో వేదము శ్రుతిమే వారలెవేదము నధ్యయన మొర్చిరి! గురుశిష్య పరంపరగా వేదము విసుగుగ అధ్యయనము చయుట ఇప్పటికి భారతదేశమున జరుగుచునేయున్నది.

ఇందు మంత్రములు బ్రాహ్మణములను వేదశబ్దితములని అవ్వనంద వచనము! సాయిన మహర్షి మొదలగువారు సంహితలను గూడ ఆమ్నాయముగనంగీకరించిరి.

వాజసనేయ శుక్ల యజుర్వేద సంహితలో 1990 మంత్రములున్నవి! అన్ని అక్షరమంత్రములు. ఈ రెండింటి కన్న నాలుగురెట్లు మంత్రములు బ్రాహ్మణములందుకలవు! శుక్ల యజుర్వేదములో యజ్ఞక్రియలు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

తైత్తిరీయ వాజసనేయ శాఖలు కొంతవరకు ఒకటిగనే నున్నప్పటికీ కొంచెము భేదమున్నను సైద్ధాంతికమే! ఇవి నుండి మంత్రములను తుల్యమే! యుండును! బ్రాహ్మణములు ఆరణ్యకములు ఉపనిషత్తులు మంత్రములకు అర్థవివరణములు అధ్యాయములు 89 యును ఖిలాధ్యాయ మొదటియ కలిపి 40 అధ్యాయములున్నవి.

కృష్ణ యజుర్వేదమునకు తైత్తిరీయ సంహితయనియు పేరువచ్చినది. ఇందు కాండ, కవిష్ఠకా, మైత్రాయణి, తైత్తిరీయములను 4 శాఖలున్నవి.

కఠ

వ్యాసశిష్యుడగువైశంపాయనుడు శిష్యులకు వేదమును చెప్పెను; యాజ్ఞవల్క్యుడు ఒకశిష్యుడు; ఏదో కారణమున వైశంపాయనునకు కోపమువచ్చి యాజ్ఞవల్క్యునితో నాచదివ చెప్పకొనిన వేదములను విడిచిపెట్టు!" అనెను; యాజ్ఞవల్క్యుడుచేయనదలే! గురువు ఆజ్ఞ కొప్పున వేదములను రూపుమాపు కల్పించి వదనమును వేసెను; వైశంపాయనుడు తక్కిన శిష్యులను పిల్చి "ఆవేదములను భుజింపుడు!" అని యాజ్ఞాపింపగా వారు తిత్తిరిపిట్ట రూపములను ధరించి భుజించిరి! అవి విచ్ఛిన్నకృతదోషము కారణమున నల్లని (కృష్ణ) వర్ణమున నుండెను! అంటట యాజ్ఞవల్క్యుడు దుఃఖించి సూర్యోపాసన మొనర్చి తత్ఫలితమ శుక్ల యజుస్సులను పొందెను. అవి ఆయని తన శిష్యులకు బోధించెను! వాజసని కుమారులు అధ్యయనము చేసి వాటినామము "వాజసనేయసంహిత" అనబడెను. యాజ్ఞవల్క్యుని శిష్యులలో అనేకమంది యున్నను పదిలదిన వంతర్తి ఈశ్వరానుగ్రహము పొందినవారగుటచే ఆతని పేరుతో వెలసిన సూర్యుడను శాఖ ఇప్పటికి మిథిలి యుపదేశమై ప్రచలనముగనున్నది.

శాపగ్రస్తుడు రఘుపతి

(శివ పేజీ తరువాయి)

చేతులతోనూ ఆ ప్యాయంగా ఎత్తుకున్నాడు. ముద్దుపెట్టుకున్నాడు

"నా అదృష్టదేవతవు, బంగారు బొమ్మవు" అని ఏవేవో పదాలు వల్లించుచు ఆలోపల ఇందిర వచ్చింది

పత్రాలనీ ఒక్కొక్కటీతీసిచూశాడు అతనికి కాళ్ళు గాలిలాడినంది. అందులో విజి పేరుతో కొన్ని పత్రాలే లేవు! ఇంకోసారి తనిఖీచేయగా చూశాడు అక్కడా లా పడే ఉన్నయ్. విజి పేరుతో కొన్నదిలేదు!!

"అమ్మో నాకంటేముందు నీకు విషయం తెలిసిందన్నమాట నేనునిన్ను అడిపి చాలనుకోవచ్చే నన్నే పడిపోశావు సుమా" అన్నాడు రఘుపతి. అతని ధోరణి ఏమిఅర్థంకాలేదుఇందిరకు

ఏమండీ మీరు చెబుతున్నది కాస్త వివరంగా చెప్పండి" అమాయకంగా బ్రతిమాలింది

పరేగాని ఇదుగో ఇంటి విజి పేరుతో కొన్న పత్రాన్ని తీసి ఎక్కడదాచావు?" అంటూ అడ్డాడు, అటువంటి నవ్వును ఇందిరనుంచి ఎదురుచూస్తూ, కాని అవిడ నవ్వలేదు. ఏమి తోచకలేదు ఉంది. ఇందిర శిలి అయి ఉండిపోయింది.

"నేను అవిశ్వాసిని అసలు తారకకైనా లేదండి" ప్రతిధ్వని పుట్టేట్టు గట్టిగా చెప్పింది!

రఘుపతి ఏదో ఆలోచనలో పడినవాడు, వాలుకుర్చీపైన కుప్పగా కూలిపోయాడు. తనని గుండెలోడిక్కొట్టి ఇంజన్లు పనుగేతిని....

....ఒకరోజు విజికి జబ్బుచేసింది.... రతిలో-చిల్లిగవ్వకూడా లేదు....ఒక ఇంజక్షన్ వేయించడంకోసం విజి పేరుతో పత్రాన్ని అమ్మవలసిందని తానే తీసి ఒక పరిగిసవాడికి రెండు రూపాయలకు బ్రతిమాలగా అమ్మేశాడు .. ... !

"అదృష్టం పోయింది ఇందిరా" అంతకుపైన రఘుపతి మాట్లాడలేదు.

ఇందిరకు అసలు ఏమీ బోధిగా అర్థంకాలేదు. మాడిపోయిన భర్త ముఖంలోచూస్తూ బొమ్మ బొమ్మలాగా నిలబడిపోయింది!

ఇంటిలో ఎక్కడో ఒక మూలనించి విజి పడుపు రఘుపతి దీనస్థితి పరిహాస్యంలా వినిపించింది!!

దండనీతి వర్ణాశ్రమవిశేషములు వర్ణింపబడినవి!

సామవేదము

ఋగ్వేదమంత్రములును, యజుర్వేద మంత్రములు సామవేదమునందును పాటముతోనున్న ఋక్కులకు ఆర్చికలయు, యజుస్సులకు స్తోత్రములనియును సంజ్ఞలు. కొందరు ఋక్కులు గాకయున్న గీతి సాధకశబ్దములన్నియు సామములందును స్తోత్రయనునిది వరవచ్చు, వాక్యరూపములనుండును సామపాదర్థములగు యజ్ఞముల యందు ఉద్గాతలు సామము గానముచేయుదురు. గాన సంబంధమైన మంత్రములు సామ సంహితలయందుకలవు. కౌతుమ, జైమినీయ, రాణాయణీయశాఖలుమూడును గానయోగ్యమంత్రములు చెప్పునవే! కౌతుమశాఖ ఉత్తరభారతమునందును రాణాయణీయశాఖ దక్షిణ భారతమునందును ప్రసిద్ధముగనుండెను! సామవేదమున సహస్రశాఖలున్నవనుమాటయే కాని 13శాఖలే ప్రసిద్ధముగనున్నవి!

రాణాయణీయ సంహితయనునది. రాణాయణీయ, శాఖపణీయ కౌతుమ గౌతమ జైమినీయనామములతో 9 విధములు! రాణాయణీయ సంహితయందు పూర్వార్చిక, ఉత్తరార్చికయను రెండు భాగములున్నవి! పూర్వార్చికలో గ్రామగేయగానము, అరణ్యగానము అనునవియు! ఉత్తరార్చికయందు ఊహాగానము ఊహ్యగానము అనునవియుండున్నవి

ఋగ్యజుర్వేదాధ్యయన వేదములలో శబ్దోచారణమునకు ప్రాధాన్యతనిచ్చి పరిమితికలదు! సామమునకు అధికమాత్రాకాలముకూడ శబ్దములందుకలదు! రాణాయణీయ సంహితలోని మంత్రములయందు దేవతలను స్తుతించుసామమును సుందరుని, శాంత, గృహస్థాయనూతములను ప్రాతిశాఖ్యములను భిన్నములుగా నుండును! మంత్రములు సమానములే!

ఆర్చిక గ్రంథములలో, ఛందస్ఆర్చిక, ఆరణ్యాత్మిక, ఉత్తరార్చిక అను విభాగములుండును! సామ సంహితలోనిదే ఆరణ్యకము! బ్రాహ్మణములలో షడ్వింశ సామవిధాన, ఆర్షేయ, దేవతాధ్యాయ మంత్రబ్రాహ్మణములు కొన్నియున్నను, పంచవింశతి బ్రాహ్మణమను పేరుతోనున్న తాండ్య బ్రాహ్మణమే పరిపదిచెందినది! మంత్ర బ్రాహ్మణము ఛాందోగ్యోపనిషత్తు ఇవి ఇవోపనిషత్తులనబడు నవి!

సూత్రములు:- వేళ్ళలాట్యాయన ద్రాహ్యు- అనువద అనుస్తోత్రి భ్రమదు రుసవి 16ఉన్నవి!

గృహ్యసూత్రములు:- గోభిల కర్మ ప్రదీప ముఖ్యములు 4 ఉన్నవి! మిగిలినవి తాండ్య పరిశిష్టములేయనవన్నుకు

గాంధర్వ వేదము

ఇది సామవేదమునందు పలికినపవేదము సామవేదమునకు సంబంధించిన వార్థేయశాఖ నీకి మూలము! దీని యందు ధ్వన్యాత్మక శబ్దమ ఉద్భవము శబ్దోత్పత్తి వికోత్పత్తి స్వరసంయోగము. స్వరభేదములు వ్యంజకభేదములు, స్వరాల సంయోగము, స్వరాత్మకతలు గాన మూర్ఛనా నియమములు తాళ నియమములు పిత్యాయము మొదలగు అంశములు వర్ణింపబడి లక్షణముతోనున్నవని ప్రతీతి.

కథానిక

అతడొక కళాకారుడు. పేరురవీంద్ర ఇరువదియైదు వసంతములు నిండని ఆ కళారాధకుని చిత్రములను చూచిన వారు అతని గొప్ప భవిష్యత్తు నూహించే వారు.

మృణాలిని అపురూప సౌందర్యవతి. కాని అతడు పూహా సుందరిగాడు లీలా మాత్రముగా విహరించుచున్న అతని కళాపిపాసకు ఆకృతి నిచ్చిన ప్రత్యక్ష సుందరి. "మృణాలిని తన జీవితములో ప్రవేశించనిచో తన కళకు పరిపూర్ణత లభించదేదా!"యని అతడే సందేహించే వాడు. ఆమె సాన్నిధ్యములో అతని కళాప్రవాహము విరవళ్ళు తొక్కేది

మృణాలిని రవీంద్రులు దంపతులయ్యాక, తీరికగా తనువేసిన చిత్రాలు ఆమెకు చూపించాడు రవీంద్ర.

"అబ్బ! ఇంత చక్కగా చిత్రాలు గీస్తావం కోలేదండీ" ఆశ్చర్య పోతూ భర్తను అభినందించింది మృణాలిని.

"మీరు కృషిచేస్తే ఇంకాపైకి రాగలరండీ"అంటూ ఒక్కొక్కప్పుడు ప్రోత్సహించేది

భార్యప్రోత్సాహం, చిత్రలేఖనంపై అతడికుండే అభిలాష అతనికి మరింత బలాన్ని ఉత్తేజాన్ని కలిగించింది కాని పోషించుకూడామాలి ఇరభర్త బొమ్మలు గీయడంలో మునిగి పోతూంటే సమీపి చెక్కుచెదరకుండ విసుగూ, విరామం లేకుండా ఎంతో సంతోషంగా చిత్రాలు చకచకా గీచేస్తుంటాడు అతడు గీసిన ప్రతి గీతా ఒక చిత్రమే!

భర్త వైపే చూస్తున్న మృణాలిని వెంటనే అతని పరిస్థితి అవగాహన చేసుకుని నవ్వుతునేది నీరసంగా.

"ఆలే కళారాధకులకు. సామాన్యులకు ఉండేతేడా. చిత్రాల్ని జీవితాలతో పోల్చి చూచి భ్రమపడక స్థూలంగా పరిశీలించి కళయొక్క వాస్తవిక రూపాన్ని కనుగొనగల్గుతారు ఏమానవుడైనా

"విధాత' జీవించడానికి నిర్ణయించాడో అవే వాళ్ళదృష్టిలో సౌందర్యజనితాలు జీవితాల్ని గాక సౌందర్యాన్ని ఆరాధించేది చిత్రకారుడు"అనుకుంది. ఆమాటలు ఆమె, హృదయంలో అనుకున్నా అవి పదే పదే ప్రతిధ్వనించి నిండిన హృదయంలో నుండి పొంగిపొర్లాయి. మృణాలిని కళ్లు తుడుచుకుంటూ అతనికి చెప్తున్న చిత్రాలవైపే చూస్తూండేది

చిత్రలేఖనానికి ప్రాణాన్ని అర్పించే వాడు రవీంద్ర. ముందుముందు తమ ఓపెద్ద చిత్రకారుడు కావాలని అతని దృఢసంకల్పం ఆ సంకల్పంతోనే అంకితంగా కృషిచేసేవాడు. అతని దీక్ష, ఉన్నత ఆశయాలు చూస్తున్నప్పుడు మృణాలినికి ఒక్కొక్కప్పుడు ఆశ్చర్యం మరొక్కప్పుడు భయం కలుగుతుండేది రవీంద్ర ఒక్కొక్కప్పుడు బాహ్యాన్నే మర్చిపోయి కళారాధనలో మునిగి యితరులకు అర్థకాని అందరి ఆనందాన్ని ఆస్వాదిస్తున్నప్పుడు నిజంగా భయపడేది.

ఆరోజు రవీంద్ర మిత్రుడొకడు చిత్రకళా ప్రదర్శనకు ఒక చక్కని చిత్రం గీసి యివ్వమని అడిగాడు. కాగుంటే బహుమతి వస్తుందని ఆశపెట్టాడు నెల రోజులు గడువుంది కనుక సరేనన్నాడు రవీంద్ర

మృణాలిని దగ్గరికెళ్ళి యీ విషయం చెప్పాడు. ఆమె సంతోషించింది

"ఏ చిత్రం వేసావో తెలుసా?" చిరునవ్వుతో అడిగాడు రవీంద్ర.

"ఏ- వేస్తారేమిటి?" కళ్ళు చిత్రంగా తిప్పుతూ అందామె అమాయకంగా

"ఒక దేవతను ఒక దివ్యమూర్తిని-అందర్నీ తలదన్నిన సౌందర్యరాశిని!"

"ఊహించి గీస్తారా?"

"ఊహించి! ఎదురుగానే! వుందిగా దేవత" అన్నాడు నవ్వుతూ సిగ్గుపడింది మృణాలిని. "అబ్బ! మీకన్నీ వేళాకోళాలే' అంది చిన్నబుచ్చుకుని.

"నిజం నన్నమ్ముమ్మ."

"నేను బస్సులోనో బొమ్మగీస్తే."

రవీంద్ర బస్సులో నడ్డ తెల్పాడు ప్రతిమాలాడు. లాభం లేకపోయింది" అయితే నాకు కీర్తిరావటం నీకిష్టం లేదా?" అన్నాడు కొద్దిగా కోపమిశ్రిత స్వరంతో.

మాటలలో మాధుర్యము చేతలలో సరళత్వము ఉట్టిపడే ఆ అమాయకపు యువకునికి తన జీవితాన్నే అంకితము చేసింది. అతనికీ రీతి తనకు కీర్తికాదా? అలోచించి చివరికి అంగీకరించింది. అంతే కాదు. అతని అదుకు సమర్థుడేయని ఆమెకు నమ్మక కూడా కలిగింది

రవీంద్ర హుషారుగా బొర్డుసర్దాడు. బ్రష్‌లు కడిగి రంగులు కలపాడు

"అలా కాలీమీద కూర్చోమ్మన్నా!" అన్నాడు రవీంద్ర, మనుకుగా వచ్చి వెంటనే మీద కూర్చుంది. మృణాలిని. రవీంద్ర చెప్పకుండా ఆమెనలా చూస్తూ వుండిపోయాడు తదుపాటు ఆమె సమీపంలో ఉంటే,అతనికి కావ్యాలు ప్రపంచమేలేదు. "లోకములోని అందము సంతటినీ పోగుపోసి విధాత సృష్టించాడా ఆమెను!" అని అతనిఆశ్చర్యం. అందుకే మృణాలిని నిగ్గుపడుతున్నా ఆమేమీ గమనించకుండా తదేకంగా ఆమెవైపు చూస్తూన్నాడు

టి. భూమాదేవి

రవీంద్ర. ఆ రూపాన్ని అపురూపమైన అనుభవాలను అతీతముగా వీక్షించి సృష్టికి శ్రీకార్యాలనే సంకల్పం కలిగింది అతనికి

రవీంద్ర మృణాలిని చిత్రరచనను ప్రారంభించాడు. ముందు పెన్సిల్ స్కెచ్ గీశాడు. రాత్రంతా అలానే గడచిపోయింది. అతను కూర్చున్న చోటునుంచి లేవలేదు ఆమెకు అకలి వేస్తూంది పాపం. అతనికేమో ఆహారం అక్కర్లేదు. తదేకంగా తను గీస్తున్న చిత్రంవైపే చూస్తున్నాడు.

"ఏమండీ"

మౌనం

"ఏమండీ!"

"ఊ"

"నన్ను పూర్తిగా మర్చిపోయి చిత్రాన్నే చూస్తున్నాం" చిరునవ్వుతో సమాధానంచెప్పాడురవీంద్ర" మృణా! మనం నేడు వుంటాం, రేపు మరణిస్తాం. కాని ప్రవాహంలో యీ మానవ శరీరాలు ఎన్నో మార్పులుపొంది మరుక మట్టిలో కలిసిపోతాయి . అవాడు నీ అందాన్ని ఆరాధించేవరకు? నీ పేరు కూడా కాలగర్భములో కలిసిపోతుంది. కాని ఈ నీ ప్రతిరూపముచూడు! శతాబ్దములు గడు వచ్చు. ఇదిమాత్రం చెక్కు చెదరదు ఎప్పుడు, ఎవరు దీనిని చూసినా ఈ అందమునకు తొలి రుచేస్తారు. అందుకనే బుద్ధుడ ప్రాయమైన మానవ జీవితాలకన్నా జరామరణములేని యీ కళాఖండమునే ఆరాధించడం మంచిదేమో!" అంటూతదేకంగా చిత్రరువు అతన్ని చెక్కి

సజీవ సుందరి

మృణాలిని చిత్రంవైపే చూస్తూండిపోయాడు.

రవీంద్ర అలా చిత్రాన్నిచూస్తూ ఆనందానుభూతిని పొందుతూ, ఏ వస్తువ్ని నీరసలలోనో విహరిస్తున్నాడు. ఆ వాతావరణం ధాటికి మృణాలిని తట్టుకోలేకపోయింది. మెల్లగా అతన్ని సమీపించింది "ఏమండీ! ఇవాల్టికిచాలు, రోజు నంచెసి పడుకుందాం" "వీల్లేదు. చిత్రం పూర్తయ్యేవరకు కదలకూడదు."

ఆమె మనసున్ను గాయపడింది. దుఃఖాన్నాపుకోలేక పోయింది భర్తయొక్క లేఖనానికి ఎంతో జాలిపడింది.

'ఇలా ఇంకెన్ని రోజులు? లోలోపల చాలా బాధ పడింది. కార్య దీక్షతో క్షణాలునిమిషాలు,రోజులు, వారములు దొర్లిపోయాయి రవీంద్ర ప్రవర్తనలో మార్పేమీలేదు. పూర్తిగా చిత్రం గీయడలో తన్మైపోయాడు. ఏకళాహృదయాన్నయితేఆమె ప్రే

ఈవారం గ్రహఫలం

13-6-1965 నుండి 19-6-1965 వరకు

రచన: ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రాలజీ, చిక్కడపల్లి మెయిన్ రోడ్, హైదరాబాద్-20

మేషం

(అశ్వని, భరణి, కృత్తిక 1)

ఈవారం ఉత్తరార్ధభాగం మీకు అన్నివిధాల అత్యంత శుభఫలితాలను యివ్వగలదని ఆశించవచ్చును. ఎంత కాలంగానో తీరని సమస్యలై మిమ్ములను ఆందోళన పెట్టుచున్న మీ పనులన్నీ కార్యరూపంచాల్సి ఈవారాంతానికి పలప్రదమయి కాగలవు కాని ప్రథమార్ధభాగం మీ కేమాత్రం ఉత్సాహకరంగా ఉండదనే చెప్పాలి వస్తుంది. తలపని తలంపుగా పనులభారం పేర్చుడి ఎడతెరపి లేకుండా శ్రమపడవలసి రావటం, అనవసరపు ఖర్చులు గలిగి సర్దుబాటు కుదరక మీమనశ్శాంతికి కోల్పోగల పరిస్థితులు కలుగవచ్చును. వీటి మూలకంగా మీ ఆరోగ్యం గూడ లోపించగల వీలున్నది. మీ కుటుంబంలోని వ్యక్తులూ, బంధువులూ మిత్రులూ చేతకు మీ ఉత్సాహాన్ని, విజయాన్ని సాధించి పెట్టగలరు. వారాంతంలో వలుకుబడి గల వ్యక్తులతో పరిచయ మేర్పడటం వలన బాగా ఆనందంగా కాలం గడపటం జరగగలదు. పెద్ద మొత్తాలలో ధనలాభం పొందగల సూచనలుగూడా ఉన్నవి.

వృషభం

(కృత్తిక 2,3,4, రోహిణి మృగశిర 1,2)

ఈవారం అద్యంతభాగాలు మాత్రమే మీకు అన్నివిధాల అనుకూలంగా ఉండగలవు. బంధుమిత్రుల ఆగమనం వల్ల మీ కుటుంబ వాతావరణం వాతావరణంలో ఆహ్లాదకరంగా యుండి మీకు అత్యంత సుఖం ప్రసాదించగలదు. కాని వారం మధ్యభాగము మీ కేమాత్రము ప్రయోజనకారి గాదనే చెప్పాల్సి వస్తుంది. మీ వృత్తి వ్యాపారాదులలోనూ, మరి యితరములలోనూ ఏవో కొన్ని సమస్య లేర్పడటం సంభవించవచ్చును. ఆర్థిక వ్యవహారాలుగూడా పాడీగా సాగిపోతాయనటానికి అవకాశంలేదు హాత్తుగా అనుకొనని అనవసరపు ఖర్చులు గలగటం వాటిని సర్దుబాటు చేసుకోలేని పరిస్థితు లేర్పడటం, శారీరక మానసిక వ్యధకు గురికావటం తప్పనిసరిగా వచ్చును పై అధికారులలోనూ తోటి వారితోనూ కలహాకారణాలకు దిగకుండా జాగ్రత్తగా వ్యవహరించటం అవసరం కాగలదు. వారాంతభాగంలో మీ ఆర్థిక రంగంలోను, వృత్తివ్యాపారఉద్యోగాలలోను పరిస్థితులు అనుకూలంగా యుండి అభివృద్ధిని పొంది మీకు సర్వవిధాల సుఖసంతోషాలను కలుగజేయగలవు. కాని స్వేచ్ఛలేమను మీకులాభకారిగా నేరదు.

మిథునం

(మృగశిర 3,4 ఆర్ద్ర, పునర్వసు 123)

ఈవారం మీకుతలపెట్టే ప్రతిపనిలోనూ [illegible] కలుగుతుంది అని అనుకో[illegible] పరిస్థితులను [illegible] వ్యాపారాలలోనూ మీ [illegible] ఉద్యోగాలలోను అభి[illegible] అనందోత్సాహాలను [illegible] మనశ్శాంతంగాయుండి ఇబ్బంది [illegible] ధ్వనించి [illegible] గడచిపోగలదు, కాని [illegible] మీకన్నివిధాలా అనుకూల [illegible] వృత్తి వ్యాపారో[illegible] రామ గా పనిచేయ[illegible] మూలకంగాను, హఠాత్తుగలిగిన ఖర్చులభారంవల్ల శారీరకంగాను, మానసికంగాను బాధకు గురి[illegible] తప్పనిసరిగావచ్చును. ఏవో [illegible] లేదాభిప్రాయాలు తప్పనిసరి [illegible] ప్పటికీ మీ కుటుంబ వాతావరణం [illegible] తంగా చేయుండి [illegible] మీ బంధుమిత్రులు సహకా[illegible] కార్యక్రమాలలో అన్ని విధాలుగా [illegible] బాధోడుగాయుండి మీకు ఉత్సా[illegible] విజయాన్నికలుగజేయగలదు. [illegible] లేమను. కోర్టు వ్యవహారాలు విజయాన్ని గలుగజేయగల అవ[illegible] లేదు.

కర్కాటకం

(పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

[illegible] వృత్తి వ్యాపార ఉద్యోగాలు [illegible]తంగా అభివృద్ధి పొంది ఈ[illegible]రం మధ్యభాగంలో మీకత్యంత అనుకూ[illegible]న్ని పొందజేయగలవు అత్యధికంగా [illegible]మాత్రము యిబ్బంది పడవలసిన [illegible]నరమే ఉండదని చెప్పవచ్చును. మీ [illegible]టుంబ వాతావరణం ప్రశాంతంగా [illegible]మండి మీకు సుఖాన్ని కలుగజేయగ[illegible]దు. స్వేచ్ఛలేమనూ కోర్టు వ్యవహారాలు మీకే అనుకూలంగా ఉండగలవని చెప్పవచ్చును. మీకంత అనుకూలంగా, పరోపకారంగా ఉండవనే చెప్పాల్సి వస్తుంది మీ ఆరోగ్యం విషయంలోనూ, మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం విషయంలోనూ జాగ్రత్త పడటమే అవసరమే కాగలదు. మీ ముఖ్యమిత్రులతోగాని బంధువులతోగాని భేదాభిప్రాయాలేర్పడి మీ మనశ్శాంతికి భంగం కలుగగల సూచనలున్నవి. సౌఖ్యమైనంత వరకు వివాదాలకు దారితీయగల పరిస్థితులు కలుగకుండా జాగ్రతపడటం మంచిది.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1)

ఈవారం పూర్వార్ధ భాగంకన్న ఉత్తరార్ధ భాగం మీ కత్యంతోపయోగకారిగా ఉండగలదు అనటం నిస్సందేహము. మీ వృత్తివ్యాపారోద్యోగాలలో సత్ఫలితాభివృద్ధినిపొంది సంతృప్తి పొందగలరు ఆర్థికంగా అదాయం అధికంగా కలుగుచుండి అన్నివిధాల అలోచించుకోవలసిన అవసరం లేకుండానే గడచిపోగలదు. ఉద్యోగాలలోనున్నవారు ప్రమోషన్లు పొందగల సావకాశం ఉన్నది. గృహావసరాలకుగాని వ్యాపారార్థంగాని విలువైన వస్తువులు కొనటం ఈ వారం జరగవచ్చును. వారాంతంలో బంధుమిత్రులతో సరో విహార యాత్ర జేయగల అవకాశం ఉన్నది. కాని ప్రథమార్ధంలో మీ కుటుంబంలోని వ్యక్తులతో గృహ సంబంధ ముఖ్య విషయాలపై అభిప్రాయ భేదాలు కలిగి మీ మనశ్శాంతికి భంగం కలుగగల సూచనలున్నవి ఆర్థిక విషయాలలోకూడా అనవసరపు ఖర్చులకు గురి కావలసి రావచ్చును. మీ ఆరోగ్యంలో కొంత లోపం ఏర్పడ గలదు కాబట్టి తగు శ్రద్ధ తీసికోటం అవసరం కాగలదు. స్వేచ్ఛలేమనూ కోర్టు వ్యవహారాలు, వారాంతంలో లాభాన్ని చేకూర్చ గలవు.

కన్య

(ఉత్తర 2,3,4 హస్త, చిత్త 1 2)

గడచినవారాంతంకన్న ఈ వారం సర్వవిధాల శ్రేయోదాయకంగా ఉండగలదని చెప్పవచ్చును ఆర్థికంగా మీరేమ శ్రమ ఆలోచించుకోవలసిన అవసరం లేకుండానే గడచిపోగలదు. మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలలో మీ ప్రయత్నాలు సంపూర్ణ ఫలవంతములె విజయం పొందగలవనవచ్చును. మీ కుటుంబ వాతావరణం అనుకూలాదాయకంగా ఉండి మీకు అన్నివిధాల ఉత్సాహంగాను, సంతృప్తికరంగానూ ఉండగలదు ఈవారం మధ్యభాగంలో మాత్రం అన్ని విషయాలలోనూ అప్రమత్తులై జాగ్రత్త పడటం మంచిది అనూయాపరులు కొందరు మీ అభివృద్ధికి ఆటంకం కలుగజేయగల వీలున్నది. కాని మీ బంధువులు, మిత్రులు మీకార్యక్రమాలలో సంపూర్ణ సహకారాన్నిచ్చి మీకు విజయాన్ని సాధించి పెట్టగలరు ప్రయాణాలలోనూ, యుద్ధప్రమాదాలవల్లను ప్రమాదం కలుగకుండా జాగ్రత్త పడుకోవటం అవసరం కాగలదు. మీ ఆరోగ్య, మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం తృప్తికరంగానే ఉండగలదు. కోర్టు వ్యవహారాలు, స్వేచ్ఛలేమను ఈవారం సంపూర్ణ ఫలవంతం కావేవు

తుల

(చిత్త 3,4 స్వాతి విశాఖ 123)

సాధారణంగా ఈవారం అంతా గూడా మీకు అనుకూలంగానే చెప్పాల్సి వస్తుంది. మీ దైనందిన కార్యక్రమాలు సహితం సక్రమంగా సాగిపోతాయనటానికి వీలులేదు అయినా వారం మధ్య భాగంలో రెండురోజులు మీకత్యంతోపయోగకరముగా యుండగలవు. మీవృత్తి వ్యాపారోద్యోగాలలోగాని ఆర్థిక విషయాలలోగాని తగు మార్పులు అభివృద్ధిని సూచించి మీకు అనందోత్సాహాలను కలుగజేయగలవు. కోర్టు వ్యవహారాలు, స్వేచ్ఛలేమను ఈ రెండురోజులలోమినహా మిగతారోజులు మీకేమాత్రము లాభకారిగానేరవు. మీ కుటుంబంలోగూడా గృహవిషయాలపై భేదాభిప్రాయాలేర్పడి మీ మనశ్శాంతుకు లోపంగలుగగల సూచనలున్నవి ఇతరుల బాధ్యతలు అనవసరంగామీపైన వేసుకొని వృథాగా శ్రమపడవలసి రావచ్చును. మీపై అధికారులతోగాని తోటివారితోగాని వ్యవహరించేటప్పుడు జాగ్రత్తగా వ్యవహరించటం మంచిది. మీ బంధువులు మిత్రులు సహితం మీకు మీ అవసరాలలో సహకరించలేకపోవటంచేత మీ మనస్సు సంకటపడవలసి రావచ్చును ఏమైనా ఈవారం మీ నిత్యకృత్యములలోపే సమస్యలు అనుకార్యక్రమాలు తలపెట్టకుండా గడపటం మంచిది. మీ ఆరోగ్యం మీ పిల్లల ఆరోగ్యం సంతృప్తికరంగా ఉండగలందులకై శ్రద్ధ చూపటం అవసరం కాగలదు.

వృశ్చికం

(విశాఖ 4, అనూరాధ జ్యేష్ఠ)

మొత్తముమీద ఈ వారం చెప్పుకోతగ్గంతగాలాభపోయినా కొంతవరకైనా మీకు శుభప్రదంగా ఉండగలదని ఆశించవచ్చును మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు అభివృద్ధిని సూచించలేకపోయినప్పటికిన్ని యథాస్థితిని మాత్రముకొనసాగి పోగలవు మీ గృహ విషయాలలో ఏలాంటిహెచ్చుతగ్గులు లేకుండా మీ కుటుంబంలోని వ్యక్తుల సహాయ సహకారాలనందిన ఆనందంగా గడపగలరని చెప్పవచ్చును. కోర్టు వ్యవహారాలు స్వేచ్ఛలేమను మీకు విజయాన్ని చేకూర్చజాలవు పోవచ్చును. ఆర్థిక వ్యవహారాలు అత్యంత లాభప్రదమవటానికి వీల్లేదు. కాని కార్యవ్యవహారాలకు లోటు పడకుండా ఏదో విధంగా కాలం గడచి పోగలవు. వారాంతంలో బంధుమిత్రులు సమీపంగా కాలం వెళ్ళబుచ్చగల అవకాశం ఉంది. వారాంతంలో మీవృత్తి ధర్మంలో ఏమైన కారణం ఏర్పడటం మీ శత్రువర్గంవారు మీ ప్రయత్నాలలో అటంకాలు కలుగజేయటంవల్ల మీకు [illegible] శారీరక శ్రమకలిగి చికాకు పడగల పరిస్థితులు కలుగగల అవకాశం ఉన్నదని చెప్పవచ్చును. కాని విజయం మీ పరంగానే ఉండగలదని నిస్సంశయంగా నమ్మవచ్చును మీ కుటుంబంలో వ్యక్తుల మీఆరోగ్యం మీఆరోగ్యంభంగంకలుగకుండాజాగ్రత్త పడటం అవసరం కాగలదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

మీ ఆశయసిద్ధికై మీరు నిర్వహించే ప్రతిపనిలోను విరామం లేకుండా శ్రమపడవలసి రావటం, తుదకు ఆశించిన మేరకు ఫలితం ప్రాప్తించ పోవటం మూలంగా ఎంతో నిరాశచెందగల పరిస్థితులు ఈ వారం కలుగ వచ్చును. అయినా చిత్తస్థైర్యంతో నిరుత్సాహపడకుండా ముందుకు సాగిపోగలిగితే భవిష్యత్తు ప్రయోజనకారి కాగలదు ఆర్థికంగా ఆదాయం తృప్తికరంగానే యున్నప్పటికి ఖర్చులభారం పెరగటం వల్ల కొంత చిక్కుపడగలిగిరావచ్చును మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు యిధాస్థితి కొనసాగిపోగలవు. స్వేచ్ఛలేమన్, కోర్టువ్యవహారాలు మరోవారానికి వాయిదావేసుకోవటం మంచిది కాగలదు మీ కుటుంబంలోని వ్యక్తులలో కొన్నిగృహసంబంధం ముఖ్య విషయాలలో అభిప్రాయభేదాలేర్పడ మీ మనశ్శాంతికి భంగం కలుగవచ్చును. మీపై అధికారులతోగాని, బంధు మిత్రులతోగాని వ్యవహరించేటప్పుడు జాగరూకులై అభిప్రాయభేదాలకు అవకాశం లేకుండా మెలగటం అవసరం గాగలదు. ఈవారం మధ్యంలో ఉద్యోగ వ్యాపారావసరాలవల్లగాని గృహావసరంపై గాని ప్రయోజనంలేని ప్రయాణం కలిగి శ్రమపడటం తప్పనిసరిగావచ్చును మీఆరోగ్యం, మీకుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం తృప్తికరంగానే ఉండగల వీలున్నది.

మకరం

(ఉత్తరాషాఢ 2 3 4 శ్రవణంధనిష్ఠ 1,2)

మీ వృత్తి వ్యాపార ఉద్యోగాలు ఈ వారంలో సత్వర పురోభివృద్ధిని పొంది మీకెంతో ఆనందాన్ని అందజేయగలవు మీ ప్రయత్నాలలో మీరు చూపే నిపుణత మీ శ్రమపై అధికారుల దృష్టి పొంది వారి మన్ననలను పొందగల సావకాశం ఉన్నది. రాబడి సమృద్ధిగాయుండి మీ కేలాంటి ఇబ్బంది లేకుండానే గడచి పోగలదు వారం మధ్యంలో స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు లాభప్రదంగా యుండగలవు. కాని మీ కుటుంబంలోని వ్యక్తులతో గృహ విషయాలలో అభిప్రాయ భేదాలేర్పడి మీ మనస్సు వ్యథ పడగల సూచనలున్నవి మీపై అధికారులతోగాని, తోటివారితోగాని వ్యవహరించే టప్పుడు జాగ్రత్తగా మెలగటం అవసరం కాగలదు. మీ బంధువులు మిత్రులు మీకు సలహాదారులు అన్ని విషయాలలోనూ చేయూతనిచ్చి మీకు విజయం చేకూర్చి సంతోషాన్నికలుగజేయగలరు. మీ ఆరోగ్యం మీ కుటుంబంలోని వ్యక్తుల ఆరోగ్యం సంతృప్తికరంగానే ఉండగలదు

కుంభం

(ధనిష్ఠ 3 4. శతభిషం. పూర్వాభాద్ర 1, 2 3)

ఆర్థిక విషయాలలో ఈ వారం చాలా భాగం సంతృప్తికరంగానే ఉండగలదు. ఎప్పటికన్నుడు ఏదో విధంగా డబ్బు మీచేతి కందుతూండటం మీచేత మీ నిత్యకృత్యాలలో ఏలా టియిబ్బంది పడవలసిన అవసరం లేకుండానే గడచి పోగలదు మీ వృత్తి వ్యాపారోద్యోగాలు సత్వర పురోభివృద్ధి పొంది మీకు లాభం చేకూర్చ జాలక పోయినప్పటికిన్ని యథాస్థితి కొనసాగక పోగలవనటం నిస్సందేహము అయితేనూతన కార్యాలకై ఈ వారంలో తలపెటకపోవటం మంచిది. కోర్టు వ్యవహారాలు, స్వేచ్ఛలేమనూ మీకే మాత్రము ప్రయోజనాన్ని కలుగజేయజాలవు మీ కుటుంబ వాతావరణం గూడా ఏవో కొన్ని గృహ సంబంధ చిక్కుపడ ప్రశాంతంగా యుండి మీకాలాన్ని కలుగజేయలేక పోగలదు అయినా వారం మధ్యంలో ప్రతికూలతతో స్నేహమేర్పడటం వారి సాంగత్యంలో కలనాడా కాలక్షేపం చేయగల వీలున్నది మీ పిల్లల ఆరోగ్య విషయంలో శ్రద్ధ వహించవలసిన అవసరం కలుగవచ్చును

మీనం

(పూర్వాభాద్ర 4 ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారంలో ఆద్యంత భాగాలు మినహా మిగతా రోజులు మీకు సర్వవిధాల శుభఫలితాలనే యివ్వగలవు ఆర్థిక విషయాలలో అభివృద్ధి ఏమీ కనబడకపోయినప్పటికిన్ని గృహావసరాలకు యిబ్బంది పడవలసిన అవసరం ఉండదనే చెప్పవచ్చును. మీ వృత్తి ఉద్యోగ వ్యాపారాలు సహితం యథారీతిని కొనసాగి పోగలవే కాని ప్రత్యేకాభివృద్ధిని సూచించనేరవు స్వేచ్ఛలేమను కోర్టు వ్యవహారాలు మీకు లాభకారిగా పోవచ్చును. మీ ఆరోగ్య విషయంలో కొంత లోపమేర్పడగల వీలున్నది అయినా మీపైనందిన కార్యక్రమాలలో ఏలాంటి ఆటంకాలు ఉండదు ధృఢంగా చెప్పవచ్చును. మీగృహ విషయాలలో ఎలాంటి ఒడుదుడుకులు లేకుండా చాలా ప్రశాంతంగా యుండి మీకు అన్ని విధాలుగా తోడుగాయుండగా ఉండగలదు మీ బంధుమిత్రులూ, మీకు అవసర సమయాలలో అండగా నిల్చి మీ కార్యక్రమాలను నిర్విఘ్నంగా కొనసాగించి మీకు తృప్తిని కలుగజేయగలరు.

మీ ప్రశ్నకు జవాబు

1 వై. ఎ. శ్రీనివాసరావు హైదరాబాదు 1966 లో అవుతుంది.
2. బి. ఆర్. హెచ్. రెడ్డి మెలారం 1968 లో
3. కె. ఎస్. రెడ్డి పటేల్ గూడ 1965 లోనే కాగలదు.
4. ఆర్ వీరయ్య కొల్చరమ్మపరీఫ అవకాశం ఉన్నది
5. కె. ప్రకాశ్ హైదరాబాదు: ప్యాసగుదువు.
6. పి. బుచ్చిరెడ్డి కొత్తపల్లి: నమ్మకంలేదు
7. యస్ యస్ సుబ్బయ్య కాచిగూడ నమ్మకంలేదు
8 పి. చంద్రశేఖర్ హైదరాబాద్: 1968 లో
9 యస్ సుబ్రహ్మణ్యం హైదరాబాద్ ప్యాసగుదువు
10 పి సత్యనారాయణ జడ్చర్ల పేట ప్యాసుకాగలవు.
11 ఎం రఘురాం జడ్చర్ల పేట: ప్యాసుకాగలవు
12 పి కోటయ్య మలక్ పేట: నమ్మకంలేదు
13. వి. యస్. రావు గద్వాల: 1965 లో
14 కె యస్ ప్రకాశ్ గద్వాల: 1968 లో ప్యాసగుదువు
15 పి చంద్రశేఖర్ జడ్చర్ల పేట 1970 లో
16 పి పాండు నిజామాబాదు 1967 లో
17 డి రాజిరెడ్డి కిష్టపుర నమ్మకం లేదు.

కూపను

పేరు	....	....	....	....
జననసలము. సమయము. తేదీ	....	....	....	....
ప్రశ్న ప్రాయుచున్న	....	....	....	....
సమయము. తేదీ	....	....	....	....
ప్రస్తుతపు వృత్తి, మరియు	....	....	....	....
చిరునామా	....	....	....	....
ప్రశ్న	....	....	....	....

(మీ జాతక చక్రము ఉన్నయెడల దీనితో జతపరచండి)

లక్షల మైళ్ల దూరానికి రేడియో ప్రసారాలు

మానవజాతి చరిత్రలో 20వ శతాబ్దం అతిప్రాముఖ్యమైన శకంగా నిలిచిపోతుంది ఈశతాబ్దంలో విజ్ఞానశాస్త్రం అపూర్వమైన విప్లవం వచ్చింది. ఉత్పత్తి శక్తులు ఇదివరకెన్నడూ లేనంతగా పెరిగాయి. అణు, భౌతికశాస్త్రం, రోదసీ విజ్ఞాన శాస్త్రమూ సాధించిన విజయాలతోబాటు రేడియోశాస్త్రం కూడా అద్భుతమైన విజయాలను సాధించింది. ఈరంగంలో మానవుడు కృషిప్రారంభించినది 19వశతాబ్దపుచివరిభాగంలో అయినప్పటికీ అందులో నిజంగా అద్భుతమైన విషయాలను సాధించింది గత 30ఏళ్ళలోనే రేడియోఇంజనీరింగులేక రేడియో ఎలెక్ట్రానిక్స్‌శాస్త్రం, నేటి వైజ్ఞానిక, సాంకేతిక ప్రగతిని నిర్ణయిస్తుందడం అతిశయోక్తి కాజాలదు.

గత లో ఈ రేడియో ఎలెక్ట్రానిక్స్ శాస్త్రం, టెలిగ్రాఫ్ టెలిఫోన్, ఫోటో టెలిగ్రాఫ్ వైర్‌లెస్‌వార్తా ప్రసారాలు రేడియో ప్రసార స్వీకరణకు మాత్రమే వినియోగింపబడేది. ఇటీవలి సంవత్సరాలలో చాలా సూక్ష్మ రంగాలలోఉపయోగింపబడుతోంది. ఉదాహరణకు రేడియో నేవిగేషన్, రాడారు రేడియో వాతావరణ శాస్త్రము, రేడియో వర్ణపటలం రేడియో ఖగోళశాస్త్రం, కంప్యూటర్లు సైబర్నెటిక్ యంత్రాలు: న్యూక్లియర్ పోస్టెన్ కంట్రోల్స్, పరిశ్రమలు. రోగనిర్ణయం. చికిత్స మొదలైన వాటిలో ఉపయోగించబడుతోంది, 70 వళ్ళక్రితం ఎ.ఎన్. పాపోవ్ నిర్మించిన రేడియో కొన్నివందల మీటర్లదూరం మాత్రమే వార్తలను ప్రసారం చేయగల్గితే నేడు రోదసీలో అనేక లక్షల కిలోమీటర్ల దూరంనుంచి వార్తలను ప్రసారం చేయకల్గుతున్నాం.

పరిశోధనలకు చాలాముఖ్యం

ప్రకృతిశాస్త్రం, సాంకేతిక శాస్త్రం సాంఘికశాస్త్రంమొదలైనవాటిలోజరిగే పరిశోధనలకు రేడియోఎలక్ట్రానిక్స్‌చాలా ముఖ్యంమామూలు సూక్ష్మదర్శినిలో కనిపించనివికూడా,ఎలెక్ట్రాన్ సూక్ష్మదర్శినితో చూడవచ్చు. వైర్‌లెస్‌లాంటి అతి సూక్ష్మపదార్థాలను వాటి సహాయంతో మార్చగలుగుతున్నాం.

మానవ కంఠస్వరాన్నిగురించి విదంగా పరిశీలించదానికి, అంటే మనిషి వివిధభాషలు మాట్లాడేటప్పుడుఆయా శబ్దతరంగాల సంచలనాన్ని గురించి తెలుసుకోవడానికి, రేడియో ఎలెక్ట్రానిక్స్‌శాస్త్రం బాగా ఉపయోగపడుతోంది. దీనివల్ల మానవ కంఠధ్వనులాంటి దానినే చేసేయంత్రాలను నిర్మించడానికి వీలవుతోంది.

ఎలెక్ట్రానిక్ లెక్క యంత్రాలను (కంప్యూటర్లు) సైబర్నెటిక్ యంత్రాలను అభివృద్ధి చేయడంలో రేడియో ఎలెక్ట్రానిక్స్‌సాధించిన అపూర్వవిషయాలనుగురించి అందరికీ తెలిసినదే. అవి మానవునిమెదడుకు ఎంతోశ్రమను తగ్గిస్తున్నాయి, ఈ సాధనాలు లేకపోతే సాంకేతిక శాస్త్రంలోనూ, ఇతరనూతన వైజ్ఞానికశాస్త్రాలలోనూ జరిగే పరిశోధనలు ఇంతస్వల్పకాలంలో ఇంతటిగొప్ప విషయాలను సాధించగలిగివుండేవికావు. ఉత్పత్తిశక్తుల అభివృద్ధికి కూడా అవి చాలా ఉపయోగపడుతున్నాయి.

రాడార్ పుటుక

రెండవ ప్రపంచ యుద్ధంలో దేశరక్షణ విషయంలో కూడా రేడియో ఎలెక్ట్రానిక్స్ గొప్పవిజయాలను సాధించింది. రాడారు-అంటే, రేడియో తరంగాలను ప్రతిఫలింపచేసే లోహపదార్థాలు ఎక్కడవున్నదీ తెలుసుకునే పద్ధతి-ఆ కాలంలోనే కనుగొనబడింది దానిసహాయంతో శత్రువులఓడలు,విమానాలు, కృత్రిమ ఉపగ్రహాలు, మిస్సైల్సు మొదలైనవి ఎక్కడవున్నాయో తెలుసుకోగల్గుతాము. ఈ రాడారు పద్ధతి ఇంజనీరింగు పరిశ్రమను, రంగుల టెలివిజన్‌ను అభివృద్ధిచేయడానికి తోడ్పడుతోంది

రోదసీ పరిశోధనలో రేడియో ఎలెక్ట్రానిక్స్ పాత్ర

రోదసీ లక్షణాలనుగురించి ప్రత్యక్షంగా తెలుసుకోవడంలో రేడియో ఎలెక్ట్రానిక్స్ ఒక శక్తివంతమైన సాధనంగావుంది రోదసీ నౌకలలోనూ కృత్రిమ ఉపగ్రహాలలోనూ అనేక ఎలెక్ట్రానిక్ పరిశోధనాపరికరాలు అమర్చబడ్డాయి. వీటిలోకూడా కొన్నిటిలోపుంచే అయస్కాంత మండలాలశక్తిని కాస్మిక్ కిరణాలసాంద్రతనూ, సూర్యుని రేడియేషనునూ, ఇతరవివరాలనూ సేకరించి, ఆ సమాచారాన్ని విద్యుత్ సంకేతాలుగా మార్చి భూమికి ప్రసారం చేస్తాయి.

రోదసీపరిశోధనలో టెలివిజన్ ఒక ప్రత్యేక పాత్రను నిర్వహిస్తుంది. దాని సహాయంతోనే ప్రపంచమంతా వోస్కాద్-2లో నుంచి లియోనోవ్ అంతరిక్షంలోకి పోయి నుంచి విహరించివచ్చిన చరిత్రాత్మక దృశ్యాన్ని చూడగల్గింది.

జీవశాస్త్రం, వైద్యశాస్త్రం

గతపది సంవత్సరాలలోనూ జీవ వైద్యశాస్త్రాలలో రేడియో ఎలెక్ట్రానిక్స్ ఎక్కువగా ఉపయోగింపబడుతోంది. గుండెకాయను సరిగా పనిచేయించడానికి విద్యుత్తరంగాలను వినియోగిస్తున్నారు. శరీరంలో అవాంతరాలు ఎలా పనిచేస్తుందో పరిశీలించడానికికూడా ఎలెక్ట్రానిక్స్ అవకాశం కలిగిస్తోంది. ఊపిరితిత్తుల అవస్థలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడానికి రేడియో ఎలెక్ట్రానిక్స్‌శాస్త్రం నమ్మకంగా తోడ్పడుతుంది. వీటన్నిటిని బట్టి రేడియోఎలక్ట్రానిక్స్‌శాస్త్రం. నేటి వైజ్ఞానిక సాంకేతిక ప్రగతిని నిర్ణయిస్తుందని చెప్పవచ్చు.

భారత దేశంలో సోవియట్ పాఠ్యగ్రంథాలనాడుక

భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వశాఖ ఆహ్వానంపై సోవియట్ విద్యావేత్తల ప్రతినిధి వర్గం ఒకటి యిటీవల ఆదేశాన్ని సందర్శించింది. భారత దేశంలో సాధారణ పాఠకులంతో సహా సాంకేతిక వృత్తుల పాఠశాలల్లోనూ, వైద్య పాఠశాలల్లోనూ చదివే విద్యార్థులకు ఉపయోగపడే పాఠ్యగ్రంథాలను, యితర బోధనోపకరణాలనూ ఎన్నికచేసి అనువదించటానికి వాటిప్రచురణజరిపి చేటందుకు ఉద్దేశించిన సోవియట్-భారత విద్యావేత్తల సంయుక్త కమిషన్ కృషిలో భాగంగానే యీ సోవియట్ ప్రతినిధి వర్గం భారత దేశానికి వెళ్లి వచ్చింది. భారత దేశానికి తన విద్యా సమస్య పరిష్కరించుకొనే టందుకు తోడ్పడేటందుకు సోవియట్ విద్యా విషయక నిపుణుల బృందం ఒకటి యేర్పాటు చేయబడింది తనఆర్థిక వ్యవస్థను అభివృద్ధి పరచుకుంటూ అందుకు అవసరమైన నిపుణులను సృష్టించుకొనే కృషిలో నిమగ్నమై వున్న ఆ దేశానికి యిలాంటి సహాయం యెంతైనా అవసరం.

భారతీయ వైజ్ఞానికులూ, విద్యావేత్తలూ సోవియట్ విద్యా విషయక సాహిత్యంపట్ల ప్రత్యేక శ్రద్ధాసక్తులను కనబరిచారు. సోవియట్ యూనియన్ ఆఫ్రికా, ఆసియా దక్షిణ అమెరికా మొదలైన దేశాలలో సాంకేతికలకూ, నిపుణ కార్మికులకూ, డాక్టర్లకూ వైద్య వృత్తిలోని పనివాళ్ళకీ శిక్షణ యివ్వడంలో తోడ్పడుతూవుంది అందుకనే భారతీయ వర్గాలవారు కూడా సోవియట్ సహాయంపట్ల ఆసక్తి చూపడం సహజమే. వారు సోవియట్ సహాయాన్ని యెలా హర్షిస్తున్నారు. సోవియట్ పాఠశాలల్లోనూ, విద్యాలయాల్లోనూ విరివిగా వినియోగించబడుతున్న, బోధన పరికరణాలపట్ల ఆసక్తి చూపుతున్నారు.

విజ్ఞాన శాస్త్రం యింజనీరింగ్ వంటి వాటి బోధన కోసం సోవియట్ యూనియన్‌లో వాడబడుతున్న పాఠ్య గ్రంథాలూ, యితర ఉపకరణాలూ బ్రిటన్ ఫ్రాన్స్ అమెరికా దేశాలలో ఉపయోగించబడుతున్నవాటికంటే ఉత్తమమైనవని చెప్పక తప్పదు సోవియట్ పాఠ్యగ్రంథాలను ఆయారంగాలలో ప్రముఖులైనవారు సమగ్రంగాను, క్రమ పద్ధతిలోనూ రాస్తున్నారు. అంతేగాక వారు తమ రచనల్లో ఆయా రంగాలలో జాబాగా సాధించబడిన విజయాలనూ జరిగిన పరిశోధనలనూ పొందుపరుస్తున్నారు సిద్ధాంత అవగాహనలను సమన్వయ పరచేటందుకు విజ్ఞాన శాస్త్రం, యింజనీరింగు వంటిలోధనా విషయాలలో అనేక ఉదాహరణలను పొందుపర్చుతున్నారు

మరో ముఖ్యమైన అంశమేమంటే సోవియట్ రచయితల యీ గ్రంథాలవెలలు చాలా సరసంగా నిర్ణయించబడుతూ విద్యావేత్తలకూ విద్యార్థులకూ విస్తారమైన సామాన్య పాఠకులకు గూడా అందుబాటులో వుంటున్నవి

సోవియట్ విద్యా విషయక సాహిత్యంలో పలు విధాల గ్రంథాలుంటున్నవి. వాటిలో నుండి భారత దేశానికి అతి ముఖ్యమైన వాటినే ఎన్నిక చేయడం జరుగుతుంది. భౌతికవిజ్ఞానశాస్త్రాలు యింజనీరింగు వైద్యం వ్యవసాయం వంటి విభాగాలకు చెందిన గ్రంథాలూ వాటిలో వుంటాయి సోవియట్ యూనియన్‌లో గ్రంథ ప్రచురణ రంగంలో విశేష కృషి చేసున్న పెద్ద ప్రచురణ సంస్థ "మిర్" తోబాటుశాస్త్ర మరికొన్ని శాస్త్రసాంకేతిక సాహిత్య ప్రచురణల సంస్థలు యీ కృషిలో పాల్గొంటున్నవి "మిర్" సంస్థ విదేశాలనుండి ఎన్నిక చేసిన అత్యుత్తమమైన వైజ్ఞానిక పరిశోధనా గ్రంథాలను రష్యన్ భాషలోకి అనువదింపజేసి ప్రచురిస్తూ ఉంటుంది. విజ్ఞాన శాస్త్ర సాంకేతిక, వైద్య సంబంధమైన రష్యన్ గ్రంథాలను రష్యన్ భాషనుంచిఅనువదింపజేసి యితర దేశాలకు అందిస్తూ వుంటుంది ఇలాంటి గ్రంథాలతోబాటు సాధారణ పాఠకులను దృష్టిలో పెటుకొని సోవియట్ రచయితల వైజ్ఞానిక గ్రంథాలనూ, వైజ్ఞానికాత్మక సాహిత్యాన్ని యితర దేశ భాషలలో ప్రచురిస్తూ వుంటుంది.

"మిర్" ప్రచురణాలయం 90కిపైగా శీర్షికలు గల ఒక జాబితాను భారతీయ మిత్రులకు సిఫారసుచేసింది. ఆజాబితాలో కళాశాలలకూ, ప్రత్యేక సెకండరీ పాఠశాలలకూ ఉపయోగపడే పుస్తకాలతోబాటు వివిధ వృత్తులకు సంబంధించిన పాఠ్యగ్రంథాలు గూడా వున్నాయి. ప్రసిద్ధులైన సోవియట్ శాస్త్ర వేత్తలచేత ఆయా గ్రంథాలను వ్రాయించి విదేశ భాషలలో విశేష పరిచయంతోబాటు ఆయా విషయాలలో మంచి ప్రవేశమున్న వారి చేతనే యీ గ్రంథాలను అనువదింపజేసి ప్రచురిస్తామని తెలియజేసింది. అత్యుత్తమ శ్రేణికి చెందిన కళాశాల గ్రంథ సంకలన కర్తల ఆధ్వర్యాన యీ ప్రచురణ కార్యక్రమం నిర్వహించబడుతుందని తెలియజేయబడింది.

మా సంస్థ ప్రచురించిన అనేక గ్రంథాలు యిప్పటికే విదేశాలలో విశేష ప్రచారంలోవున్నవి పలు దేశాలలో వీటిని ఉత్తమ సాధనాలుగానూ పాఠ్యగ్రంథాలుగాను ఎంచుకొని విశ్వవిద్యాలయాల్లోనూ కళాశాలల్లోనూ



ప్రభుత్వ అవార్డుల నిరయానికి ఏర్పడిన కమిటీ పోటీకి వచ్చిన చిత్రాలను చూస్తున్న దృశ్యం. పై చిత్రంలో రాష్ట్ర ప్రధాన న్యాయమూర్తి, శ్రీ సత్యనారాయణరాజు, శ్రీ శాపీధర్మారావు ఉన్నారు.

చిత్రభూమి

ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో విదేశీయులకు ప్రవేశం

పూనాలోని ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో చలనచిత్ర నిర్మాణానికి సంబంధించి వివిధ డిప్లొమాకోర్సులలో ఇక మీదట విదేశ విద్యార్థులకు కూడా ప్రవేశమిస్తారు.

వచ్చే నెలనుండి ప్రారంభమయ్యే కొత్త విద్యా సంవత్సరంలో ఈ ఇన్‌స్టిట్యూట్‌లోని ప్రతి విభాగంలో ఇద్దరేసి విదేశీవిద్యార్థులను చేర్చుకుంటారు.

ఆసియా, ఆఫ్రికాదేశాల విద్యార్థులు ఈ ఇన్‌స్టిట్యూట్‌లో చేరడానికి ఉత్సుకతను ప్రదర్శించారు. కాని కొన్ని సాంకేతికమైన కారణాలవల్ల వారికి ప్రవేశమివ్వడానికి వీలుపడలేదు.

త్వరలోనే ఇంకా ఎక్కువమంది విదేశీ విద్యార్థులకు ప్రవేశమివ్వడానికి ఏర్పాటు చేస్తారు.

* * *

బిమల్‌రాయ్ లండన్ ప్రయాణం

బిమల్‌రాయ్ పత్నీసమేతంగా గత ఆదివారంనాడు చికిత్స నిమిత్తం లండన్ వెళ్లారు.

ఆయన అక్కడ నెల రోజులపాటు చికిత్స పొంది స్వదేశానికి తిరిగి వచ్చే ముందు బెర్లిన్, మాస్కో చలనచిత్రోత్సవాలలో పాల్గొంటారు.

'క్లియో పాత్రా'

టెంటియత్ సెంచరీ ఫాక్స్‌వారు అంతర్జాతీయ మార్కెట్ కోసం భారీ ఎత్తున నిర్మించిన క్లియోపాత్రా డీలక్స్ కలర్ చిత్రం "క్లియో పాత్రాను" గత ఆదివారంనాడు ఆహ్వానితులకు ప్లాజాటాకీస్‌లో ప్రత్యేకంగా ప్రదర్శించారు

ఎలిజబెత్ టేలర్ క్లియోపాత్రాగా రిచర్డ్ బర్టన్ మార్క్ ఆంటోనీగా, రెక్స్ హారిసన్ సీజర్‌గా నటించిన ఈ చిత్రం తెలుగుసినిమా ప్రమాణానుబట్టి చూస్తేకూడా బ్రహ్మాండమైనదని చెప్పుకోవడానికి వీలుగాలేదు మూలకథలో అనవసరమైన మార్పులు చేశారు రంగాల కరణకాని, దుస్తులుకాని క్లియోపాత్రాకాలంనాటివిగా కనిపించవు, అంచాలరాణి క్లియోపాత్రా వేషానికి ఎలిజబెత్ టేలర్ ఏమాత్రం సరిపోలేదనే చెప్పాలి. కొన్ని దృశ్యాలలో ఆమె చూడటానికి చాలా వికారంగాకూడా ఉంది. హారిసన్‌లో సీజర్ ఛాయలు కూడా కానరావు. రిచర్డ్ బర్టన్ వటన్‌లో నాటి రోమన్ల హుందాతనం కాని, గాంభీర్యంకాని లేవు గొప్పగా ఉంటుందని ఆశించకుండా వెళ్ళే ప్రేక్షకులకుమాత్రం చిత్రం నిరుత్సాహంకలిగించదు.

ప్రేక్షక వాణి

చాణక్యుడిపై చిత్రం నిర్మించాలి

ఆర్యా!

"పాండవవనవాసము""మహామంత్రి తిమ్మరుసు" "భీష్మ" లాంటి చరిత్రాత్మకమైన ఎన్నో కథలను మన చలనచిత్రాలుగా తీశారు. వీటివల్ల అటు విద్యార్థులకు ఇటు ప్రేక్షకులకు ఎంతో లాభం, ఆనందం కలిగింది

అదే విధంగా మన భారతదేశ చరిత్రలో ప్రసిద్ధిగాంచిన చంద్రగుప్త నికథ కూడ తీస్తే ఎంతో బాగుంటుందని అభిప్రాయ పడుతున్నాము.

కాబట్టి ఏ దర్శకులైన ముందంజవేసి చాణక్యుడు చేసిన ప్రతిజ్ఞ, ప్రకారము నందవంశము నాశనము చేసి సామ్రాజ్యమునుస్థాపించి చంద్రగుప్తుని రాజుగా చేసిన ఘట్టాలను త్వరలో తెరపై చూపిస్తారని ఆశిస్తున్నాము.

హైదరాబాదు నూర్ అహ్మద్ అలీ

భీమ్‌సింగ్‌కు బొంబాయి నిర్మాత కాంట్రాక్టు

సుప్రసిద్ధ మద్రాసు సినీ డైరెక్టర్ భీమ్‌సింగ్‌కు బొంబాయి నిర్మాత సదాశివరావ్ కె. కవితను ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం "హోకాయి ఔర్ హోగీకు" దర్శకత్వం వహించడానికి కంట్రాక్టు కుదుర్చుకున్నారు ఇదివరకు శాతినేని ప్రకాశరావు ఒక్కరికే బొంబాయిలో కాంట్రాక్టులుండేవి

సునీల్‌దత్, నూతన్ ప్రధాన భూమికలు నిర్వహించే ఈ చిత్రం త్వరలోనే సెట్స్‌పైకి వెడుతుంది. పి. కె. ఆతిథానిన మరాఠీకథ "తోకినవ్ హేవ్" ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకత్వం వహిస్తున్నారు.

సంవత్సరం పూర్తయిన శ్రీ శాస్త్రి ప్రభుత్వం

త్రలమునిగినన్ని గడ్డు సమస్యలు, విభ్రాంతి కలిగించే విషమ సమస్యలు వీటికి తట్టుకుని పరిష్కరించటానికి పన్నెండు మాసాలు మాత్రం వ్యవధి! దేశ చరిత్రలో ఒక సంవత్సరకాలం సముద్రంలో ఒక నీటిబొట్టు వంటిది శతాబ్దాల తరబడి నిరర్థకం చేసి అశ్రద్ధగా విడిచి పెట్టినప్పుడు, ఇతర దేశాలు శతాబ్దానికి పైగా పాటుపడి సాధించినవాటిని ఒకటి రెండు దశాబ్దాల కాలంలో సాధించాలంటే అప్పుడు ఒక్క ఏడాది అయినా ముఖ్యమైనదే అవుతుంది. కాబట్టి వేగంగా ప్రగతిసాధించాలని ప్రజలు తొందర పడుతున్నారంటే, ఆశ్చర్యం లేదు. ఈ విధమైన ఆతురతగూడా ఒక విధంగా శక్తి సంపన్నతకు సైతన్యానికి చిహ్నం. ప్రజలు కచ్చితంగా అనేక విషయాలు అడుగుతున్నారంటే. తీవ్రంగా విమర్శిస్తున్నారంటే అందుకు కారణం తెలుస్తునేవుంది.

శాస్త్రి ప్రభుత్వం అధికారంలోవున్న ఈ యేడాదిలోనూ అనేక గడ్డు సమస్యలనూ, తీవ్ర పరిస్థితులనూ యెదుర్కొనవలసివచ్చింది. ప్రభుత్వం శక్తిసామర్థ్యాలకూ స్థైర్యానికి పరీక్షా కాలయింది, ఈ గడ్డుసమస్యలతో సమతమతమైనప్పటికీ ప్రభుత్వం, భయపడి వడికిపోతోందని మటుకు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించేవారు గూడా అనలేరు. కొన్ని సమస్యలు ప్రభుత్వాన్ని కలవరపెట్టి వుండవచ్చు. అయినా ప్రభుత్వం వాటన్నిటినీ ధైర్యంగా తట్టుకోగలిగింది. ధైర్యస్థైర్యాలనూ, పట్టుదలనూ ప్రదర్శించింది. సమంగా యిది ప్రశంసించవలసిన విషయం. ఇంతేగాకుండా ప్రభుత్వం ధైర్యంగా బయటపడగలదనే విశ్వాసాలుకూడా కనిపించాయి.

క్రియాశీలమైన దేశానికి ఎప్పుడూ సమస్యలు వుండనేవుంటాయి వాటిని ఎలా పరిష్కరించాలో క్రియాశీలమైన ప్రభుత్వానికి తెలుసు ప్రభుత్వంలో యితర లోటుపాటు ఏమి వున్నప్పటికీ, సమస్యలను ఎదుర్కొనడంలో జంకేదని గానీ, ధైర్యస్థైర్యాలను విడనాడేదని గానీ చెప్పటానికి వీలు లేదు. దేశ వ్యవహారాలలోగానీ విదేశ వ్యవహారాలలోగానీ ఎన్ని సమస్యలెదురైనా తాను నిర్దేశించుకున్న పంథాను ప్రభుత్వం విడనాడలేదు.

అతి విషాద పరిస్థితులలో శాస్త్రి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. కళాకాలుగా వ్యవస్థలో మగ్గిన అభివృద్ధి పథంలో నడిపించడానికి కృతనిశ్చయుడైన గానించి ఉన్నతస్థాయిలో మహనీయుడు నెహ్రూ నాయకత్వం మనకికలేదు నెహ్రూ అస్తమయంతో దేశంలో కల్లోల పరిస్థితి యేర్పడుతుందని విదేశ పరిశీలకులు చాలా మంది భావించారు. శాస్త్రి ప్రభుత్వం దేశ ఐక్యతను కాపాడడమే గాకుండా, దేశ వ్యవహారాలను నిర్వహించుకోగల శక్తి భారతీయ ప్రజలకుగలదని నిరూపించింది

దేశంలో ప్రజాస్వామ్య విధానాలను పటిష్టం చేయడమే శాస్త్రి ప్రభుత్వం సాధించిన మహావిజయమని చరిత్రకారులు బహుశా చెప్పవచ్చు. భారత జాతికి నెహ్రూ అందించిన వారసత్వం ప్రజాస్వామ్యం ఈ దేశంలో ప్రజాస్వామ్య విధానాన్ని ప్రవేశపెట్టి దీన్ని తీర్చిదిద్దిన ఆ మహనీయుని అస్తమయంతో ఈ ప్రజాస్వామ్య పద్ధతిగూడా అంతరించిపోతుందని కొందరు అనుమానించారు. నెహ్రూ అందించిన ప్రజాస్వామ్యాన్ని నశింపచేయడమేగాకుండా శాస్త్రి దేశంలో ప్రజాస్వామ్య ప్రాతిపదికను బలపరచటానికి విస్తృత పరచటానికి గూడా కృషి గావించారు దేశం యెదుర్కొంటున్న సమస్యలను బహిరంగంగానూ పార్లమెంటులోనూ చాలా ఆకలేకుండా స్వేచ్ఛగా చర్చించటాన్ని శ్రీ శాస్త్రి ప్రోత్సహించారు. ఈ విధంగా శాస్త్రి ప్రభుత్వానికి ప్రజాభిప్రాయాలను తెలుసుకోడానికి అవకాశం అభించింది.

పెరిగిపోతున్న ధరలు

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీకి నాయకుడుగా ఎన్నికైనరోజున శ్రీ శాస్త్రిని పత్రికా విలేఖరులు దేశం యెదుర్కొంటున్న తీవ్ర సమస్య ఏమిటని, ప్రశ్నించారు. "అవారం కొరత పెరిగిపోతున్న ధరలు" అని వెంటనే సమాధానం వచ్చింది. శాస్త్రి ప్రభుత్వం దీన్ని గడ్డుసమస్యగా అభివర్ణించి సంతృప్తి చెందలేదు ఒక క్రమపద్ధతిలో ఆ సమస్యను పరిష్కరించ ప్రయత్నించింది విజయం సిద్ధించే సూచనలే కనిపిస్తున్నాయి

దేశంలో ఆహార సమస్యనూ, రోజురోజుకూ పెరిగిపోతున్న ధరలసమస్యనూ చర్చించడానికి ముఖ్యమ త్రులసమావేశాన్ని యేర్పాటుచేశారు నిపుణులు గూడా ఈ సమస్యను కూలంకషంగా చర్చించడం జరిగింది ఆహారపదార్థాలకొరతఉన్న మాటనిజమే అయితే, చట్టవ్యాపారం చేసేవారూ దొంగతనంగా ఆహారధాన్యాలను నిలవవుంచే వ్యాపారులూ, పరిస్థితినిమరి అధ్వానంచేశారు.

ఆహార పరిస్థితి కష్టమవడానికి కారణం ఆహారధాన్యాలను దొంగతనంగా నిలువచేసే పట్టణాలలోని ఆహారధాన్యాల వ్యాపారస్తులు మాత్రమే గాదు. ఉత్పత్తిదారులు గూడా అందుకు పాల్పడుతున్నారు ముందు ముందు ఎక్కువధరవస్తుందన్నఆశతో వీరుఆహారధాన్యాలను నిల్వచేస్తుంటారు. నిపుణుల, ముఖ్యమంత్రుల చర్చల ఫలితంగా శాస్త్రి ప్రభుత్వం, ఆహార ధాన్యాల ఉత్పత్తిదారులకు, వినియోగదారులకు ధరలు నిర్ణయించాలని నిశ్చయించింది పెచ్చు లాభాలు తీసుకునే వారినీ, దొంగతనంగా ఆహార ధాన్యాలను నిల్వచేసే వారినీ అక్కడికక్కడే విచారించడానికి అధికారం యిస్తూ ఒక ఆర్డినెన్సును జారీ చేయాలని గూడా శాస్త్రి ప్రభుత్వం నిర్ణయించింది. ఇదే సమయంలో ప్రభుత్వం చౌక డిపోలను ఎక్కువగా ఏర్పాటు చేసే చర్యలు తీసుకుంది. దొంగతనంగా దాచివుంచిన ఆహార ధాన్యాల నిల్వలను బయటికి లాగడానికి గ్రామీణ ప్రాంతాలలో యంత్రాంగాన్ని పటిష్టం చేసింది.

ధరలపెరుగుదలనుఅరికట్టడంలోనూ, ఆహార ధాన్యాల సరఫరా పరిస్థితి మెరుగు పరచడంలోనూ ప్రభుత్వం తీసుకున్న చర్యల ఫలితాలు లేమిటో, ప్రతివారికీ తెలుసు ప్రభుత్వం తీసుకున్న ఈ చర్యల ఫలితంగా పరిస్థితి మెరుగైంది. ఆహార కొరత గతకాలపు మాట అయింది. శాస్త్రి ప్రభుత్వం సాధించిన విజయాలలో యిదొకటి.

ఆర్థిక రంగంలో లోటుపాట్లు

ఆర్థికరంగంలో ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని నివారించటానికి గూడా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. ప్రజలకు విధివిధానాలు అప్పులివ్వకుండా చేయటానికి తగు చర్యలు తీసుకుంది గుప్తధనాన్ని వెలికి తీయడానికి గూడా చర్యలు తీసుకోవడం జరిగింది బ్యాంకు వడ్డీరేటును మాటికి అరుచొప్పున రిజర్వుస్థాయికి పెంచారు చాలాయేళ్ల తర్వాత మొదటిసారిగా ప్రభుత్వం మిగులుబడ్జెటును ప్రవేశపెట్టింది.

నెహ్రూఉద్దేశించిన ఆర్థిక విధానాలు కార్యక్రమాలను క్రమంగా వేగంగా అమలుపరచడానికి, శాస్త్రిప్రభుత్వం అధికారంలోనికి వచ్చినప్పటినుంచీవూనుకున్నది ఈవిధానాలు, కార్యక్రమాలలో ఏవిధమైన లోపమూలేదనియిపిగెనవనీ. శ్రీశాస్త్రి విశ్వాసం. వీటిని సమర్థవంతంగా అమలుపరచడం దుకు ఆయన, ఆర్థిక వ్యవహారాల మంత్రిత్వశాఖ కార్యదర్శులతో చర్చలు జరిపారు. పద్ధతులలో పాటులను సరిదిద్ది సక్రమంగా పరచాలనీ. ఈ విధానాలనుబట్టి పర్యవేక్షిస్తుండాలనీ పారిశ్రామిక సంస్థలకు మార్గదర్శకం చేయవలసిన అధికారులలోని లోపాలన్నిటినీ అమలు పరచటంలో తొలగిస్తున్నది

అవినీతి నిర్మూలన

ఆర్థిక నేరాలు పరిశీలించటానికి కొత్తగా ప్రభుత్వం తీసుకుంది. కీర్తిశేషులు ప్రజాసేవకుడు ముఖ్యమంత్రిపై వచ్చిన అవినీతి ఆరోపణలను దర్యాప్తుచేసేందుకు సమర్పించినదాన్ సంఘపు నివేదికను, అధికారంలోకి వచ్చిన కొద్ది రోజులలోనే ప్రభుత్వం ఆమోదించి, ఆ నివేదికను ప్రచురించాలని గూడా నిర్ణయించింది ముఖ్యమంత్రులు, మంత్రులపై వచ్చిన అవినీతి ఆరోపణలు గూడా ప్రభుత్వం ఉన్నత స్థాయిలో పరిశీలించింది ఇలా చేస్తూనే ప్రభుత్వాలలో అవినీతి తొలగించడానికి తీవ్రంగా చర్యలు తీసుకుంది సంతానసంఘం చేసిన సిఫార్సులను అమలుచేసి వాటిని అమలు పరచటానికి చర్యలు తీసుకుంది.

ప్రజా జీవితాన్ని పునీతం చేయటానికి శాస్త్రి ప్రభుత్వం తీసుకున్న మరో చర్య మంత్రులు ఎలా నడుచుకోవాలో వివరణా పత్రాలను తయారు చేయటం ఈ నిబంధనలు సవరించి మంత్రి అధికారంలోకి వచ్చిన వెంటనే తన ఆస్తి పాస్తులను వివరంగా ప్రకటించవలసి వుంది

విదేశ వ్యవహారాలు

విదేశ వ్యవహారాలలో శాస్త్రి ప్రభుత్వం, అలీన విధానాన్ని శాంతియుత సహజీవన విధానాన్ని తు.చ. తప్పకుండా అనుసరిస్తూ వుంది

శాస్త్రి ప్రభుత్వం దయ్యాలతో స్నేహసంబంధాలను పటిష్టం చేసుకోగలిగింది. మన ఇరుగు పొరుగు వున్న చాలాదేశాలతో మనకూడా భారత దేశపు సంబంధాలు బలపడినాయి. సిలోన్‌తో సంబంధాలు కెడిసే ప్రమాదం సంభవించడానికి దారి తీసిన సిలోన్ భారతీయుల సమస్యను శాస్త్రి ప్రభుత్వం తీసుకున్న చొరవ మూలంగానే, పరిష్కారమయింది. పాకిస్థాన్‌కు వలసవెళ్లిన భారతీయుల విషయంలో పాకిస్థాన్ భారత ప్రభుత్వాలమధ్య యేర్పడిన కలతలూ అపోహలూ ఇప్పుడు తొలగిపోయాయి. ఉభయ దేశాలూ స్నేహపూర్వకంగా ఉండి పరస్పరం అర్థం సుకోటానికి అవకాశం అభించింది

తీవ్ర పరిస్థితులు

శాస్త్రి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఒక యేడాదిలోనే ప్రధానమైన రెండు తీవ్ర పరిస్థితులు యెదుర్కొనవలసి వచ్చింది. భాషా సమస్య విషయంలో దక్షిణాదిన జరిగిన అల్లరులు చెలరేగటంతూచి ప్రభుత్వానికి కీడు

(మిగతా 8వ పేజీలో).

సింహళం నుండి మన దేశానికి దొంగచాటుగా ముడిఫిలిమ్ రవాణా

సింహళ చిత్రాల నిర్మాణంకోసం ఉద్దేశించిన ముడిఫిలిమ్‌ను దొంగచాటుగా భారతదేశంలోకి రవాణా చేస్తున్నారని అనుమానిస్తున్న ఒక ముఠాను సింహళ దిగుమతి ఎగుమతి నియంత్రణ శాఖ పట్టుకొన్నది.

సింహళ చిత్రాలు నిర్మించదలచినట్టు తెలుపుతూ ముడిఫిల్ముకోసం అనేక దరఖాస్తులు వచ్చినందున ఆ శాఖ దరఖాస్తుదారులను స్క్రిప్టులు, కళాకారులతో కుదుర్చుకున్న కాంట్రాక్టులు, వ్యాపార రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు చాలాలు చేయాలని కోరినది

మొత్తం 128 మంది దరఖాస్తుదారులలో 58 మంది మాత్రం ఈ వివరాలు అందజేశారు. తక్కినవారికి ఫిలిం నిర్మాణంతో ఏమీ సంబంధం లేదని తేలినది. దేశాన్నుండి జరపగా ముడిఫిలిమ్‌ను ఇండియాకు దొంగచాటుగా రవాణా చేస్తున్నదని తెలిసినదట.

సింహళంలో రీలుకు 285 రూపాయలు మాత్రం ఖరీదుచేసేముడిఫిల్ముకు భారతదేశంలో వెయ్యిరూపాయలకు పైగా లభిస్తాయట.

* * *

డాక్యుమెంటరీకి కళింగ బహుమతి

ప్రతి సంవత్సరం ఒక ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రానికి కళింగ బహుమతి ఇవ్వాలని ప్రపంచ విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక సంస్థ ప్రధాన కార్యాలయం నిర్ణయించింది. విద్యా, వైజ్ఞానిక సాంస్కృతిక రంగాలలో అంతర్జాతీయ సహకారంలో సాధించిన ఏదైనా ఒక ఘన విజయం గురించి వివరించే డాక్యుమెంటరీ చిత్రానికి ఈ బహుమతి ప్రదానం చేస్తారు ఈ బహుమతి విలువ అంతర్జాతీయ నిర్ణేతల సమం ఉత్తమ చిత్రాలను ఎన్నిక చేస్తుంది. ఈ బహుమతి విలువ 2000 పౌండ్లు.

1965 జనవరి 1వ తేదీ-1966 జూన్ 30వ తేదీల మధ్య కాలంలో నిర్మించిన చిత్రాలు ఈ పోటికి పంపుకొనవచ్చును. విడుదల.

రాష్ట్రపతి బహుమతుల నిర్ణయానికి చిత్రాల వడపోత ప్రారంభం

ఉత్తమ చిత్రాలకు రాష్ట్రప్రభుత్వం ఇవ్వదలచిన బహుమతులను నిర్ణయించడానికి ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ పోటికి వచ్చిన చిత్రాలను చూడటం ప్రారంభించినది. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ పి. సత్యనారాయణరాజు శ్రీ శాపీ ధర్మారావు రోజుకోచిత్రం చొప్పున చూస్తున్నారు. మూడవ సభ్యులైన శ్రీ వార్ల వెంకటేశ్వరరావు అనారోగ్యకారణాల వల్ల రాలేదు. ఇప్పటికి మూడు చిత్రాలను చూడటం పూర్తి అయిందని. ఈ నెల 21వ తేదీకి అన్ని చిత్రాలను చూడటం పూర్తి కాగలదని, ఆ తర్వాత బహుమతులను నిర్ణయిస్తారని తెలుస్తున్నది.

* * *

"వీలునామా" 11 రీళ్ళు సిద్ధం

ఆలయ ఫిలిమ్స్ డిటెక్టివ్ చిత్రం "వీలునామా" పదకొండు రీళ్ళు ఎడిటింగ్‌కూడా పూర్తి అయి సిద్ధంగా ఉన్నది. జగ్గయ్య ఈ చిత్రంలో డిటెక్టివ్‌గా నటిస్తున్నారు. కృష్ణకుమారి. బాలయ్య, ప్రభాకర్ రెడ్డి, గీతాంజలి. పద్మనాభం, చదలవాడ స్వర్ణ, నారాయణరావు ఇతర నటీనటులు. దర్శకుడు కె. హోమాంబరధర్ రావు. సంభాషణలు పెనిపెట్టి పాటలు, సి. నారాయణరెడ్డి, దాశరథి. కొప్పరాజు ఫోటోగ్రఫీ: పి. మధుల, ఎస్. జానకి, కె. జమునారాణి, పిఠాపురం, మాధవ పెద్ది, సంగీతం: అశ్వత్థామ.

ఈ నెల 24వ తేదీన 'ప్రేమించి చూడు'

"పద్మశ్రీవారి పద్మావతి" అని నిర్మాతలు భారీయెత్తున ప్రచారం చేస్తున్న హొయ్‌రన ప్రధాన చిత్రం ప్రేమించి చూడు. ఈ నెల 24వ తేదీనాడు రాష్ట్రవ్యాప్తంగా విడుదల కాగలదని తెలుస్తున్నది. అందులో నాగేశ్వరరావు ఆడుతూ, పాడుతూ ప్రేమిస్తూ ప్రేక్షకులకు గిలిగింతలుపెట్టే కొత్తనటనను ప్రదర్శించారు. రాజశ్రీ కాంచనా, జగ్గయ్య చలం, గిరిజ గుమ్మడి, శాంతకుమారి, రేలంగి, రాజి కొండలరావు ఇతర నటీనటులు.

కథ శ్రీధర్, సంభాషణలు ముళ్ళపూడి వెంకటరమణ. పాటలు, ఆరుద్ర, ఆత్రేయ, దాశరథి, సి నారాయణ రెడ్డి, ముళ్ళపూడి వెంకటరమణ, దర్శకుడు పి. పుల్లయ్య. శ్రీ ఫిలిమ్స్

"పవిత్ర పాపి"లో నాయకుడుగా ధర్మేంద్ర

"పవిత్రపాపి" అనే చిత్రానికి బల్‌రాజ్‌సహానీ కుమారుడు పరీక్షిత్ సహానీ దర్శకత్వం వహిస్తారు

పరీక్షిత్ సహాని చలన చిత్ర దర్శకత్వంలో డిప్లొమా పొందడానికి మాస్కో వెళ్ళారు.

సర్దార్ బాసక్‌సింగ్ పంజాబీ రచయిత నవానిన ప్రసిద్ధనవల ఆధారంగా నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలరులో చిత్రీకరిస్తారు. ధర్మేంద్ర నాయకపాత్ర ధరిస్తారు.

* * *

కొత్త డైరెక్టర్‌తో "అగ్వా" షూటింగ్

ఇదివరకు బిమల్ రాయ్‌వద్ద ఎడిటర్‌గా పనిచేస్తూ ఉన్న అమిత్ బోస్ "అగ్వా" అనే చిత్రానికి దర్శకత్వం వహిస్తారు. దీని షూటింగ్ బొంబాయిలో వ్యాసనడుతున్నప్పుడు బాట్ డోర్‌తో ప్రారంభిస్తారు. ఈ చిత్రంలో నాయకుడుతప్ప తక్కిన పాత్రలన్నిటికీ కొత్తవారిని నిర్ణయించారు నాయికగా ఛాయా అర్య నటిస్తున్నది.

ఈ చిత్రంలో పాటలేవీ ఉండవు.

* * *

బొంబాయికి మరో కలర్ లేబొరేటరీ

బసంత్ స్టూడియోలో కలర్ లేబొరేటరి నిర్మాణం పని ప్రారంభమైనది. త్వరలోనే పని పూర్తి కాగలదని స్టూడియో యజమాని చెప్పారు.

సినిమా డైరీ

తెలుగు

అంజలి	-	తోడూనీడా
ప్రభాత్	-	తోడూనీడా
కమల్	-	ప్రమీలార్జునీయం
ప్యారడైజ్	-	ప్రమీలార్జునీయం
సాగర్	-	ప్రమీలార్జునీయం
రాహత్ మహల్	-	సత్యహరిశ్చంద్ర
బస	-	అంతస్తులు
అలంకార్	-	అంతస్తులు

హిందీ

నవరంగ్	-	జిందగీఔర్ మౌత్
మనోహర్	-	అందగీఔర్ మౌత్
రాయల్	-	గోవా
అజంతాలిబర్టీ	-	తిన్ దేవియాం
దర్బార్	-	జ్వార్
జమున్రద్	-	ఖాందాన్
నటరాజ్	-	ఖాందాన్
ప్యాలెస్	-	హిమాలయాకిగోద్ మే
మినర్వా	-	హిమాలయాకిగోద్ మే
అశోక్	-	నమస్తే

ఇంగ్లీషు

టివోలి	-	టామీ అండ్ టి
డ్రీమ్‌ల్యాండ్	-	లిటిల్ అఫ్
దీపక్	-	హాలాం
ఎంపిస్	-	ది బ్రాస్ బాటల్
ప్లాజా	-	క్లియోపాత్రా

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ వారి కొత్త చిత్రానికి రాష్ట్ర న్యాయశాఖ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం చిత్రంలో నిర్మాత తిమ్మారెడ్డి కృష్ణమూర్తి. హేమలత, వై. రామకృష్ణ ప్రసాద్, పి. వి. నరసింహారావు, నాగేశ్వరరావు ఉన్నారు.

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్ కొత్త చిత్రానికి రెండు పాటల రికార్డింగ్

రవీంద్ర ఆర్ట్ పిక్చర్స్‌వారి కొత్త చిత్రానికి రెండు పాటలను సంగీత దర్శకుడు టి. చలపతిరావు ఇటీవల రికార్డు చేయించారు. ఇందులో ఒకటి "కిమ్మరి రంగ రంగా" అనే జోలపాట కొసరాజు రాయగా ఘంటసాలపాడారు. రెండవది యుగళగీతం సినారె వ్రాయగా జానకి, ఘంటసాల పాడారు. "పలకరించితేనే" అనేది పల్లవి.

* * *

ఇంగ్లండ్‌లో ఆశా నృత్య ప్రదర్శనలు

హిందీనటి ఆశాపరేఖ్ ఈ నెలలో ఇంగ్లండ్ వెళ్ళి పెక్కు నగరాలలో నృత్యప్రదర్శన లిస్తుంది

యోగేంద్ర దేశాయ్ ఈ పర్యటనను నిర్వహిస్తున్నది

జూలై నెలలో ఆశా సైరోలీవెళ్ళి అక్కడ కపస్, భరతనాట్యం ప్రదర్శనలిస్తుంది.

హేమంత్ కుమార్ కూతురు ప్లేబ్యాక్

సంగీత దర్శకుడు హేమంత్ కుమార్ కూతురు రాణా ఇటీవల తన 18వ జన్మదినం రోజున తన తండ్రి నిర్మిస్తున్న "షరార్" చిత్రానికి ఒక పాట పాడినది.

ఇదివరకు చిన్నపిల్లలకు మాత్రమే ప్లేబ్యాక్ పాడుతున్న రాణా తొలిసారిగా పెద్దవారికి ప్లేబ్యాక్ ఇచ్చినది. జన్మదినపు హడావుడిలో ఉన్న రాణా ఈ పాటునుచాలా భావగర్భితంగా పాడినది

ఆగస్టు నాటికి విడుదల కానున్న ఈ చిత్రంలో హైదరాబాదుకు చెందిన పద్మిని అనే అమ్మాయి నాయికగా నటిస్తున్నది అనిల్ చటర్జీ నాయకుడుగా పీనాకి ముఖర్జీ దర్శకుడు.

రాణా ఇదివరకు "మా సూ మ్" "కాబులీవాలా" ప్యారీకి ప్యాస్ అనే హిందీ చిత్రాలలోను పెక్కు బెంగాలీ చిత్రాలలోను ప్లేబ్యాక్ ఇచ్చినది. ఐదేళ్ళ వయసులోనే ఆమె తొలి ఫిలిం పాట పాడినది.

త్వరలో జంటనగరాలలో విడుదల కానున్న మన పిక్చర్స్ "జ్వాలాద్వీప రహస్యం"లో ఒక దృశ్యం

దక్షిణ నియత్నామ్ కల్లోల స్థితి

(రెండవ పేజీ తరువాయి)

ర్థులు ఉదాహరణకు గత ఆగస్టు 25వ తేదీన సైగాన్‌లో జరిగిన విద్యార్థి ప్రదర్శనం పూర్తిగా విప్లవ వాతావరణం కలిగివుంటుంది వారు సూయెన్ ఖన్యా భవనంముందుకువెళ్ళి అతడు భవనం నుంచి బయటికివచ్చి తన రాజీనామాను ప్రకటించేటట్లు చేశారు. నవంబరు 22, 25 2 తేదీలలో 15 16 సహస్రాల వయస్సుగల సెకండరీ పాఠశాల విద్యార్థులు వీధులలోకి వచ్చి పోలీసు దౌర్జన్యాలకు వ్యతిరేకంగా ప్రదర్శనలు జరపడమేగాక వీధులలో బారికేడ్లు నిర్మించి పోలీసులతో తలపడి సోరాడారు. వారి దాటికి తట్టుకోలేక పోలీసులు సొరిపోయారు. వారు కళాశాలలను విద్యార్థులు ఆక్రమించేసుకున్నారు. ఇవన్నీ సంఘటితమైన నిరసనా పోరాటాలుగా జరిగాయి ఇది నిజంగా కొత్త విషయమే అయినా ఇది ఇంకా ఆరంభమాత్రమే

పోలీసులలో కూడా మార్పు

గమనించవలసిన మరో ముఖ్య విషయం ఏమిటంటే సైగాన్ ప్రభుత్వపు పోలీసులలో కూడా మార్పువస్తోంది. అందుకుదాహరణలుగా యి. ఎవరినో అరెస్టుచేసి తీసుకువస్తున్నట్లువచ్చి సందుమలుపులో వదలిపెట్టెసి, తప్పించుకు పారిపోయారని చెబుతున్నారు

సైగాన్ ప్రభుత్వంయొక్క భవిష్యత్తు గురించి వారు ఆలోచిస్తున్నారు. అమెరికన్లకు తమదేశంలో స్థానంలేదని కూడా వారు గుర్తిస్తున్నారు.

సైగాన్ అంతరంగిక పరిస్థితి అదుపులో పెట్టడంలో అమెరికను ఎదుర్కొంటున్న చిక్కులలో ఒకటి అక్కడి సామాజికవర్గాలలో పస్తున్న నిరసనాభావం వారంతా పూర్తిగా పైరాశ్యత చెందివున్నారు ప్రభుత్వంలో రోజుకొకమార్పు జరుగుతోంది. అతకంటే పెద్ద సమస్య ఏమిటంటే తొత్తులలో ఎవరిని నమ్మి ఎవరిని గద్దెదెక్కించినా ఫలితం ఏమీ వుండటం లేదు దడిలబిగుసుకుపోవడం లేదు ప్రతివారూ కోరేది ఒక్కటే అమెరికన్లు దేశాన్ని విడిచి వెళ్ళిపోవాలి, దక్షిణ వియత్నామ్ ప్రజలే తమ వ్యవహారాలను చక్కబెట్టుకోవాలి.

A NEW INVENTION

రేడియోగానూ కెమెరాగా టార్చి లైటర్ కిడియో, సైకిల్ లేక మీకు నచ్చిన వేరైనా ఇతర విలువైన వస్తువులను మా నూతన అమ్మకపు స్కీము ద్వారా రు. 10-50లకు పొందండి. మీ చిరునామా ఇంగ్లీషులో వ్రాయండి

RUBY TRADERS (A.B.S)
5A/19, Darya Ganj, DELHI-6

బాల్ బేరింగులు, బెల్టింగ్స్, పాపింగులు, పుల్లీలు, పైపులు, పైప్ ఫిటింగ్స్, రెడ్ మరియు బ్లాక్, జాయింటింగ్స్, రైస్ మిల్ విభాగాలు సరసమైన ధరలకు మా వద్ద లభించును.

కుమార్ మిల్ స్టోర్స్

కరీంనగర్ మహాత్మాగాంధీ రోడ్. కాశీగంజ్ వద్ద, నిజాంబాద్

జూపిటర్

రోలింగ్ షట్టర్స్ అండ్ ఇంజనీరింగ్ వర్క్స్

7-678, బాజార్ హైదరాబాద్
ఫ్యాక్టరీ సి-23 సనత్‌నగర్
(ఫోన్లు : 35942—39039)

సీతారామ జనరల్ స్టోర్స్ (ఎజన్సీస్)
తిరుపూర్, కోయంబత్తూరు, మదురై, మధురాంతకం, సింగరాయకొండ

కొత్త చిట్‌లు
తక్కువ వ్యవధి
నెలలు 25 సభ్యులు

నెల చందా	చిట్ విలువ
రు. 100	రు. 2500
రు. 50	రు. 1250
రు. 30	రు. 750
రు. 20	రు. 500

దీర్ఘ వ్యవధి
నెలలు 50 సభ్యులు

నెల చందా	చిట్ విలువ
రు. 50	రు. 2500
రు. 30	రు. 1500
రు. 20	రు. 1000

నేడే చేరండి :
మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
ఆబిడ్ సెంటర్ హైదరాబాద్-1
ఫోన్ : 43225
(Kiron)

వాణిజ్య భూమి

బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజి

వారాంత సమీక్ష

బొంబాయి జూన్ 12

ఈవారం మొత్తం మీద బొంబాయి స్టాక్ ఎక్స్ఛేంజిలో వ్యాపారం పెరుగుదల ధోరణులోనే సాగింది. నేషనల్ రేయాన్స్, స్టాండర్డ్ మిల్స్ కాకా కెమికల్స్ వాటాలలో వ్యాపారం పెర్కొనదగినదిగా ఉంది. అయితే బొంబాయి-పూనా సెక్షన్‌లో విద్యుచ్ఛక్తి కోత కొంత వరకు తీర్ల ధరలలో పెరుగుదలను అదుపులో పెట్టగలిగింది.

స్టీల్స్‌లో ఇండియన్ ఐరన్స్ వాటాల ధర నిలకడగా ఉండగా కాకా ఆర్డినరి వాటాలధర నిశ్చలంగానే ఉంటూ వచ్చింది.

టెక్స్‌టయిల్స్‌లో వెంచరి మిల్స్ స్టాండర్డ్ మిల్స్ వాటాల ధరలు మెరుగుగా ఉన్నాయి.

స్టీల్స్:- కాకా ఆర్డినరి 154-50, (155-75), ఇండియన్ ఐరన్ 25-70 (25-40)

టెక్స్‌టయిల్స్- బొంబాయి డైయింగ్ 55-70, (55-50) సెంట్రల్ ఇండియా 79-50 (77-50) వెంచరి మిల్స్ 541-50, (534-00) ఇండియా యునైటెడ్ ఆర్డినరి 15-86, (15-20), కోహినూర్ 299-00, స్టాండర్డ్ 430-00, (419-00).

మిశ్రమజాబితా - ఎ.సి.సి 149-00 బేలాపూర్ మగర్ 190-00, (185-00) బొంబాయి బర్మా 47-70, (46 50), బొంబాయి పెట్రోల్ 1-42 ఇండియన్ కాపర్ 8-04. నేషనల్ రేయాన్స్ 390-50, (389-00) హిందుస్తాన్ మోటార్స్ 16-60, ప్రీమియర్ ఆటో 83-50 (82-00), ప్రీమియర్ కన్‌స్ట్రక్షన్ 185-00 (182-50) సిండియా 14-24 (18-48) కాకా కెమికల్ 19-28. (18-60) టెల్కో 238-25 (235-50), అహ్మదాబాద్ ఎలెక్ట్రిక్ 96-00. యు.సి.ఒ బ్యాంకు 68-00.

ప్రతి:- ప్రతి వారాంతపు మార్కెట్‌లో వ్యాపారం దృఢంగా సాగింది. వ్యాపారం స్వల్పంగా జరిగినా విడవకుండా జరుగుతూనే వచ్చింది.

ఐ. సి. సి మొగలాయీ జరిల్లా (ఆగస్టు) 778-50 నుండి 776-75కు పెరిగింది

నూనెగింజలు:- నూనెగింజల మార్కెట్‌లో వ్యాపారం విరివిగానూ మరీ కాకగానూ సాగి అవిసెలధర మెరుగుగా ఉంది ఆముదాలలోనూ పెండర్లు లేకపోవటం, మార్కెట్‌లోకి ప్రయత్నాలు స్వల్పంగా ఉండడం వీటిధర పెరుగుదలకు ముఖ్యకారణమైనాయి.

ఆముదాల ధర (జూన్) 81-45 నుండి 83-80 పెరిగింది. (సెప్టెంబరు) ముగింపు 81-10 (రెడీ) ముగింపు 1-00. (రెడీ) ఆముదం 16-95 వేరుసెనగ రెడీ 62-75 వేరుసెనగ నూనె 24-80.

అవిసెలు (జూన్) 103-80, (సెప్టెంబరు) 102-25 అవిసెలు (రెడీ) 53-00 అవిసెనూనె (రెడీ) 21-25

యూనిట్ రేటు

బొంబాయి జూన్ 12

సోమవారంనాడు (14వ తేదీ) యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ రేటు.

అమ్మకపు ధర 10-60 తిరిగి కొనుగోలు ధర 10-10.

కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజి

కలకత్తా జూన్ 12

నేడు కలకత్తా స్టాక్ ఎక్స్ఛేంజిలో స్వల్పంగా జరిగిన వ్యాపారంలో పెక్కు కంపెనీల వాటాలధరలు తగ్గుదల ధోరణిలో ఉన్నాయి.

ముగింపు ధరలు (జూన్ 12)

క్లియర్డ్ సెక్యూరిటీలు:-

బిల్లా జనపనార 28-00 డన్‌లప్ రబ్బర్ 24-62. ఇండియన్ అల్యూమినియం 29-75 గెస్ట్ కీన్ విలియమ్స్ 21-44 ఇండియన్ కాపర్ 2-89 హిందుస్తాన్ మోటార్స్ 16-62 కాటన్ 7-19. కేశోరామ్ ఇండస్ట్రీస్ 28-81. రోహ్‌టాస్ ఇండస్ట్రీస్ 8-56 ఓరియంట్ పేపర్ 34-10, టెక్‌స్టయిల్స్ మెమినరి 22-10.

నాన్ క్లియర్డ్ సెక్యూరిటీలు:- 3 శాతం గవర్నమెంటు పేపర్ 54-40. 3 శాతం (1986) 56-70. 4 శాతం (1972) 96-50, 4 శాతం (1973) 96-50

కాటన్స్:- జయశ్రీ 12-06

జనపనార:- గ్యాంజెస్ 10-94

న్యూ సెంట్రల్ 7-56.

మైనింగ్స్:- మెటల్ కార్పొరేషన్ 5-00

కెమికల్స్:- ఆల్కాలీ 28-81. ఎలక్ట్రిక్స్: కలకత్తా 14-81.

ఇంజినీరింగ్ కంపెనీలు:-బ్రిటానియా బిల్డింగ్స్ 2-81, బర్న్ కంపెనీ220-00 కెన్సల్ 21-75. కుమర్ ధూలి 4-84 నేషనల్ బరన్ 5-12 సేన్ రాలీ 12-87.

ఇన్సూరెన్స్:-రుపీ జెనరల్ 11-56

మిశ్రమజాబితా:- అమెరికన్ రిఫ్రిజిరేటర్ 9-62. పనియాటిక్ ఆక్సిజన్ 6-50 బ్రిటిష్ ఇండియా కార్పొరేషన్ 9-12. బ్రిటానియా బిస్కట్ 86-25 క్లైవ్‌రో 8-85 తుక్ అల్లి మూ 7-19 గ్వాలియర్ రేయాన్స్ 38-75 హిందుస్థాన్ అలూమినియమ్ 13-50 హిందుస్తాన్ స్క్వేర్ 14-87 ఇంటెక్ టెక్స్ 5-81, కె. కె. సింథెటిక్స్ 11-50 మెటల్ బాక్సు 7-08. ఎస్ ఎస్. డంకన్ 8-69 యూనియన్ కార్బైడ్ 27-00.

పేపర్ మిల్స్:-నిర్మూప్ 11-16 టిటాఘడ్ 9-00

మిస్పింగ్:-ఇండియా స్టీమ్‌షిప్ 5-97

సుగర్స్:-తుల్సిపూర్ 6-50.

టీ:-నాగాయ్‌సురి 143 00, పత్రికొలా 147-00.

ప్రిఫరెన్స్ వాటాలు:- దాల్మియా సిమెంట్ (భారత్) 7-56 ఇండియన్ ఐరన్ 72-25. హిందుస్తాన్ అల్యూమినియమ్ 126-00, ఎగువ గ్యాంజెస్ సుగర్స్ 70-00.

బొంబాయి మార్కెట్

శనివారం, 12-6-1965

వెండి రెడి	297-00
పుదిన	97-00
పాదరసం	4500-00
కర్పూరం	29-00
రాగి	980-00
సీసం	500-00
తగరం	808-00
తుత్తునాగం	470-00
కొబ్బరి నూనె	42-25
మిరియాలు	210-00
లవంగాలు	850-00
నూనెగింజలు రెడీ	
వేరుసెనగ పెద్దవి	62-50
నిజాం	63-00
కోరమాండల్ రెడీ	64-75
అవిసె పెద్దవి	53-00
అవిసె చిన్నవి	51-75
ఆముదాలు పెద్దవి	41-00
ఆముదాలు (మదాస్)	40-50
వేరుసెనగ నూనె	24-70
అవిసె నూనె	21-25
ఆముదము (మొదటి)	19-00
ఆముదము (రెండు)	16-95

జూలై నెలలో ఉగాండా ప్రధాని భారతదేశ పర్యటన

న్యూఢిల్లీ, జూన్ 12 (యు ఎన్ ఐ)

ఉగాండా ప్రధాని మిల్టన్ ఒబోటే ఇండియాకు అధికారపర్యటన నిమిత్తం జూలై మాసాంతాన వస్తారని అభిజ్ఞ వర్గాలవల్ల తెలుస్తుంది

ఇటీవల విదేశ వ్యవహారాలశాఖ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్ ఉగాండాకు వెళ్లినపుడు భారతదేశం సందర్శించడానికి మిల్టన్ ఒబోటెను ఆహ్వానించారు.

భారతదేశంలో పర్యటించడానికి కెన్యా ప్రెసిడెంటు జోమో కెన్యాటాను కూడా శ్రీ స్వరణ్ సింగ్ ఆహ్వానించారని, ఆయన ఈ ఆహ్వానానికి అంగీకరించారని తెలుస్తుంది. కాని ఆయన పర్యటించే తేదీలు ఇంకా నిర్ణయం కాలేదు.

తాత్కాలిక సహాయం సమస్య పరిశీలన

వేతనాల కమిషన్ స్పష్టీకరణ

హైదరాబాద్, జూన్ 11

రాష్ట్రప్రభుత్వం నియమించిన వేతనాల కమిషన్‌ను ప్రారంభించలేదనే అభిప్రాయం కొన్ని వర్గాలలో ఉన్నటు తెలుస్తున్నదన్ని. కాని ఈ అభిప్రాయం సరైనదికాదని వేతనాల కమిషన్ నేడు జారీచేసిన పత్రికా ప్రకటనలో తెలియచేసింది

ఈనెల 8వ తేదీన జారీచేసిన పత్రికా ప్రకటనలో పేర్కొన్నటు తాత్కాలిక సహాయం సమస్యపై వేతనాల కమిషన్ 1965 మే నెలలోనే పరిశీలన ప్రారంభించి. తాత్కాలిక సహాయంపై తమ వాదాన్ని వివరించాలని కోరుతూ పరిగణన పొందిన ఉద్యోగులకు సంఘాలకు లేఖలు పంపినటు ఆప్రకటనలో తెలిపారు.

వేతనాల కమిషన్ కార్యాలయానికి వచ్చినవిజ్ఞప్తులను పరిశీలిస్తున్నారనీ కమిషన్ కార్యదర్శిగా శ్రీ ఎన్ కె మురళీ ధరరావు ఈ నెల 8వ తేదీన వాగ్దానాన్ని స్వీకరించారనీ కార్యదర్శి కార్యాలయం సచివాలయంలో ఆర్థిక శాఖలో పర్యాలైనదనీ వేతనాల కమిషన్‌కు పంపదలచిన ఉత్తరాలను కార్యదర్శి చిరునామాకు పంపవచ్చునని ఆ ప్రకటనలో తెలిపారు

"శిఖరాగ్ర సభ స్థలం మారిస్తే ఆఫ్రికా రాజ్యాల సంస్థ విచ్ఛిత్తి తథ్యం"

లాగోస్ జూన్ 12 (రాయిటర్)

వచ్చే సెప్టెంబరులో జరగనున్న ఆఫ్రికా రాజ్యాలశిఖరాగ్ర సభ స్థలాన్ని ఆడ్డిస్ అబాబా నుండి మార్చడానికి యత్నించే పక్షంలో ఆఫ్రికా రాజ్యాల సమైక్యతా సాధన సంస్థ విచ్ఛిన్న మవుతుందని ఆఫ్రికా రాజ్యాలమంత్రిమండలి అవమావేశంలో ప్రసంగిస్తూ ఘనా విదేశాంగ మంత్రి బోటెయో సిన్న అన్నారు

ఫ్రెంచుభాష మాట్లాడే ఆఫ్రికా రాజ్యాలలో విద్రోహకార్యాలాపాలను ఘనా బలపరుస్తున్నదనే ఆదేశాల ఆరోపణలనుకూడా ఆయన తిరస్కరించినట్టు సమావేశ వర్గాలు తెలిపారు.

విద్రోహ కార్యకలాపాలు జరిపే నిమిత్తం ఘనాలో సైనిక శిక్షణ నివ్వడానికి శిబిరాలు ఏర్పాటుచేసారనే ఐవరీ కోస్ట్ మొదలైన దేశాల ఆరోపణలు కేవలం "కట్టు కథ"అని ఈ మండలి రహస్య సమావేశంలో దోట్సియో అన్నట్టు ఆ వర్గాలవారు అన్నారు.

పాకిస్తాన్ ఫైటర్లు భారత విమానాన్ని వెంటాడిన సంఘటన

కలకత్తా, జూన్ 12 పిటిఐ

తూర్పు పాకిస్తాన్ మీదుగా గౌహతి నుండి కలకత్తా వస్తున్న ఇండియన్ ఎయిర్‌లైన్స్ కార్పొరేషన్ వారి సైక్లామాస్టర్ విమానాన్ని పాకిస్తాన్ యుద్ధ విమానాలు కొంతసేపు వెంటాడినట్టు తెలుస్తున్నది.

ఈ సంఘటన గతవారంలోజరిగింది ఈ విమాన ప్రయాణాన్ని గురించి ముందుగానే తెలపడం జరిగింది. ఆ నిర్ణీత కార్యక్రమం ప్రకారం గౌహతి నుండి ఆ విమానం వచ్చింది ఆ విమానం సురక్షితంగా కలకత్తా చేరినది.

సహకార బ్యాంకులకు డిపాజిట్లు భీమా పథకం వర్తింపు

వీలైనంత త్వరలో సాధ్యం కాగలదని రిజర్వ్ బ్యాంకు గవర్నర్ ప్రకటన

అహమ్మద్‌నగర్, జూన్ 12 (పి. టి. ఐ)

బ్యాంకు డిపాజిట్ల భీమా పథకాన్ని సహకార బ్యాంకులకు కూడా వర్తించేటట్టు వీలైనంత త్వరలో విస్తరించాలని రిజర్వ్‌బ్యాంకు, కేంద్రప్రభుత్వం నిర్ణయించాయని రిజర్వ్‌బ్యాంకు గవర్నర్ శ్రీ పి సి భట్టాచార్య నేడిక్కడ తెలిపారు.

అయితే ఈ చర్య గైకొనడానికి ముందు ఒకపరమ పూర్తిగావలసి ఉన్నదని అదేమిటంటే ఈ బ్యాంకుల నిర్వహణలో రిజర్వ్‌బ్యాంకుకు కొంత అధికారం ఉండాలని అన్నారు.

రాజ్యాంగం ప్రకారం సహకార బ్యాంకులను కేంద్ర బ్యాంకింగ్ చట్టం కిందకు తీసుకురావడానికి వీలులేదు కనుక రాష్ట్రశాసనసభలు తమ బ్యాంకింగ్ చట్టాలను రిజర్వ్‌బ్యాంకుకు అధికారాలనుకల్పిస్తూ సవరించాలని ఆయన సూచించారు.

చాగ్లా పై అలీగఢ్ పూర్వ విద్యార్థుల సంఘ అవిశ్వాసం

పాట్నా, జూన్ 12 పిటిఐ)

అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీవ్యవహారాల సందర్భంలో కేంద్రవిద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. సి. చాగ్లా అనుసరించిన విధానాన్ని పురస్కరించుకొని అలీగఢ్ ముస్లిం యూనివర్సిటీ పాత విద్యార్థుల సంఘ సమావేశంలో మొన్నటిరోజున "అవిశ్వాసం"ప్రకటిస్తూ తీర్మానించారు.

కేంద్రవిద్యాశాఖ మంత్రి"ముస్లింల విశ్వాసాన్ని కోల్పోయారని"ఈ తీర్మానంలో పేర్కొన్నారు.

"ముస్లింల సాంస్కృతిక, మత సంబంధమైన హక్కులను, ప్రయోజనాలను పూర్తిగా లక్ష్యపెట్టక పోవడం రాజ్యాంగం ఇచ్చే హామీలను కూడా నిర్లక్ష్యం చేయడం, భారత దేశంలో మిక్కిలి పెద్దది, ప్రధానమైనదియైన అల్పసంఖ్యాకవర్గంలో ఆగ్రహం ఆందోళన కలిగిస్తున్నాయని" ఈ తీర్మానంలో వివరించారు

చౌఎన్-లైపై కెన్యా సెనేట్‌లో తీవ్రవిమర్శ

నైరోబి జూన్ 12 (రాయిటర్)

చైనా ప్రధాని చౌఎన్-లైపైన ఘనాలధ్రుడు ఎన్. క్రుమాపై కెన్యా సెనెట్‌లో నిన్న తీవ్ర విమర్శలు జరిగాయి

ఆఫ్రికా ఖండమంతటా విప్లవాలకు అనుకూలమైన వాతావరణం ఉన్నదని చౌఎన్-లై ఇటీవల చేసిన ప్రకటనను కెన్యా ఆర్థికమంత్రి జేమ్స్ గిచురు విమర్శించారు.

మారణద్రవ్యం కంట్రోలుకు సంబంధించినవివరణబిల్లుపై చర్చజరిగిన సందర్భంలో ఈ విమర్శలు జరిగాయి

దొంగరాటాలు మనదేశంగుండా అయుధాలు పంపడంమాత్రమే చైనాకు తెలుసని ఆయన అన్నారు.

తూర్పు ఆఫ్రికా రాజ్యాల మధ్య ఎన్. క్రుమా విభేదాలు కల్పిస్తున్నారని సెనేటర్ క్లెమంట్ లుబెంబెలాన్నారు పశ్చిమ ఆఫ్రికా రాజ్యాలను. తాను సమైక్యపరచలేనందుకు తూర్పు పాకిస్తాన్ పరిమాణాన్ను బలహీనపరచడానికి టాంజానియా, ఉగాండాపై చైనా తన ఏజంటులుదిని ఉపయోగిస్తున్నదనికూడా ఆయన అన్నారు.

రష్యా అణు పరిశోధనా కేంద్రంనుండి చైనీస్ శాస్త్రజ్ఞుల నిష్క్రమణ

మాస్కో, జూన్ 12 (పి.టి ఐ)

మాస్కో సమీపంలోని దుబ్నా నయుక అణు పరిశోధనా కేంద్రంలో పనిచేస్తున్న చైనీస్ శాస్త్రజ్ఞులు స్వదేశానికి వెళ్ళిపోయారని తెలుస్తున్నది.

వారు వెళ్ళిపోవడానికి అధికారికంగా కారణాలేవీ తెలియనప్పటికీ శాంతియుత ప్రయోజనాలకు అణుశక్తి వినియోగంపై పరిశోధనలు చేయడం వారికి ఇష్టంలేదని తెలుస్తున్నది

ఈ చైనీస్ శాస్త్రజ్ఞులను అణ్వస్త్రాల నిర్మాణంగురించి పరిశోధనలు జరపడానికి పెకింగ్‌కు పిలిపించారని పరిశీలకులు భావిస్తున్నారు.

ఒరిస్సాలో ఎన్నికల గురించి కేంద్రం నిర్ణయం గైకొనలేదట

భువనేశ్వర్, జూన్ 12 (పి.టి ఐ)

ఒరిస్సా అసెంబ్లీకి ప్రస్తుత అసెంబ్లీ పదేళ్ళ గడువు ముగియగానే 1966లో ఎన్నికలు జరపాలా లేక దేశంలోని ఇతర రాష్ట్రాలన్నిటితోపాటు 1967లో జరపాలా అనే విషయంపై కేంద్రప్రభుత్వం ఇంకా ఒక నిర్ణయానికి రాలేదని కాంగ్రెస్ అధ్యక్షుడు కామరాజ్ నేడిక్కడ విలేకరులతో అన్నారు

మీపార్టీ అభిప్రాయ మేమిటని ప్రశ్నించగా అదిప్పుడు పార్టీముందు పరిశీలనలో లేదని, పరిశీలనకు ఎవరైనా తెచ్చినప్పుడు చూడగలమని అన్నారు.

ఎలిజబెత్ రాణి "నెహ్రూ ప్రదర్శన" సందర్శన

లండన్ జూన్ 12 రాయిటర్

బ్రిటిష్ రాణి ఎలిజబెత్, ఎడింబరో డ్యూకు ఉభయులూనిన్న నెహ్రూప్రదర్శనను సందర్శించారు

లండన్ కౌన్సిల్ చైర్మన్ హెలాల్లు షియార్ మన్, లండన్‌లోని భారత హైకమిషనర్ డాక్టర్ జీవరాజ్ మెహతా, కామన్‌వెల్త్ వ్యవహారాల మంత్రి అర్థర్ బాడిమ్‌టన్ మొదలైన ప్రభృతులు వారికి స్వాగతమిచ్చారు.

సోమయాజుల రిట్ పిటిషన్ హైకోర్టులో పరిశీలనకు స్వీకారం

హైదరాబాద్ జూన్ 12

గుంటూరు జర్నలిస్టు శ్రీ బి సోమయాజులను ఉద్యోగంలోనుండి తొలగిస్తూ "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" పత్రిక యాజమాన్యవర్గం గైకొన్న చర్య సరియైనదేనని గుంటూరు లేబర్ కోర్టు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా ఆంధ్రప్రదేశ్ యూనియన్ ద్వారా ఆయన దాఖలు చేసుకున్న రిట్ పిటిషన్‌ను రాష్ట్ర హైకోర్టులో న్యాయమూర్తి శ్రీ గోపాలకృష్ణన్ నాయర్ పరిశీలనకు స్వీకరించారు

చట్టవిరుద్ధం తనకు పరిహారంరావాలని శ్రీ సోమయాజులు చేసుకొన్న అభ్యర్థనను కూడా లేబర్ కోర్టు తోసిపుచ్చినది.

తన రిట్ పిటిషన్‌లో శ్రీ సోమయాజులు లేబర్ కోర్టు అవార్డులోపభూయిష్టమైనదని వాదించారు. తన వృత్తి జర్నలిజం కాదని నిరూపించడానికి లేబర్ కోర్టుగైకొన్న ఆధారాలు సరియైనవికావని తాను పిటిషన్ దాఖలుకు కూడా పనిచేస్తున్నందునూర్తిగా ఎక్స్‌ప్రెస్ పత్రికల యాజమాన్యంలో పని చేయడంలేదు అదుపేత జర్నలిస్టుకాదని లేబర్ కోర్టు గైకొన్న నిర్ణయం కూడా తప్పని ఆయన పేర్కొన్నారు

1955 సంవత్సరపు వర్కింగ్ జర్నలిస్టుల చట్టం సెక్షన్ 2 (ఎఫ్)కు సుప్రీం కోర్టు ఇచ్చిన వ్యాఖ్యానాన్నుసరించి వార్తాసేకరణ విలేకరికూడా వర్కింగ్ జర్నలిస్టేనని దరఖాస్తుదారు స్పష్టంచేశారు. ఇదిలాగా తనకు వచ్చేఆదాయం అస్తులు ఉన్నందుకు యాదృచ్ఛికంగా వచ్చినదే తప్ప అది వృత్తిద్వారా వచ్చినదికాదని, తనవృత్తిని నిర్ణయించడానికి ఆ ఆదాయాన్ని పరిగణనలోకి తీసుకోడానికి వీలు లేదని ఆయన పేర్కొన్నారు అందుచేత లేబర్ కోర్టు అవార్డును రద్దుచేస్తూ సరి యొరిరీ రిట్ కాని మరే ఇతర రిట్ కాని జారీచేయవలసి ఆయన కోరారు.

దరఖాస్తుదారు తరపున అడ్వొకేట్ శ్రీ వి. ఎ. చౌదరీ హాజరైనారు.

చక్కెర పంపిణీ బాధ్యత ఆహారధాన్యాల కార్పొరేషన్ స్వీకరించే సూచన

నిజామాబాద్‌లో నటరాజన్ వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)
నిజామాబాద్, జూన్ 12

ఇక్కడకి ధ్యాయిపూరాలో ఆహారధాన్యాల కార్పొరేషన్ జిల్లా ఆఫీసుకు కలెక్టరు శ్రీ అయకర్ పి. జాన్సన్ ప్రారంభోత్సవం జరిపారు.

కార్పొరేషన్ పాంతీయ మేనేజరు శ్రీ కె. వినటరాజన్ ఈ సందర్భంలో జరిగిన సభకు అధ్యక్షత వహించారు

వంటాయతీరాజ్ శాఖ డిప్యూటీ సెక్రెటరీ శ్రీ మజహరుల్‌హక్ ఆదిలాబాద్ జిల్లా కలెక్టరు శ్రీ రాజమౌళి కూడా ఈ సమావేశానికి హాజరైనారు.

కార్పొరేషన్ నిర్వహించే విధులగురించి శ్రీ నటరాజన్ వివరించారు. వర్తకులను వ్యాపార రంగంలోనుండి తొలగించడం కార్పొరేషన్ ఉద్దేశం కాదని, ఉత్పత్తిదారుకు, కొనుగోలుదారుకు ఇబ్బందికలుగకుండా మధ్యదళారీ వ్యవస్థను తొలగించడం లక్ష్యమని శ్రీ నటరాజన్ అన్నారు ఉత్పత్తిని హెచ్చించడానికికూడా కార్పొరేషన్ కృషి చేయగలదని ఆయన చెప్పారు. ఉత్పత్తిదారుకు ఆహారధాన్యాల సరఫరాచేసిన 72 గంటలలో డబ్బుముట్టజెప్పడంశరుగగగలదనిఆయన ప్రకటించారు.

గోధుమను, గోధుమ వస్తువులను కార్పొరేషన్ నేరుగా సరఫరా చేయగలరనికూడా ఆయన ప్రకటించారు.

చక్కెర పంపిణీ పూర్తిగాధ్యతలను కార్పొరేషన్ స్వీకరించాలని యోచిస్తున్నదని శ్రీ నటరాజన్ అన్నారు.

నిజామాబాద్ ఆఫీసు ఆదిలాబాద్ జిల్లా వ్యవహారాలకూడా చూస్తుందని ఆయన తెలిపారు.

ఉభయ జిల్లాల కలెక్టరు కార్పొరేషన్‌కు నిర్వహణాలా సహకరించగలమని హామీ నిచ్చారు.

కార్పొరేషన్ జిల్లా శాఖ మేనేజర్ శ్రీ సి యస్. రెడ్డి వందన సమర్పణ చేశారు.

నగరంలో 19 న కార్బన్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, జూన్ 12 (పి టి ఐ)

పరిశ్రమల శాఖ కేంద్ర మంత్రి శ్రీ టి. ఎన్. సింగ్, హైదరాబాద్‌లోని ప్రాంతీయ రిసెర్చి లేబరేటరీవద్ద రోజుకు రెండు టన్నులు ఉత్పత్తిచేసే కార్బన్ ఫ్యాక్టరీకి ఈ నెల 19 న పారంభోత్సవం జరుపుతారు.

16 లక్షల రూపాయలు వ్యయంతో నిర్మించే ఈ ఫ్యాక్టరీకి కావలసిన యంత్రాల సమూహాలను లేబరేటరీ రూపొందించింది ఇవి సానిక రంగా హైదరాబాద్‌లో నిర్మించబడినాయి ఈ ఫ్యాక్టరీలో ఉత్పత్తిచేసే కార్బన్‌వల్ల వటా 12 లక్ష రూపాయలు విడువగల విదేశీమారక ద్రవ్యం మిగిలుతుంది.

త్రివేండ్రంలో టాక్సీల వారి సమ్మె విరమణ

త్రివేండ్రం జూన్ 12

నగరంలో టాక్సీల సమ్మెనేటితో ముగుసుంది సమ్మెవిరమించాలని టాక్సీ యజమానులు నేటి రాత్రి నిర్ణయించారు.

జ్యోతిషము

మీ చిక్కు సమస్యలకు కిస్టల్-గేజింగ్ పద్ధతిద్వారా సరియైన సమాధానములు పొందుటకు పత్రికల ద్వారా తీసిక విశేషములు. వయంకాని అన్ని మొండి వ్యాధులు ఆత్మ సంబంధంగా కాగుచేయ బడును

సంప్రదించండి:- పండిట్ ఎల్మెర్
పబ్లిక్ గార్డెన్ రోడ్, చర్చివద్ద
(కాపల్ రోడ్)
హైదరాబాద్. ఫోన్: 35998

(R-3305)

ట్రెయినింగ్

మంచి ఉద్యోగావకాశములుగల టెలిఫోను ఆపరేటర్లుగను టెలిగ్రాఫిస్టులుగను వైర్‌లెస్ ఆపరేటర్లుగను శిక్షణ పొందుటకు PUC, HSC, SSLC. Matric Passed or Failed విద్యార్థినీవిద్యార్థులు కావలెను పూర్తివివరములకు 0-50 పైసల స్టాంపు పంపవలెను

(Regd. by Govt.)
P. KRISHNA REDDY,
U. T. T. COLLEGE,
M. J. Road, WARANGAL A.P.

ప్రకటన

శ్రీ నల్గొండ జిల్లా భువనగిరి తాలూకా యాదగిరిగుట్ట లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము వారిచే నడిపబడు శ్రీ లక్ష్మీనృసింహస్వామి సంస్కృత విద్యాపీఠమున ఉస్మానియా యూనివర్సిటీ సంస్కృత ఎస్సెస్సెల్సీ-ప్రీఎస్సెస్సెల్సీ మరియు క్రింది తరగతులలో విద్య నభ్యసించు తెలంగాణా ప్రాంతము విద్యార్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

వసతులు: ఈ విద్యాపీఠమున విద్యార్థులకు ఉచిత భోజన, నివాసములు, మరియు ఉచిత విద్యాసౌకర్యములు కలవు.

అర్హతలు: విద్యార్థిగా ప్రవేశమును గోరువారు (5) గ్రేడు ఎలిమెంటరీ ప్యాసయిన T.C. కలిగియుండవలెను. లేదా-సంస్కృత భాషలో పరీక్షయందు కల్గియుండవలెను. వయస్సు సం. నుండి 12 లోపుగా నుండవలెను గమనిక: దరఖాస్తులు జూలై 10వ తేదీ లోపున ఈ క్రింది సంతకముగల వారికి చేరవలయును. జూలై 15వ తేదీ ప్రవేశ పరీక్షకు స్వంత ఖర్చులతో హాజరు కావలయును.

(వై. బప్పయ్య)
యెగ్జిక్యూటివ్ ఆఫీసరు
శ్రీ లక్ష్మీనృసింహస్వామి దేవస్థానము
యాదగిరిగుట్ట

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విద్యాశాఖ

ప్రకటన

దిగువ తెలిపిన శిక్షణకొరకు తెలంగాణా ప్రాంత వాస్తవ్యులనుంచి దరఖాస్తులు తీసుకోబడును ఈ శిక్షణ రెండు సంవత్సరాలపాటు గవర్నమెంట్ బేసిక్ ట్రెయినింగ్ స్కూల్, విశాఖపట్నం, నేరేడ్‌మెట్ (బొలారం.) హైదరాబాద్‌లో ఇవ్వబడుతుంది.

సెకండరిగ్రేడ్ బేసిక్ ట్రెయినింగ్: బి. టి. ఎస్(విశాఖపట్నం) - 100
బి. టి ఎస్ (నేరేడ్‌మెట్) - 100

ఈ కోర్సులో చేరడానికి హెచ్. ఎస్. సి. హెచ్ ఎస్. సి, (మల్టీ పర్పస్) ఎస్. ఎస్. ఎల్. సి. లేక వాటితో సరిసమానమైన పరీక్షలో ఒకే ప్రయత్నంలో ఉత్తీర్ణులై వుండాలి విశ్వవిద్యాలయ కోర్సులకు లేక పబ్లిక్ సర్వీసులకు అర్హతతో పైన తెలిపిన పరీక్షలను భాగాలుగా ఉత్తీర్ణులైనవారికి కూడా ప్రవేశముంటుంది. విశ్వవిద్యాలయ కోర్సులకు పబ్లిక్ సర్వీసులకు అర్హత లేకుండా భాగాలుగా పాసయినవారికి పూర్తి అర్హతలున్నఅభ్యర్థులు లేనిపక్షంలో అవకాశ మివ్వబడుతుంది. బోధనాభాష తెలుగు ఒక్కటే.

వయస్సు: 1-7-65 తేదీనాటికి 16 సంవత్సరాలు నిండి 25 సంవత్సరాలు పూర్తి కాకుండా వున్నవారే ఈ కోర్సులో చేర్చుకో బడుతారు. అయితే షెడ్యూల్డుకాస్ట్స్ షెడ్యూల్డు ట్రైబ్స్ అభ్యర్థుల విషయంలో ఈ వయః పరిమితి ఐదు సంవత్సరాలవరకు సడలించబడుతుంది.

వసతి: అభ్యర్థులందరూ హాస్టల్‌లోనే వుండాలి. హాస్టల్‌లో ఉండటం ఇష్టం లేనివారు దరఖాస్తులు పంపనవసరంలేదు.

స్టయిపండ్: 50 సెకండరీ గ్రేడ్ ఒక్కొక్క సెషన్ యొక్క ఎన్నుకోబడిన 40మంది అభ్యర్థులకు మాత్రమే శిక్షణ కాలంలో నెలకు రూ85/-చొప్పున స్టయిపండ్ ఇవ్వబడుతుంది

షెడ్యూల్డు కాస్ట్స్ షెడ్యూల్డు ట్రైబ్స్, క్రిస్టియన్ మతం పుచ్చుకున్న హరిజనుల కోసం మొత్తం సీట్లలో 10 శాతం కేటాయించబడినాయి

శిక్షణ పూర్తయ్యాక విద్యాశాఖలో కనీసం 5 సంవత్సరాలపాటు పని చేస్తామని ఎగ్రిమెంటులో సంతకాలు చేసి ఇచ్చినవారికి అగ్రిమెంటును వాపసిచ్చి సెక్యూరిటీనిఇవ్వాలి. మధ్యలో వెళ్ళిపోయిన పక్షంలో సెక్యూరిటీ ఇ

నగరానికి అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలలోనే పరికరాల ఫ్యాక్టరీ

(ఆంధ్రభూమి విలేకరి)

హైదరాబాద్, జూన్ 12

అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ పరికరాలను ఉత్పత్తిచేసే కర్మాగారాలను హైదరాబాద్‌లో నెలకొల్పడానికై కేంద్రఅణుశక్తి కమిషన్ పదికోట్ల రూపాయలు కేటాయించినది

ఈ కర్మాగారం నిర్మాణం కొరకు రాష్ట్రప్రభుత్వం నగరం సమీపంలోనే 30 ఎకరాల స్థలాన్ని కేటాయించినది.

అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలలో ఉపయోగపడే ఎలక్ట్రానిక్ యంత్రపరికరాల ఫ్యాక్టరీని హైదరాబాద్‌లో నెలకొల్పాలని అణుశక్తికమిషన్ నిర్ణయించడంలో దేశంలో నాలుగవ అణుశక్తి కేంద్రం ఆంధ్రలో, నెల్లూరు జిల్లాలో సోమశిలవద్ద నెలకొల్పవచ్చునని ఆశలు చిగురించినవి. అణుశక్తి కమిషన్ నియమించిన నిపుణులబృందం ఈస్థలం అనుకూలంగా ఉన్నదని ప్రకటించినది శ్రీశైలంవద్ద మరొకస్థలానికి సంబంధించిన ప్రతిపాదననుకూడా ఈ బృందం పరిశీలించినది

నాలుగవ ప్రణాళికాకాలంలో సోమశిలవద్ద అణువిద్యుచ్ఛక్తి కేంద్రాన్ని నెలకొల్పాలని కోరుతూ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి అణుశక్తి కమిషన్ చైర్మన్ డాక్టర్ జె. హెచ్. భాభాకుఉత్తరం వ్రాశారని హైదరాబాద్ నగరానికి ఒకసారి వచ్చివెళ్లవలసినదని ఇదేలేఖలో ఆయన డాక్టర్ భాభాను ఆహ్వానించారని తెలుస్తున్నది.

మిగతా మూడు అణువిద్యుచ్ఛక్తి కేంద్రాలను నెలకొల్పడానికై ట్రాంబే రాణాప్రతాప్ రిజర్వాయర్, మహాబలిపురం వద్ద లాలను ఎన్నికచేశారు.

ఇండోనీషియాతో పోరాటం త్వరలో ముగియవచ్చు

మలేసియా ప్రధాని ఆశాభావం

కౌలాలంపూర్ జూన్ 11 (రాయిటర్)

ఇండోనీషియా-మలేసియాల మధ్య సాగుతున్న అప్రకటితయుద్ధం త్వరలో ముగియవచ్చని తాను విశ్వసిస్తున్నట్టు ప్రధానితుంకు అబ్దుల్ రహమాన్ నేడు ఇక్కడ తెలిపారు.

ఇండోనీషియా సాగిస్తున్న "ప్రతిఘటనోద్యమం సడలిపోయేరోజు ఎంతో దూరంలో లేదని నా విశ్వాసం" అని మలేసియా ప్రధాని అన్నారు.

ఇండోనీషియాతో జరుగుతున్న సైనిక సంఘర్షణలో మలేసియాకు విజయం చేకూరే అవకాశాలు ఇస్తున్నాయనీ ఇవి తాత్కాలికమారయే ప్రమాదంకూడా ఏమీలేదనీ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన అన్నారు. ఉత్తర బోర్నియోలో ముఖ్యంగా పోరాటం జరుగుతున్నది.

రాజకీయ దౌత్యరంగాలలో కూడా మలేసియాకే విజయం లభిస్తున్నదని ఆయన అన్నారు.

భారతవిమానం ప్రయాణీకులకు హెచ్చరిక

లండన్ జూన్ 12 (రాయిటర్)

గత మంగళవారంనాడు ఎయిర్ ఇండియా విమానంలో ఢిల్లీనుండి ఇక్కడికివచ్చిన 99 మందిని వెంటనే డాక్టరును చూడమని హెచ్చరించారు ఆ విమానంలో పదహారేళ్ళ ఒకబాలునికి మశూచి పోకిరిటు అనుమానంవేసి ఈ హెచ్చరిక చేయడం జరిగింది

విమానం మంగళవారం ఉదయం ఢిల్లీనుండి బయలేరి మార్గమధ్యంలో మాస్కోలో ఆగిందని ఆరోగ్యమంత్రిత్వశాఖ ప్రకటించింది

తూర్పుపాకిస్తాన్ యూనివర్సిటీ అధ్యాపకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, జూన్ 11 (పి.టి.ఐ)

తూర్పు పాకిస్తాన్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజనీరింగ్, టెక్నాలజీ శాఖల అసిస్టెంట్ ప్రొఫెసర్లు లెక్చరర్లు మూక ఉమ్మడిగా రాజీనామాలు సమర్పించడానికి సిద్ధపడుతున్నారు.

తమ కోర్కెలను పట్టించని పక్షంలో రాజీనామాలు సమర్పించగలమని అధ్యాపకులు యూనివర్సిటీ పాలకవ్యవస్థకు హెచ్చరిక చేసారు.

ఒప్పందాలకు లోక్‌సభ ధ్రువీకరణ పొందాలి

వాజపేయి సూచన

వారణాశి జూన్ 12 (పి.టి.ఐ)

భారతప్రభుత్వం వివిధదేశాల ప్రభుత్వాలతో కుదుర్చుకున్న అంతర్జాతీయ ఒప్పందాలనన్నిటిని పార్లమెంటుకు సమర్పించి ధృవీకరణ పొందాలని పార్లమెంటులో జనసంఘపక్షం నాయకుడు శ్రీ వాజపేయీనేడు కోరారు.

ఈ విధంగా చేయడానికి వీలుకల్పించే విధంగా రాజ్యాంగాన్ని సవరించడానికి వచ్చేపార్లమెంటు సమావేశంలో తాను ఒకబిల్లు ప్రవేశపెట్టనున్నానని ఆయన ఇక్కడ ఒక పత్రికా ప్రతినిధుల సమావేశంలో వెల్లడించారు.

అమెరికా ప్రభుత్వం ఇప్పటికే యీ పద్ధతిని అనుసరిస్తున్నదని ఆయన చెప్పారు,

దురాక్రమణను ఎదుర్కోవడంలో [illegible] భారత ప్రభుత్వపు సంసిద్ధత [illegible] ఇటీవలి ఆయుధప్రభుత్వం [illegible] మార్చుకున్న విమాత్రం లొంగుబాటుచూపినా తీవ్రంగా ప్రతిఘటించడం జరుగుతుందని అన్నారు

చైనా దురాక్రమణ జరిపిన నాటి కంటే పరిస్థితి ఇప్పుడుచాలా తీవ్రంగా ఉన్నదని దేశంలో పలుచోట్ల పాకిస్తాన్ ఏజంటు విద్రోహచర్యలకు పూనుకుంటున్నారనీ, రైళ్ళపైలెన్లను తొలిగిస్తున్నారనీ పెట్రోల్ పంపులపై దాడి జరుపుతున్నారనీ, పెక్రగ్ ఏజంట్ల చర్యలు కంటె వీరిచర్యలను కనిపెట్టడం కష్టమని ఆయన చెప్పారు.

ఒరిస్సా కాంగ్రెసులో రాజీ చర్చలు విఫలం

భువనేశ్వర్, జూన్ 12 (పి.టి.ఐ)

ఒరిస్సా కాంగ్రెస్‌లోని మంత్రివర్గ పదవులకు తిరుగుబాటు వర్గానికి మధ్య రాజీ సాధించేయత్నం విఫలమైనది.

ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ ఒరిస్సానుండి ఎన్నికైన పార్లమెంటు సభ్యుల సమష్టి సమావేశంలో పై విషయం ప్రకటించారు.

డాక్టర్ హరేకృష్ణ మెహతాబ్ అభ్యర్థనపై ఐక్యతాసాధనకై ఇరువర్గాల నాయకులతో టి.పి.సి.సి అధ్యక్షుడు శ్రీ విజయకుమార్ పాణి గత నెల 15వ తేదీ నుండి చర్చలు జరుపుతున్నారు, తిరుగుబాటువర్గ నాయకుల విముఖత్వం వలన చర్చలు విఫలమైనాయని ఈ సమావేశంలో ఆయన తెలిపారు.

శ్రీ బిజుపట్నాయక్ కూడా, మరికొంతమంది కాంగ్రెస్ నాయకులూ వ్యతిరేకంగా వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరుపడానికి ఒక కమిషన్‌ను నియమించాలని తిరుగుబాటు నాయకులు పట్టుబట్టడం కూడా చర్చల వైఫల్యానికి మరో కారణమని ఆయన అన్నారు.

ఇరువర్గాల తోటి చర్చలు జరిపే పని ఇక మానివేస్తున్నానని, ఈ విషయాన్ని కాంగ్రెస్ అధ్యక్షునికి వదలి పెడుతున్నానని ఆయన అన్నారు.

కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు

తిరుగుబాటువర్గ సభ్యులెవరూ సమావేశానికి హాజరుకాలేదు.

చర్చలు కొనసాగగలవని కామరాజ్ ప్రకటన

కలకత్తా, జూన్ 12 (పి.టి.ఐ)

ఒరిస్సాలోని కాంగ్రెసీ తిరుగుబాటు వర్గ నాయకులతో చర్చలు కొనసాగగలవని కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ తెలిపారు.

భువనేశ్వర్ నుండి ఢిల్లీ వెళుతూ ఇక్కడకు వచ్చిన సందర్భంలో డమ్ డమ్ విమానాశ్రయంవద్ద పత్రికా విలేకరులతో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా తెలిపారు.

తిరుగుబాటువర్గ ప్రతినిధులు ఢిల్లీలో కాని, మద్రాస్‌లో కానీ త్వరలో సమావేశం కాగలరని ఆయన అన్నారు. అయితే ఇంకా తేదీ నిర్ణయం కాలేదని శ్రీ కామరాజ్ చెప్పారు.

ఢిల్లీ పయనం

భువనేశ్వర్: ఒరిస్సా కాంగ్రెస్ ప్రస్తుత నాయకత్వాన్ని మార్చాలనే తిరుగుబాటు వర్గ అభ్యర్థనను అంగీకరించడంసాధ్యం కాదని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ అన్నారు.

ఒరిస్సాలో వారం రోజులపాటు పర్యటించి న్యూఢిల్లీ వెళ్ళేముందు పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

"ఒరిస్సా కాంగ్రెస్ నాయకత్వాన్ని ఎలా మార్చగలను? అది ఎలా సాధ్యం? అని ఆయన అన్నారు.

ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని రద్దు చేయడమే నాయకత్వాన్ని మార్చడమని తిరుగుబాటు దారులు భావిస్తే అది సాధ్యంకాదని ఆయన అన్నారు

ఆయన ఇక్కడినుండి కలకత్తా మీదుగా ఢిల్లీ వెళ్ళారు

అల్జీర్స్‌సభ విజయానికి చైనా పాటుపడగలదట

చెన్ యీ ప్రకటన

పారిస్, జూన్ 12 (ఏ.యు.పి.)

అల్జీర్స్‌సభను విజయవంతం చేయడానికి చైనా కృషి చేయగలదని పీకింగ్ ప్రభుత్వ ఉపప్రధాని మార్షల్ చెయీన్ ప్రకటించినట్టు నవ చైనా వార్తాసంస్థ ప్రకటించింది.

నేపాల్ రాజు మహేంద్ర జన్మదినోత్సవ సందర్భంగా జరిగిన విందులో ప్రసంగిస్తూ పదేళ్ల క్రితం జరిగిన బాండుంగ్ మహాసభ ప్రభావాన్ని విస్తృతమైనదని చెన్ యీ అన్నారు.

శ్రీ శాస్త్రి ప్రభుత్వం

(6వ పేజీ తరువాయి)

ఆఘాతమయింది శాంతి భద్రతల సమస్యను ప్రభుత్వం ధైర్యంగా యెదుర్కొంది గట్టిగా చర్యలు తీసుకోవడంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. అయితే, భాషా సమస్య విషయంలో దక్షిణాది రాష్ట్రాల వాళ్ళలో యేర్పడిన భయసందేహాలను తొలగించటానికి వెంటనే చర్యలు తీసుకుంది ప్రజల నుద్దేశించి ఫిబ్రవరి 11న ఆకాశవాణి ద్వారా ప్రసంగిస్తూ నెహ్రూ చేసిన వాగ్దానాలను రుచతప్పకుండా అమలు పరచటానికి ప్రభుత్వం నిర్ణయించిందని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు, దానితో ప్రజాభిప్రాయంలో మార్పు వచ్చింది. మామూలు పరిస్థితులు తిరిగి నెలకొన్నాయి. ఈ పరిస్థితిలో ఉద్రేకంచెంది తొందరపాటు చర్యలు తీసుకోనందుకు శాస్త్రి ప్రభుత్వాన్ని ప్రశంసించవలసి వున్నది

శాస్త్రి ప్రభుత్వం ఈ యేడు యెదుర్కొన్న క్లిష్టపరిస్థితులన్నిటిలోకీకశ్మీర్‌లో పాకిస్తాన్ దురాక్రమణ మరీ తీవ్రమైందని చెప్పాలి బలాన్నంతా వినియోగించి దేశ సరిహద్దులను పాకిస్తాన్ దండయాత్రలనుంచి రక్షిస్తామని శ్రీ శాస్త్రి నేపాల్‌లో పర్యటన పూర్తిచేసి తిరిగి వచ్చినవెంటనే ప్రకటించారు. అననుకూలమైన ప్రాంతమైనప్పటికీ భారత సైన్యాలు దండయాత్రలు జరుపుతున్న శత్రు సైనికులను చాలామందిని హతమార్చాయి.

యుద్ధమో, శాంతో ఈ రెండింటిలో ఏదోఒకదాన్ని ఎంచుకోవలసిన పరిస్థితి యేర్పడినప్పుడు శాస్త్రి ప్రభుత్వం కలవరపడకుండా నిబ్బరంగా నిల్వగలిగింది. కశ్మీర్ సమస్య శాంతియుత పరిష్కారానికి బ్రిటన్ ప్రయత్నిస్తున్న సమయంలో అక్కడ ఉద్రిక్త పరిస్థితి యేర్పడరాదని ప్రభుత్వం నిర్ణయించింది. భారతదేశపు శాంతి కాముకతకు అనుగుణంగానే ఈ నిర్ణయం జరిగింది. అయితే ఈ సమస్య పరిష్కరించబడాలంటే యథాపూర్వస్థితి యేర్పడటం అవసరమని శ్రీ శాస్త్రి స్పష్టంచేశారు.

శాస్త్రి ప్రభుత్వం శాంతి విధానానికే కట్టుబడి వున్నప్పటికీ, దేశ రక్షణ విషయంలో ఉపేక్ష కూడదనీ దేశ ఆర్థికాభివృద్ధికి ఉద్దేశించిన ప్రణాళికలను కొన్నిటికి స్వస్తిచెప్పి అయినా సరే దేశ రక్షణను పటిష్టపరచాలనీ, ప్రభుత్వం కృతనిశ్చయమైవున్నట్లు కనిపిస్తున్నది. భారత సరిహద్దులతో పర్యటిన తీవ్ర ప్రమాదాన్ని గుర్తించి మన స్వాతంత్ర్యానికి ముప్పు పర్యడిందనీ, రక్షణ సమస్యగా దానిని యెదుర్కొనాలని శ్రీ శాస్త్రి ఉద్ఘాటించారు.

రోమ్ నుండి భగత్ న్యూఢిల్లీ పయనం

రోమ్ జూన్ 12 (రాయిటర్)

యూరప్ రాజ్యాల పర్యటనను ముగించుకొని భారత ప్రణాళిక మంత్రి శ్రీ బలరామ్ భగత్ నిన్న ఇక్కడినుండి న్యూఢిల్లీ బయలుదేరి వెళ్లారు. ఆయన ఇక్కడ ఒకరోజు ఉన్నారు జూరిచ్ నుండి ఆయన మొన్న ఇక్కడికి వచ్చారు.

ఇటలీ ఆర్థిక మంత్రి సినార్ ఎమిలియో కోలంబో, విదేశ వాణిజ్య మంత్రి సినార్ బ్రెనార్డో మటారెలా ప్రభృతులతో ఇరు దేశాల ఆర్థిక సంబంధాలపై శ్రీ భగత్ చర్చలు జరిపారు

ఇరుదేశాలు అమలు పరుస్తున్న ఆర్థికాభివృద్ధి విధానాలను గురించి ఒకరికొకరు వివరించుకున్నారు.

ఇరు దేశాలమధ్య వాణిజ్యసంబంధాలు బాగా ఉన్నాయనీ వాటిని మెరుగుపరచే అవకాశాలపై పరిశీలన జరుగుతున్నదని ఆయన అన్నారు.

ఉమ్మడిమార్కెట్ దేశాల శిఖరాగ్ర సభ

డిగాల్, ఎర్హార్డ్ అంకితారం

బాన్, జూన్ 12 (రాయిటర్)

ఉమ్మడిమార్కెట్ దేశాల శిఖరాగ్ర సమావేశాన్ని 1965 సంవత్సరపు చివరన ఏర్పాటుచేయాలన్న ప్రతిపాదనపై ఫ్రెంచి అధ్యక్షుడు డిగాల్‌కు, పశ్చిమ జర్మనీ చాన్సెలర్ ఎర్హార్డ్‌కు మధ్య అంగీకారం కుదిరినది.

ఈ సమావేశం అక్టోబర్‌లో జరగగలదని అభిజ్ఞ వర్గాలద్వారా తెలిసినది

ఫ్రాన్సు ప్రెసిడెంటు డిగాల్ పశ్చిమ జర్మనీ చాన్సెలర్ గ్రఫ్ ఫెవర్ లుడ్విగ్ ఎర్హార్డ్‌తో నిన్న ఇక్కడ గంటసేపు ఇష్టాగోష్ఠి జరిపారు.

ముఖ్యమైన ఒప్పందమేదీ జరిగే అవకాశంలేదని రాజకీయవర్గాలవారు వ్యాఖ్యానించారు

ఉభయదేశాలమధ్య సామరస్య సాధనకు ఈ సమావేశం దోహదం చేయగలదని డిగాల్ తన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు.

ఫ్రాన్సు పశ్చిమ జర్మనీల ఆర్థిక మంత్రులు కూడా చర్చలు జరిపారు ఉమ్మడి మార్కెట్‌ను అభివృద్ధిపరచే విషయమై ఫ్రాన్సు లాభికి రావడానికి అంగీకరించినదని పశ్చిమ జర్మనీ వర్గాలవారన్నారు.

రక్షణ పథకాలపై పరస్పర సహకారానికి కీలకసమస్యలపై సమాలోచనలకు ఉభయదేశాలు అంగీకరించినట్టు తెలిసింది.

శాంతి పరిరక్షణకు గట్టిక్రృషి అవసరం

ప్రధాని శాస్త్రి ఉద్ఘాటన

అటావా జూన్ 12 (పి.టి.ఐ.)

ప్రపంచాన్ని నేడు అణ్వస్త్రయుద్ధ ఛాయలు అలుముకున్నాయనీ ఎలాగైనా శాంతి పర్దిల్లగలదనే విశ్వాసంతో మిన్నకుండడం నేటి పరిస్థితిలో తప్పిదమే కాగలదనీ ప్రధాని శ్రీ లాల్ బహాదుర్ శాస్త్రి హెచ్చరించారు

కెనడాప్రధాని లెస్టర్ పియర్సన్ విందు ఏర్పాటుచేసిన సందర్భంలో టోస్ట్ చెపుతూ, ప్రపంచంలో ఎన్నో మార్పులు జరుగుతున్నాయనీ ప్రపంచ శాంతికి క్రమబద్ధమైన వ్యవస్థకు భంగకరమైన రీతిలో వర్తించే మూతనశక్తులు ఆవిర్భవిస్తున్నాయని ఆయన అన్నారు

శాంతిని స్థాపనకు కృషి జరుపుతున్న కెనడాకు ఆయన జోహార్లు సమర్పించారు వివిధ సమస్యలపట్ల కెనడా సరియైన దృక్పథాన్ని అవలంబిస్తున్నది. ప్రపంచశాంతిపరిరక్షణకృషిలో భారత, కెనడాలు మరింత సన్నిహితంగా ఇకముందు కృషిచేయగలవనడంలో తమకెట్టి సందేహంలేదని ఆయనఅన్నారు.

ఐక్యరాజ్యసమితి ఉన్నత ఆశయాల సాధనకు, ప్రపంచశాంతిసాధనకు కెనడా జరిపే కృషిని ఇండియా హృదయపూర్వకంగా బలపరుస్తుందని శ్రీ శాస్త్రి అన్నారు.

మహాత్మా గాంధీ, నెహ్రూల తరవాత దేశ నాయకత్వం వహించగల ప్రతిభావంతుడని శ్రీశాస్త్రి పియర్సన్ జోహారు సమర్పించారు

ప్రపంచ శాంతి పరిరక్షణ కృషిలో ఇండియాకు కెనడా పూర్తిగా తోడ్పడగలదని శ్రీ శాస్త్రికి టోస్ట్ చెపుతూ ఆయన అన్నారు

చిత్తరంజన్‌దాస్ పటేల్, పంత్ స్మారక తపాలా బిళ్ళలు

న్యూఢిల్లీ, జూన్ 12 పిటిఐ

తంతి తపాలా శాఖవారు ఈ సంవత్సరం ముగుసు దేశభక్తుల స్మారక తపాలా బిళ్ళలను జారీ చేస్తుంది దేశబంధు చిత్తరంజన్‌దాసు సర్దార్ వల్లభాయ్ పటేల్, పండిత్ గోవింద్ వల్లభ్ పంత్ చిత్రాలుగల తపాలా బిళ్ళలు ఈ సంవత్సరం జారీ చేయాలని తపాలా శాఖ నిర్ణయించింది.

భారత పర్యతారోహక బృందం నాలుగుసార్లు విజయవంతంగా ఎవరెస్టు శిఖరాని అధిరోహించిన సంఘటనను పురస్కరించుకొని ఒక తపాలా బిళ్ళ జారీ చేయవలసిన్నట్టు తంతి తపాలాశాఖ ఇది వరకే ప్రకటించినది.

PEOPLE'S TUTORIAL COLLEGE

Gunfoundry Road, Hyderabad

Classes commencing on 10th and 14th instant

Join with Confidence for:

1. PRE-MATRIC COURSE.
2. ANDHRA MATRIC, MARCH, 66.
3. OSMANIA MATRIC, MARCH, 66.
4. ALIGARH MATRIC. APRIL, 66.

Separate Class for Ladies. Postal Tuition and Affiliation for District Candidates.

For further particulars please contact personally, Phone: 34936 or remit 50 Paise by M.O.

B.A.P.

పి. యు. సి

(మెట్రిక్ లేకుండా)

(చరిత్రాత్మకమైన నిర్ణయం)

మధ్యప్రదేశ్ హయ్యర్ సెకండరీపరీక్ష మెట్రిక్ లేకుండా దీనినిపి యు సి అంటారు ఈ పరీక్షలుఇంగ్లీషు హిందీ గాకుండా 14భారతీయభాషలలోనిర్వహించబడుతాయి అందువలన దిగువ లోధనా భాషలలో తరగతులు ఆరంభించబడినాయి

తెలుగు—ఇంగ్లీషు—ఉర్దూ—హిందీ

1965 పరీక్షలలో అద్భుతమైన ఫలితాలు వచ్చాయి:

సైన్సు 100% — ఆర్ట్స్ 80% — కామర్స్ 60%

దిట్టగాని విద్యార్థులకు ప్రీ హైయర్ తరగతులు

ఆంధ్ర-ఉస్మానియా-అలిఘర్ మెట్రిక్‌లకు ఉస్మానియా పి.యు.సి. (సప్లిమెంటరీ). బి.కామ్ లకు ఇప్పుడు చేర్చుకుంటున్నారు.

వెంటనే చేరండి! ఎఫిలియేషన్ లభిస్తుంది!!

వివరాలకు 50పైసలు ఎమ్.ఓ చేయండి

ప్రిన్సిపాల్: ఎమ్. ఎ. బాసిత్ ఎమ్.కామ్., ఎల్.ఎల్.బి.,

ఎ. బి. ట్యుటోరియల్ కాలేజ్

మెహర్ మంజిల్, ట్రూప్‌బజార్, హైదరాబాద్-1

B.A.P.



గొప్ప ప్రారంభం 18-6-65న

ఆఫరు-ఒక గంట మాత్రం

ఉచిత సర్వీసు

పగలు 10నుంచి 11వరకు (ఒక వ్యక్తినుంచి ఒక వస్త్రం)

* సిల్కు మరియు వులన్ దుస్తులపై మాత్రం *

18-6-1965 తేదీన 50% డిస్కౌంటు

19, 20-6-1965 తేదీలలో 25% డిస్కౌంటు

నిర్వాహకులు:

వన్ డే

ఎలక్ట్రిక్ డ్రై క్లీనర్స్

స్టేషన్‌రోడ్, లింగంపల్లి చౌరస్తా, కాచీగూడా, హైదరాబాద్

(B.A.P.)

for finer floorings

BTC TILES

Bombay Tiles & Cement Works

OFFICE: 62, MAHATMA GANDHI ROAD

SECUNDERABAD-3

PHONE NO. 75521-75604

Printed by K. R. Pattabhiram B.A for the Proprietors at the Deccan Chronicle Press 36, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal, L.M.E.E., Editor: Gora Sastry